ఈనాడు
జగిత్యాల
ఆదివారం 7 జనవరి 2018 16 పేజీలు

శాతవాహనుల కోటకు జల వి'హారం'

శాతవాహనుల తొలి రాజధాని కోటిలింగాల పర్యాటక సొబగులు అద్దుకుంది. గోదావరి నదిలో పర్యాటక అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన రెండు పడవలను రాష్ట్ర మంత్రి ఈటల రాజేందర్, ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ శనివారం ప్రారంభించారు. దీంతో గోదారమ్మ పర్యాటకుల జల విహారంతో కళకళలాడనుంది. పడవలకు శాతవాహన రాజులు శాతకర్ణి, పులోమావి నామకరణం చేయగా అటు మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట వరకు, ఇటు పెద్దపల్లి జిల్లా ఎల్లంపల్లి వరకు గోదావరిలో వాటిని నడపనున్నారు.

-వెల్గటూరు, న్యూస్‌టుడే

3లో..



పడవ ప్రారంభం అనంతరం అందులో ప్రయాణిస్తున్న మంత్రి ఈటల, చీఫ్‌విప్ ఈశ్వర్ తదితరులు

రెండు పడక గదులు ఎన్నాళ్లీ ఎదురుచూపులు

- 9వేలకు.. 166 మాత్రమే స్లాబుల నిర్మాణం
- పునాదుల దశలో ఇళ్లు.. స్థల సమస్యతో జాప్యం
- 'న్యూస్‌టుడే' పరిశీలన



మరోవైపు నత్తనడకన సాగుతున్న నిర్మాణం పనులు



ధరూర్‌లో స్లాబుల వరకు పూర్తయిన దృశ్యం

గ్రామీణ ప్రాంతాల్లో పెంకుటిళ్లు.. పూరి గుడిసెలు.. ఒకటి రెండు గదులతో అరకొరగా ఉంటాయి. తెరాస ప్రభుత్వం రెండు పడక గదుల ఇంటిని పూర్తిగా నిర్మించి ఇస్తామని ప్రకటించడంతో అందరి దృష్టి దీనిపైనే పడింది. ఇల్లులేని వారికి, గుడిసెల్లో ఉంటున్న వారికి మొదటి ప్రాధాన్యం ఇచ్చి గ్రామ సభల్లో ఎంపిక చేశారు. లబ్ధిదారుల ఎంపిక వరకు పనులు చకచకా సాగినా స్థల సేకరణ, ఇళ్ల నిర్మాణం దశకు వచ్చే వరకు ఒక అడుగు ముందుకు పడితే..రెండడుగులు వెనక్కి పడుతున్నాయి. మూడున్నరేళ్లు గడిచినా జిల్లాలో ఒక లబ్ధిదారుడికి కూడా ఇల్లు అందకపోవడంతో కల నిజమవుతుందా అనే సందేహం కలుగుతోంది. జిల్లాలో మొదటి, రెండో విడతల్లోనూ పురోగతిలేదు.. జిల్లాలో కొనసాగుతున్న రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంపై 'న్యూస్‌టుడే' పరిశీలనాత్మక కథనం.

న్యూస్‌టుడే, జగిత్యాల గ్రామీణం, ధర్మపురి, మల్యాల, మెట్‌పల్లి

మూడేళ్లలో జగిత్యాల జిల్లాకు 9130 రెండు పడక గదుల ఇళ్లు మంజూరయ్యాయి. ఇందులో 166ఇళ్లకు మాత్రమే స్లాబులు వేయగా, 70 మరో నెల రోజుల్లో పూర్తయ్యే అవకాశం ఉంది. ఇందులో 200 ఇళ్లు మాత్రం వివిధ దశల్లో పనులు కొనసాగుతున్నాయి. మిగతా 8694 ఇళ్లు ఇంత వరకు నిర్మాణం చేపట్టలేదు. పనులు ఆలస్యం అవుతుండటంతో లబ్ధిదారులకు నిర్మాణాలు పూర్తవుతాయా అనేది సందేహంగా ఉంది. ఇందులో కోరుట్ల నియోజకవర్గంలోని పైడిమడుగు, మాదాపూర్, అయిలాపూర్ గ్రామాల్లో మాత్రం పనులు శరవేగంగా సాతున్నాయి.


ముందుకు సాగని పనులు

జగిత్యాల నియోజకవర్గంలో జగిత్యాల మండలం చల్‌గల్, నర్సింగాపూర్, ధరూర్, తిప్పన్నపేటతో పాటు, సారంగాపూర్ మండలంలోని రంగపేట, కొల్వాయి, పోతారం, రాయికల్ మండలంలోని



మల్యాల: నిర్మాణంలో రెండు పడక గదుల ఇళ్లు

రాయికల్, దావనపల్లి, కట్కాపూర్‌లో నిర్మాణ పనులు చేపట్టారు. జగిత్యాల పట్టణ ప్రజల కోసం ముందుగా టీఆర్‌నగర్‌లో స్థలం పరిశీలించగా ఆ తర్వాత స్థలం అనుకూలంగా లేకపోవడంతో నూకపల్లి అర్బన్ కాలనీలో నిర్మాణం చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. ఇందులో తొలి విడతగా 400 ఇళ్లు మంజూరుకాగా, రెండో విడతలో వెయ్యి ఇళ్లు మంజూరయ్యాయి. ఎంపీ కవిత ప్రత్యేక కోటా కింద మరో 4100 ఇళ్లు మంజూరయ్యాయి. మంజూరు చేయడం వరకు బాగానే ఉన్నా నిర్మాణాలు సాగడం లేదు. నియోజకవర్గం మొత్తం మీద కేవలం 22 మాత్రమే స్లాబుల దశలో ఉండగా మిగతా వివిధ దశలో పనులు సాగుతున్నాయి. రెండో దశలో చేపట్టే మిగతా2లో..





మాట్లాడుతున్న ప్రశాంత్‌రెడ్డి, చిత్రంలో మంత్రి తుమ్మల, ఎమ్మెల్యేలు సత్యనారాయణ, రసమయి

మిషన్ భగీరథ వేగం పెంచండి

- జనవరి 30 నాటికి గ్రామాలకు నీరు
- సమీక్షలో మిషన్ భగీరథ వైస్ ఛైర్మన్ వి.ప్రశాంత్ రెడ్డి
- విస్తరణ పూర్తి చేయండి - మంత్రి తుమ్మల
- వర్షాకాలం లోగా గ్రామాల్లో పూర్తి స్థాయి తాగు నీరు- మంత్రి ఈటల

కరీంనగర్ పట్టణం, తిమ్మాపూర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి ఆలోచన కనుగుణంగా జనవరి 30 నాటికి కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో ఈ నెల 15 నుంచి 25 వరకు మిషన్ భగిరథ తాగునీటి పనులకు సంబంధించి అన్ని నియోజకవర్గాల పరిధిలో జలాశయాల నుంచి గ్రామాల వరకు తాగు నీరు సరఫరా అయ్యేలా ట్రయల్ రన్‌లను సంబంధిత శాసన సభ్యుల ద్వారా ప్రారంభింపజేయాలని మిషన్ భగిరథ వైస్ ఛైర్మన్ వి.ప్రశాంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం దిగువ మానేరు జలాశయం వద్ద మిషన్ భగిరథ పనులలో భాగంగా శుద్ధిచేయని జలం ప్లాంట్‌ను రహదారులు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్‌తో కలిసి పరిశీలించి, పనుల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఉమ్మడి జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి అధికారులతో పనులపై సమీక్షించారు.

15 నుంచి 25 వరకు ట్రయల్ రన్

ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆరు దశల్లో జరుగుతున్న పనులను సంబంధిత పర్యవేక్షక ఇంజినీర్లు ఇతర అధికారులతో సమీక్షించారు. మానకొండూర్ నియోజకవర్గం పరిధిలో 15 నుంచి 22 వరకు ట్రయల్ రన్ చేపట్టాలని ఈ లోగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల వేగం పెంచాలని మిగతా2లో..

భూసార కేంద్రం.. వసతులు భారం

- పలుచోట్ల విద్యుత్తు, నీటి సౌకర్యాలు కరవు
- ఫర్నీచర్ లేక ఇబ్బందులు



మెట్లచిట్టాపూర్‌లో మట్టి పరీక్షలు చేస్తున్న ఏఈవో

మెట్‌పల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

ప్రతి రైతు వ్యాపార దృక్పథంలో ఆలోచించి లాభాలు సాధించాలని ప్రభుత్వాలు సూచనలిస్తున్నా, అందుకావాల్సిన కనీస వసతులు మాత్రం కల్పించడం లేదు. ఎక్కువ మంది రైతులు కనీస అవగాహన లేకుండానే పంటలపై అధిక రసాయన ఎరువులు వినియోగిస్తుండటంతో పెట్టుబడి పెరగడంతో పాటు దిగుబడులపై ప్రభావం చూపుతుంది. దీంతో రైతులపై ఆర్థిక భారం పడుతోంది. పెట్టుబడి భారం తగ్గించి సరిపడా ఎరువులనే వినియోగించేలా చేసేందుకు ప్రభుత్వం గ్రామాల్లో భూసార మినీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. క్లస్టర్ల వారీగా మినీ భూసార కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్ష కిట్లను అందజేసింది. వీటికి గదులు కేటాయించినా పలుచోట్ల సౌకర్యాలు లేకపోవడంతో కేంద్రాల్లో భూసార పరీక్షలు జరగడం లేదు. విద్యుత్, నీటి సౌకర్యాలు కరవయ్యాయి. సామగ్రి పెట్టుకునేందుకు ఫర్నీచర్ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



మెట్‌పల్లి ఏడీఏ కార్యాలయంలో స్థలం లేక బల్లపై ఉంచిన పరికరాలు, రసాయనాలు

- భూమి స్వభావం, ఏ పంటలు వేయాలి.. ఎరువులు ఎంత మోతాదులో వాడాలి అనేది తెలుసుకోవాలంటే భూసార పరీక్షలు నిర్వహించాలి. పరీక్షల ద్వారా వచ్చిన ఫలితాల ఆధారంగా పంటలు సాగు, ఎరువుల వినియోగం చేపడితే దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయి. భూసార పరీక్షల ఆవశ్యకతను గుర్తించిన ప్రభుత్వం పరీక్షలు చేసి తగు సూచనలు అందజేయడానికి క్లస్టర్‌కు ఒక్కటి చొప్పున భూసార మినీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. భూసార పరీక్షలు చేయడానికి కిట్లను సైతం పంపిణీ చేసింది. ఏఈవోలకు సైతం శిక్షణ మిగతా2లో..

రెండు పడక గదులు... ఎన్నాళ్లీ ఎదురుచూపులు

(మొదటి పేజీ తరువాయి) నిర్మాణలకు టెండర్లు పూర్తి చేశారు కానీ ఇంత వరకు పనులు చేపట్టలేదు. గ్రామాల పరిస్థితి ఇలా ఉంటే అర్బన్ కాలనీ పనులు మాత్రం ఇంత వరకు పనులు మొదలు కాలేదు.

కలగానే..

కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల ప్రజలకు గృహ యోగం కలగానే మిగిలింది. గ్రామాల్లో గృహనిర్మాణాలు జరుగుతుండగా కోరుట్ల , మెట్‌పల్లి పురపాలికలో నిర్మాణం పనులు ప్రారంభానికి నోచుకోలేదు. మెట్‌పల్లిలో నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలం వివాదంలో చిక్కుకొంది. వెంకటరావుపేట శివారులోని అర్బన్ హౌసింగ్ కాలనీ ప్రాంతంలో నిర్మించాలని నిర్ణయించారు. కోరుట్లలో పనులు ప్రారంభించడంలో గుత్తేదారులు జాప్యం చేస్తున్నారని అధికారులు పేర్కొంటున్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వం మొదటి విడత 400 రెండు పడక గదుల ఇళ్లను మంజూరు చేసింది. కోరుట్ల బల్దియాకు 80, మండలంలోని అయిలాపూర్‌లో 30, పైడిమడుగులో 20, మాదాపూర్‌లో 20 ఇళ్లు మంజూరయ్యాయి. మెట్‌పల్లి పురపాలక సంఘానికి 80 మంజూరు కాగా వెల్లుల్ల రోడ్డులో స్థలాన్ని ఎంపిక చేశారు. ఎంపీ కవిత, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావులు రెన్నెళ్ల క్రితం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. సొంతింటి కల నెరవేరుతుందని భావించిన లబ్ధిదారులకు నిరాశే మిగిలింది. ఎంపిక చేసిన స్థలంలో విద్యాసంస్థలను మాత్రమే ఏర్పాటు చేయాలని స్థల దాతలు ఫిర్యాదు చేయడంతో పనులు ప్రారంభానికి నోచుకోలేదు. మండలంలోని వెల్లుల్లలో 40, ఆత్మకూర్‌లో 15, కొండ్రికర్లలో 15 ఇళ్లు మంజూరు చేశారు. మల్లాపూర్ మండలం కేంద్రంలో 25, రాఘవపేటలో 25, ధర్మారంలో 5, ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో 41, గోధూర్‌లో గ్రామంలో నాలుగు ఇళ్లు మంజరయ్యాయి. కొన్ని గ్రామాల్లో స్లాబ్, మరికొన్ని గ్రామాల్లో లెంటల్ వరకు నిర్మాణాలు పూర్తయ్యాయి. కొన్ని పునాదుల దశలోనే ఉన్నాయి. తమకు గృహయోగం ఎప్పుడు పడుతుందోనని కోరుట్ల, మట్‌పల్లి పట్టణాల్లోని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫిబ్రవరిలో కోరుట్లలో గృహ ప్రవేశాలు చేస్తాం

-మనోహర్‌రెడ్డి, ఈఈ పంచాయతీరాజ్, జగిత్యాల

కోరుట్ల నియోజకవర్గంలో పనులు శరవేగంగా సాగుతున్నాయి. మిగతా ప్రాంతాల్లోనూ పనులు చురుకుగా సాగుతున్నాయి. జిల్లా దాదాపు టెండర్లు పూర్తి చేశాం. త్వరలోనే పనులు పూర్తి చేయించి లబ్ధిదారులకు ఇళ్లు అందేలా చూస్తాం. గుత్తేదారుల నిర్లక్ష్యంతో పనులు ఆలస్యమవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో స్థల సమస్య ఉంది. త్వరలోనే సమస్యలను పరిష్కరించి ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తాం.



ఇళ్ల నిర్మాణంపై నుంచి వెళ్తున్న 11కె.వి విద్యుత్ తీగలు

పనులు నత్తనడకన..

మల్యాల : మల్యాల మండలం నూకపల్లి శివారులో నిర్మిస్తున్న రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. మండలంలోని పోతారం, రామన్నపేట, నూకపల్లి గ్రామాలకు చెందిన 65మంది లబ్ధిదారులకు రెండు పడగ గదుల ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి 2017 జులై 26న ఎమ్మెల్యే శోభ భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నూకపల్లి శివారులోని కరిసెల గుట్ట బోరు పక్కన 65ఇళ్ల నిర్మాణాలకు సరిపోయే స్థలంలేకపోవడంతో జీప్లస్1 (గ్రౌండు ఫ్లోరు మరియు మొదటి అంతస్తు) నిర్మించడానికి ప్రభుత్వ రూ. 327. 60లక్షలు మంజూరు చేసింది. ఇప్పటి వరకు 9భవనాలు స్లాబ్ స్థాయిలో ఉండగా మరో మూడు భవనాల గోడల నిర్మాణం జరిగింది. మిగిలిన భవనాలు నత్తనడకన సాగుతున్నాయి. అందుబాటులో ఉన్న స్థలంలో ఇరువైపులా ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి పనులు జరుగుతున్నాయి. ఒకవైపు 34 మరోవైపు 34 జీప్లస్ భవనాలతోపాటు మరో భవనాన్ని నిర్మించడానికి ప్రణాళిక రూపొందించారు. రెండు పడకగదుల ఇళ్లపై నుంచి 11కె.వి విద్యుత్ తీగలు వెళ్లడంవల్ల వాటిని తొలగించాలని ట్రాన్స్‌కో అధికారులను పలుమార్లు విన్నవించినా తొలగించడంలేదని గుత్తపనులు చేయిస్తున్న శోభారాణి తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన నిధులు సరిపోవడంలేదని, నీటి కొరత తీవ్రంగా ఉందని, అయినప్పటికీ అధికారులు సూచించిన కొలతల ప్రకారం రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణం మార్చిలోగా పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు చేయిస్తున్న శోభారాణి వివరించారు.

అతీగతీ లేదు..

ధర్మపురి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో తెరాస ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక రెండుపడక గదుల ఇళ్ల నిర్మాణ పథకం ప్రారంభానికే నోచుకోవడం లేదు. స్థలాలను సేకరించి వదిలేశారు. పలుమార్లు టెండర్లు నిర్వహించినా ఈ పనులను చేపట్టేందుకు గుత్తేదారులు ఎవరూ ముందుకు రాకపోవడం, స్థలాలను రెవెన్యూ అధికారులు అప్పగించకపోవడం, పనులు చేపట్టడంలో ఎవరూ శ్రద్ధ పెట్టకపోవడంతోనే ఈ దుస్థితి నెలకొంది. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు మొదటి విడతగా 400 పైచిలుకు ఇళ్లను మంజూరయ్యాయి. గుత్తేదారులు ఈ పనులు చేపట్టేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఎక్కడి పరిస్థితి అక్కడే నిలిచిపోయింది. పలుమార్లు ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, జిల్లా పాలనాధికారి శరత్‌లు దీనిపై సమీక్షలు నిర్వహించినా ఏమాత్రం ఫలితం లేకపోయింది. మొదటి విడుతగా ధర్మపురి, బుగ్గారం



ధర్మపురిలో సేకరించిన స్థలం ఇదే

మండలాల్లో ధర్మపురి, నేరెళ్ల, స్తంభంపెల్లి, నక్కలపేట, వెల్గొండ, గోపులాపూర్ గ్రామాలను ఎంపిక చేశారు. ధర్మపురిలో 20ఇళ్లు మంజూరివ్వగా ప్రభుత్వ భూమికోసం వెతికి వెతికి చివరికి కమలాపూర్‌కి వెళ్లే మార్గంలోని ఇందిరమ్మకాలనీ వెనుక వైపు గల ప్రభుత్వ స్థలంలో ఎంపిక చేశారు. ఇక్కడ నిర్మాణాలను ప్రారంభించనే లేదు. మిగతా గ్రామాల్లో స్థల సేకరణలను కాగితాల్లోనే చూపించి అలా వదిలేశారు. ధర్మపురికి 20, నక్కలపేటకు 15, నేరెళ్ల 15, వెల్గొండ 15, గోపులాపూర్‌కి 15, స్తంభంపల్లికి 15 ఇళ్లను ఈ పల్లెల్లో స్థల సేకరణ స్థాయిల్లోనే ఉండిపోయాయి. ధర్మారం మండలంలో స్థల సేకరణ కాగితాలకే పరిమితయ్యింది. వెల్గటూర్ మండలంలో గుల్లకోట 15, చెర్లపల్లి 15, మారేడుపల్లి 15, కొండాపూర్ 15 ఇళ్లు, పెగడపల్లి మండలంలో సుద్దపల్లి 15, నందగిరి 15, ల్యాగమర్రి 15 ఇళ్లు మంజూరవగా స్థల సేకరణ స్థాయిలోనే ఉండిపోయింది. గొల్లపల్లి మండలంలోని చందోళికి 15, చిల్వాకోడూర్‌కి 15, లొత్తునూర్ 15, వెనుగుమట్లకు 15, శెకెల్లకు 15 ఇళ్లు మంజూరు కాగా ఇక్కడ పనులను ప్రారంభించనే లేదు. పంచాయతీ రాజ్ అధికారులను సంప్రదించగా, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో స్థల సేకరణ పూర్తయి, గుత్తేదార్ల ఎంపిక పూర్తి చేశామని తెలిపారు. త్వరలోనే ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

మిషన్ భగీరథ వేగం పెంచండి



మోటార్లను పరిశీలిస్తున్న తుమ్మల, ప్రశాంత్‌రెడ్డి, స్మిత సబర్వాల్

(మొదటి పేజీ తరువాయి) గడువు పెంచవద్దని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా జనవరి నెలాఖరులోగా గ్రామాలకు బల్క్ వాటర్ అందేలా చూడాలన్నారు. మిషన్ భగీరథకు సంబంధించి వివిధ స్థాయిల్లో ఉన్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. కరీంనగర్‌లో ఇంట్రా విలేజ్ పథకం ద్వారా గ్రామాల్లో వంద కిలోమీటర్ల కొత్త పైపు లైన్ పనులు అవసరమని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కోరగా కరీంనగర్‌లోనే కాకుండా ఎక్కడైనా అదనపు పైపులైన్ల పనులను చేపట్టేందుకు మంజూరు అధికారం పర్యవేక్షక ఇంజినీర్లకు ఇచ్చామని వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు. హుజురాబాద్‌లో 25 వరకు ట్రయల్ రన్ ప్రారంభించాలని ప్రశాంత్ రెడ్డి సూచించగా కొన్ని చోట్ల ఆర్ అండ్ బి రహదారులకు ఆనుకుని ఇళ్లు అడ్డం వస్తున్నాయని వాటిని తొలగించి పనులు చేపడితేనే ముందుకు వెళ్లవచ్చని ఎస్ఈ అమరేందర్ రెడ్డి జవాబు ఇవ్వగా వెంటనే ఇళ్లను తొలగించి అవసరమైన పరిహారం సహాయం అందివ్వాలని సూచించారు. ఈ విషయంలో జిల్లా సంయుక్త పాలనాధికారి వెంటనే పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టి పనులు జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్ జేసీని ఆదేశించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో కూడా పనులు వేగవంతం చేసే బాధ్యత సిద్ధిపేట పాలనాధికారి తీసుకోవాలని ఆదేశించారు. పెద్దపల్లి, రామగుండం, మంథని, భూపాలపల్లి నియోజక వర్గాల్లో పనులను 25లోగా పూర్తి చేసి అక్కడా ట్రయల్ రన్‌లు చేపట్టాలన్నారు. సిరిసిల్ల, చొప్పదండి, వేములవాడ, ధర్మపురి నియోజక వర్గాల్లో కూడా ఈ నెల 15 నుండి 25 వరకు జగిత్యాల, కోరుట్లలో 21 వరకు ట్రయల్ రన్‌లు జరిగేలా చూడాలని అందుకు స్థానిక ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ నెలలో జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ ద్వారా జరిగే పనుల వివరాలను తనతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శికి ప్రతి నోజు నివేదికలు పంపించాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలు పుట్ట మధు, రసమయి బాలకిషన్‌లు ఇంట్రా విలేజ్ పనుల గురించి ప్రస్తావించినపుడు వాటిపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామన్నారు. కొత్తగా గ్రామాలలో నిర్మించబోయే నీటి ట్యాంకర్లకు కొత్త నిర్మాణ రేట్లను వర్తింప జేస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా ఉమ్మడి జిల్లా పరిధిలోని పనులను పరిశీలించి సమీక్షించామని పేర్కొన్నారు. సమావేశంలో మిషన్ భగీరథ ఈఅండ్‌సీ సురేందర్ రెడ్డి, ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జేసీ బద్రి శ్రీనివాస్, సిద్ధిపేట పాలనాధికారి వెంకటరాంరెడ్డి, ట్రైనీ కలెక్టర్ ప్రావీణ్య, డీఆర్వో అయేషా, ఆర్డీవో రాజాగౌడ్, సిరిసిల్ల ఎస్ఈ శ్రీనివాస్‌రావు, జిల్లా ఇన్‌ఛార్జి పాలనాధికారి శరత్‌కుమార్ పాల్గొన్నారు.

విస్తరణ పనులు చేపట్టండి-తుమ్మల

మిషన్ భగీరథ పనుల్లో భాగంగా ఆర్‌అండ్‌బి రోడ్ల సమీపాన పనులు చేపట్టేందుకు అవసరమైన విస్తరణ పనులు చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. జాతీయ రహదారులు మంజూరైన ప్రాంతాల్లో భూసేకరణకు అవసరమైన విధి విధానాలను మంజూరయ్యాయన్నారు.

వర్షాకాలం నాటికి గ్రామాల్లో తాగునీరు- మంత్రి ఈటల

ముఖ్యమంత్రి ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగానే మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించే పనులను వేగం చేస్తున్నామని ఎమ్మెల్యేలు తాము నిరంతర పనర్యవేక్షణ జరుపుతున్నట్లు విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. దిగువ మానేరు జలాశయం వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. ఫొటో ప్రదర్శనను తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రశాంత్‌రెడ్డిలతో కలిసి తిలకించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జనవరి 30నాటికి ఉమ్మడి జిల్లాల్లో మిడ్ మానేరు, ఎల్ఎండీ, భీంఘన్‌పూర్, ఎల్లంపల్లి, పోచంపాడ్, ప్రాంతాల నుంచి ఆయా నియోజకవర్గాలలోని గ్రామాల వరకు త్రాగునీటి కోసం బల్క్ వాటర్ అందిస్తామని తెలిపారు. ఇందుకోసం అవసరమైన పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ నీటిని ప్రస్తుతం ఉన్న నీటి పథకాలకు అనుసంధానించి గ్రామాలలో తాగునీరు అందిస్తామన్నారు. ఇంట్రా విలేజ్ పథకం కింద కొత్త పైపులైన్లు ట్యాంకులు ఇతర పనులు పూర్తి చేసుకుని కొత్త ప్రాంతాలకు కూడా వర్షాకాలంలోగా ఇంటింటికీ నీరు ఇస్తామని వివరించారు.

భూసార కేంద్రం.. వసతులు భారం

(మొదటి పేజీ తరువాయి) ఇచ్చారు. జిల్లాలో మొత్తం 62 క్లస్టర్లు ఉన్నాయి. మినీ కేంద్రాల ఏర్పాటుకు పంచాయతీలు, గ్రామస్థుల సహకారంతో గదులు కేటాయించారు. మొత్తం 11 రకాల పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. మట్టిని విశ్లేషించి ఆమ్లక్షారం, ఆర్గానిక్ కార్బన్, స్థూల పోషకాలైన నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాషియం, సల్ఫర్, సూక్ష్మపోషకాలైన కాపర్, జింక్, మాంగనీస్, ఐరన్, బోరాన్ తదితర పోషకాల శాతాన్ని తెలుసుకోవాల్సి ఉంటుంది. దీనికి విద్యుత్, నీటి సౌకర్యం తప్పనిసరి. కొన్ని చోట్ల ఏర్పాటు చేసిన కేంద్రాలకు అన్ని సౌకర్యాలు ఉండగా, చాలా చోట్ల అనువైన స్థలం, మట్టి పరీక్షలు చేసేందుకు సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు.

సౌకర్యాలు కరవు

కేంద్రాల్లో విద్యుత్, నీటి సౌకర్యం లేకపోవడంతో పరీక్షలు చేయడం గగనంగా మారింది. దీంతో పంపిణీ చేసిన కిట్లు అలంకారప్రాయంగానే మారాయి. రసాయనాలు, పీహెచ్ మీటర్లు, తూకం వేసే యంత్రం, టెస్ట్ ట్యూబ్‌లు, తదితర పరికరాలను పంపిణీ చేయగా, వాటిని జాగ్రత్తగా పెట్టేందుకు అవసరమైన బల్లలు, బీరువాలు, రికార్డులు తయారు చేయడానికి స్టేషనరీ పంపిణీ చేయలేదు. రసాయనాలు నిల్వ చేయడానికి సైతం ప్రత్యేక ఏర్పాట్లు అవసరమవుతాయి. కాని ఫర్నీచర్ లేక ఇబ్బందులు తప్పడం లేదు. మెట్‌పల్లి మండలంలో జగ్గాసాగర్, వెల్లుల్ల, మెట్‌పల్లి, మెట్లచిట్టాపూర్‌లో మినీ కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఒక్క మెట్లచిట్టాపూర్‌లో మాత్రమే సౌకర్యాలు ఉన్నాయి. దీంతో మిగతా వారు సైతం అక్కడికే వెళ్లి మట్టి పరీక్షలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

ఫలితాలు వచ్చేదెపుడూ?

క్లస్టర్‌కు 150 మట్టి నమూనాలు విశ్లేషించి రైతులకు వాటి ఫలితాలను ఇవ్వాలని వ్యవసాయ అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు ఫలితాలు అందజేయాలనే ఉద్దేశంతో ప్రయత్నించినా సౌకర్యాల లేమితో లక్ష్యం నెరవేరడం లేదు. అంతేకాకుండా ఏఈవోలకు ఇతర శాఖల పనులు, వాటి సమావేశాల కారణంగా జాప్యం జరుగుతుందని పేర్కొంటున్నారు. రబీలో పరీక్ష ఫలితాలు రాకపోవడంతో రైతులు మాత్రం సాగు ముమ్మరం చేశారు. మినీ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించి మట్టి పరీక్షలు నిర్వహిస్తే రైతులకు ఎంతగానో మేలు కలుగుతుంది.

సౌకర్యాలు కల్పిస్తాం:

భాగ్యలక్ష్మీ, జిల్లా వ్యవసాయాధికారిణి

భూసార మినీ కేంద్రాల్లో కొన్ని చోట్ల సౌకర్యాలున్నాయి. అక్కడ మట్టి పరీక్షలు జరుగుతున్నాయి. వసతుల కల్పనకు జిల్లా పాలనాధికారికి విన్నవించాం. అన్ని కేంద్రాల్లో సౌకర్యాలు కల్పిస్తాం. అన్ని క్లస్టర్లలో లక్ష్యం మేరకు మట్టి పరీక్షలు జరిగేలా చూస్తాం.



బోటింగ్ ప్రారంభిస్తున్న కొప్పుల ఈశ్వర్



ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

కోటిలింగాల గత వైభవం చాటిచెబుతాం

- ఈ ఏడాది జూన్ నాటికి గోదావరిలో 200 కి.మీ మేర నీరు నిలిచేలా చర్యలు
- పర్యాటక పడవల ప్రారంభోత్సవ సభలో మంత్రి ఈటల రాజేందర్

వెల్గటూరు, న్యూస్‌టుడే: కోటిలింగాల చరిత్ర వైభవాన్ని తెలంగాణ ప్రజలకు చాటిచెప్పేందుకు ఈ ప్రాంతం, ఆలయ అభివృద్ధి కోసం అన్ని విధాలా కృషి చేస్తామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కోటిలింగాల గోదావరి తీరంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు పడవలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ కోటిలింగాలలో వసతిగృహాలు, మరిన్ని పడవలు ఏర్పాటు చేసి గొప్ప పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. 2005లో ఎల్లంపల్లికి శంకుస్థాపన సమయంలో మూడేళ్లలో పూర్తి చేస్తామన్నా, ఈ దిశగా చర్యలు లేవన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గేట్లు ఏర్పాటు చేసుకుని నీరు నిలుపుకున్నామన్నారు. తద్వారా 40 కి.మీ మేర గోదావరి నది సముద్రాన్ని తలపించే రీతిలో ఉందన్నారు. పోచంపాడు నుంచి తుపాకుల గూడెం వరకు మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం తదితర జలాశయాల నిర్మాణం జరుగుతుందన్నారు. దీంతో 2018 జూన్ కల్లా 200 కి.మీ కిలోమీటర్ల మేరకు గోదావరిలో ఇక్కడ ఉన్న రీతిలో నీటిని ఆపుకోవడానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ముమ్మందు తెలంగాణ పంట పొలాలకు నీరిచ్చే జిల్లాగా ఉమ్మడి కరీంనగర్ నిలుస్తుందన్నారు. ఎల్లంపల్లి ద్వారా పలు జిల్లాలకు నీరందించడంతో పాటు ఎస్సారెస్పీ చివరి ఆయకట్టుకు నీరందించేందుకు ఎత్తిపోతల ద్వారా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 4, 5 ఎత్తిపోతల పథకాలు ప్రారంభం కాగా మరో 3, 4 ప్రతిపాదనల్లో ఉన్నాయని వాటిని కూడా మంజూరు చేసి నీరందివ్వడానికి జరిగే భగీరథ ప్రయత్నానికి సహకారం అందిస్తానన్నారు. సమైక్య రాష్ట్రంలో గోదావరి అంటే రాజమండ్రి, కృష్ణా అంటే విజయవాడ అనే భావన ఉండేదని, ఉద్యమ కాలం నుంచి కేసీఆర్ చేసిన కృషి వల్ల కృష్ణా అంటే గద్వాల, నాగార్జునసాగర్, గోదావరి అంటే ధర్మపురి, బాసర అనే విషయం తెలిసిందన్నారు.



పర్యాటకానికి అనుకూలంగా ఉన్న గోదావరి తీరాన్ని మంత్రికి చూపిస్తున్న కొప్పుల

సమన్వయంతో అభివృద్ధికి కృషి: చీఫ్‌విప్ ఈశ్వర్

రాష్ట్రంలో ప్రజాప్రతినిధులు, అధికారులు అనే బేధ భావం లేకుండా సమన్వయంలో అభివృద్ధికి కృషి చేస్తున్నామని ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. 400 సంవత్సరాల చారిత్రక ఆధారాలున్న కోటిలింగాలలో అతితక్కువ సమయంలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. సమైక్యాంధ్రలో నిరాదరణకు గురైన చారిత్రక నగరం సొంత రాష్ట్రంలో పూర్వ వైభవాన్ని సంతరించుకుందన్నారు. నిండుకుండలా ఉన్న గోదావరిలో బోటింగ్ వల్ల ఎలాంటి పొరపాట్లు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసేలా చర్యలు చేపడుతామన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక అభివృద్ధికి కోటిలింగాలలో బీజం పడిందన్నారు. కోటిలింగాల, ధర్మపురి, రోళ్లవాగు జలాశయం, పొలాస ఆలయం, జగిత్యాల కోట, కొండగట్టు, వేములవాడ తదితర ప్రాంతాలను కలుపుతూ పర్యాటక వలయానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. కోటిలింగాల నుంచి ఎల్లంపల్లి వరకు పర్యాటకులను తీసుకెళ్లి అక్కడ ప్రాజెక్టు సందర్శన చేసేలా ఒక రోజు పర్యటన కోసం కూడా ప్రతిపాదించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు ఈద శంకర్‌రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, పర్యాటక శాఖ జీఎం జనార్దన్, ఆర్డీవో నరేందర్, జిల్లా గ్రంథాయల సంస్థ అధ్యక్షులు కటారి చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యురాలు గంగుల పద్మ, సర్పంచి యాగండ్ల కవిత, ఎంపీటీసీ సభ్యులు గోళ్ల శంకరయ్య, మార్కెట్ కమిటీల అధ్యక్షులు ముల్కాల్ల గంగారాం, అల్లం దేవమ్మ, ఆలయ కమిటీల అధ్యక్షులు పదిరె నారాయణరావు, ఎల్లాల శ్రీకాంత్‌రెడి తదితరులు పాల్గొన్నారు.

రూ.పది నాణేలపై ఆందోళన వద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్బీఐ జీఎం జోగి మేఘనాథ్

కరీంనగర్ వాణిజ్యం, న్యూస్‌టుడే: వర్తక, వ్యాపారులు రూ.పది నాణాలను నిర్భయంగా స్వీకరించాలని అవి చెల్లవనే ఆందోళన అవసరం లేదని ఆర్బీఐ జీఎం జోగి మేఘనాథ్ అన్నారు. శనివారం స్థానిక ఎస్బీఐ సమావేశ మందిరంలో (డీఎల్‌సీఎం) జిల్లా స్థాయి కరెన్సీ మేనేజ్‌మెంటు సమావేశంలో బ్యాంకర్లతో మాట్లాడారు. మార్కెట్‌లో కూరగాయల విక్రేతలు, చిల్లర వర్తకులు, ఆటో డ్రైవర్లు, కిరాణ కొట్టు నిర్వాహకులు రూ.10నాణాలపై అపోహ విడనాడాలని పిలుపునిచ్చారు. ఆర్బీఐ మినహా ఇతరులు ఎవరూ నాణాలు ముద్రించే అవకాశం లేదని అలాంటప్పుడు అవి చెల్లవనే అపోహ ఎందుకన్నారు. కాగితం నోట్లు చిరగడంతో తక్కువ కాలంలోనే అవి చెలామణికి ఇబ్బందులు ఎదురు అవుతున్నాయని నాణాల విషయంలో అలాంటి సమస్య ఉండదని చెప్పారు. రూ.పది నాణాలతో పాటు ప్రతి ఒక్క నాణాలు స్వీకరించి ప్రజల్లోని అపోహను తొలగించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. ఖాతాదారులకు అవగాహన కల్పించడం వలన ఇబ్బందులు తగ్గుతాయని చెప్పారు. ఈ విషయంలో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఆర్బీఐ మార్గదర్శకాలను చెస్ట్ శాఖలు అమలు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్బీఐ ఆర్.ఎం కె.నాగరాజు, ఎల్డీఎం ఎం.రాజయ్య, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

డీలర్ల కమీషన్ పెంచాలి

సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి

జగిత్యాల, న్యూస్‌టుడే: నిత్యావసర వస్తువులు పంపిణీ చేసే చౌకధరల దుకాణాల డీలర్లకు కమీషన్ పెంచాలని సీఎల్పీ ఉపనేత టి.జీవన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాశారు. డీలర్లకు క్వింటాలుపై కేంద్రం రూ. 35, రాష్ట్రం రూ.35 భరించి 70 రూపాయల చొప్పున చెల్లించాలని నిర్ణయించినప్పటికీ అమలు పరచడం లేదన్నారు. చౌకధరల దుకాణాల్లో బయోమెట్రిక్ విధానం ప్రారంభించి అమలు చేస్తున్నప్పటికీ క్వింటాల్‌కు అయ్యే వ్యయం రూ. 17 చెల్లించకపోవడంతో డీలర్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. క్వింటాల్‌కు 70 రూపాయల కమిషన్, బయోమెట్రిక్ ఖర్చు రూ. 17కు బదులు ప్రభుత్వం కేవలం రూ. 20 చెల్లిస్తుండటంతో ఒక్కో క్వింటాల్‌పై డీలర్లు రూ.67 నష్టపోతున్నారని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. అంతేకాకుండా బియ్యం సరఫరాను మిల్లుల నుంచి గోదాంకు గోదాం నుంచి డీలర్లకు ఎలాంటి తూకం లేకుండా సరఫరా చేస్తుండటంతో క్వింటాల్ 2 నుంచి 4 కిలోల తరుగు వస్తుందని దీన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని గోదాముల్లో తూకం యంత్రాలు ఏర్పాటు చేయాలని పెంచిన కమిషన్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి చెల్లించాలని కోరారు.

భాజపాతోనే బంగారు తెలంగాణ సాధ్యం

రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్



మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు డా.లక్ష్మణ్

వేములవాడ, న్యూస్‌టుడే: బంగారు తెలంగాణ భాజపాతోనే సాధ్యమవుతుందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు డా.లక్ష్మణ్ అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలో భాజపా దళిత మోర్చ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల ముగింపు సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 16 శాతం దళితులు ఉన్నారని, వారందరి ఉన్నతికి భాజపా కృషి చేస్తుందన్నారు. 31 అసెంబ్లీ స్థానాలకు ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే చిన్న కులాలకు గుర్తింపు లభిస్తుందనే ఆశతో ఉద్ధృతంగా పోరాడి ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నారని తెలిపారు. రాష్ట్రం ఏర్పాటు జరిగాక దళితులకు సముచిత స్థానం లభించలేదని ఆయన ఆరోపించారు. తెరాస మ్యానిఫెస్టోలో ఎస్సీల సంక్షేమం కోసం రూ.50 వేల కోట్లు పెడతామని చెప్పి మాట తప్పారని ఆరోపించారు. దళితులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. దళితులకు కేంద్ర ప్రభుత్వం పారిశ్రామికంగా ఎదిగేందుకు స్టార్టప్ కార్యక్రమంలో భాగంగా దళితులను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా 48 వేల మంది దళిత పారిశ్రామికవేత్తలకు రుణాలు అందించినట్లు పేర్కొన్నారు. తెరాసను గెలిపిస్తే తొలి ముఖ్యమంత్రిని దళితుడిని చేస్తామని చెప్పి ఓట్లు వేయించుకుని దళితులను అణిచివేసే ధోరణిలో తెరాస ఉందన్నారు. దళితుల హక్కులు కాలరాస్తున్నారని, మహిళలపై అత్యాచారాలు పెరిగాయని ధ్వజమెత్తారు. జనాభా ప్రతిపాదికన దళితులకు నిధుల కోసం భాజపా పోరాడినట్లు తెలిపారు. కార్యక్రమంలో దళితమోర్చ జాతీయ ప్రధాన కార్యదర్శి రాము, దళితమోర్చ రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్, భాజపా జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, భాజపా రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు ఆది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్నను దర్శించుకున్న లక్ష్మణ్

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో శనివారం భాజపా రాష్ట్ర అధ్యక్షుడు డా.లక్ష్మణ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయనకు అద్దాల మండపంలో స్వామివారి ప్రసాదం అందించి సత్కరించారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న త్యాగరాజ ఆరాధనోత్సవాల్లో పాల్గొని త్యాగరాజ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయన వెంట భాజపా జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, భాజపా రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు ఆది శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల

అందుబాటులో నువ్వు విత్తనాలు

రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నువ్వుల విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి దేవ అనిల్ తెలిపారు. 2కిలోల బస్తా ధర రాయితీ పోను రూ. 120 అని, విత్తనాలు అవసరమైన రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్సు ప్రతులతో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ముందస్తు చర్యలతోనే దిగుబడి

బీర్‌పూర్, న్యూస్‌టుడే: వరిసాగులో ముందస్తుగా చర్యలు చేపట్టినప్పుడే రోగాలు రాకుండా ఉండటమే కాకుండా దిగుబడులు అధికంగా సాధించుకోవచ్చని వ్యవసాయాధికారి అనూష పేర్కొన్నారు. శనివారం బీర్‌పూర్ మండలంలోని కొల్వాయిలో రైతులతో పంటలలో మెలకువలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



రాయికల్‌లో నిర్వహిస్తున్న విద్యుత్తు లైన్ మార్పిడి పనులు

కొనసాగుతున్న విద్యుత్తు లైన్ల మార్పిడి

రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డులో రహదారి విస్తరణ పనుల్లో భాగంగా గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న విద్యుత్తు లైన్ మార్పిడి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే శివాజీ చౌక్ నుంచి సర్దార్ పటేల్ విగ్రహం వరకు పనులు పూర్తికాగా నేడు గాంధీ చౌక్ ప్రాంతంలో పనులు చేపట్టనున్నారు. పట్టణంలోని హనుమాన్ నగర్, గాంధీ చౌక్, సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు రాయికల్ విద్యుత్తు ఉప కేంద్రం ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

శివసేన నాయకుల పూజలు

జగిత్యాల విద్యానగర్, న్యూస్‌టుడే: జగిత్యాల పట్టణంలోని శ్రీఅయ్యప్ప దేవస్థానంలో శివసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా పడిపూజ, దీక్షా స్వాములకు బిక్ష తదితర కార్యక్రమాలు చేపట్టారు. హిందూ ధర్మ పరిరక్షణ, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పూజలు నిర్వహించినట్లు చెప్పారు. శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వాములకు ప్రత్యేక ప్యాకేజీ కింద రాష్ట్ర ప్రభుత్వం నిధులు అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా శివసేన పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు భూమి రమణకుమార్, సాంబారికారి సురేశ్, నిర్వాహక అధ్యక్షుడు వట్టం రాంప్రసాద్, సదిరం దివాకర్, ప్రసాద్, ప్రదీప్ సింగ్, సునీల్, సతీష్, నాగరాజు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం చేయడం సరికాదు

బీర్‌పూర్, న్యూస్‌టుడే: ప్రతిపక్ష నేత దిష్టిబొమ్మను దహనం చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం బీర్‌పూర్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలో ఉండగా అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఎర్ర చెరువు కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. ప్రస్తుతం రోళ్లవాగు ఆధునికీకరణలో బుగ్గ ఊట అందులో పోతున్నందున చెక్ డ్యాం అవసరం లేకుండా నేరుగా ఎర్ర చెరువులోకి మళ్లించే వీలుందని దీని దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాల్సిన అధికార పార్టీ నాయకులు అలా చేయకుండా విమర్శలు చేస్తున్నారన్నారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు భూక్య సరళ, మండల ఉపాధ్యక్షుడు కొండ్ర రాంచందర్ రెడ్డి, గుడిసె జితేందర్, మాసర్తి రమేష్, బైరవేని ఆంజనేయులు, బదినపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మదీక్షకు తరలిరావాలి

సారంగాపూర్, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ చేపట్టిన ధర్మ దీక్షకు ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలిరావాలని సీపీఎస్ పోరాట సమితి నాయకులు కోరారు. ఈనెల 7న సిద్దిపేట జిల్లా గజ్వేల్ నిర్వహించే ధర్మ దీక్షకు రావాలని కోరుతూ మండలంలోని పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. దీక్ష గోడపత్రికను ఎంఈవో కాంతయ్య, ప్రధానోపాధ్యాయుడు పూసారం, శాంతలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు విజయకుమార్, సర్వ సతీష్, నాగరాణి, రాజేశ్, నరేందర్, మిరాజ్ మిర్జా, శశికుమార్ పాల్గొన్నారు.

రేచపల్లి వీఆర్వోగా శ్రీలత

రేచపల్లి(సారంగాపూర్): సారంగాపూర్ మండలంలోని రేచపల్లి వీఆర్వోగా శ్రీలతను నియమించారు. గతంలో గొల్లపల్లి మండలంలోని ఇబ్రహీంనగర్‌లో పనిచేసి బదిలీకాగా రేచపల్లి వీఆర్వోగా శ్రీలతను నియమించారు.

ప్రమాదకరంగా స్వాగత ద్వారం



సమస్య: కోరుట్ల నుంచి రాయికల్‌కు వచ్చే దారిలో మైతాపూర్ గుట్ట వద్ద ఏర్పాటు చేసిన స్వాగత ద్వారం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారింది. ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి దానిని తొలగించి నూతన స్వాగత ద్వారం ఏర్పాటు చేయాలి - **కొడిపెల్ల నరేందర్, సిరికొండ**

సమాధానం: నూతన స్వాగత ద్వారం ఏర్పాటుకు టెండర్లు పూర్తయ్యాయి. త్వరలో పనులు ప్రారంభమవుతాయి. **-ఈవోపీఆర్డీ శ్యాంసుందర్‌రావు**

-న్యూస్‌టుడే, రాయికల్ పట్టణం

మీరూ స్పందించండి

మీ గ్రామాల్లో, పట్టణాల్లో సమస్యలా? రహదారులు దెబ్బతిన్నాయా? కాలువల్లో మురుగు నిండిందా? రహదారుల వెంట చెత్త దర్శనమిస్తోందా?.. ఇలాంటి సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి 'ఈనాడు' మీకో అవకాశం కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పేరు, ఊరు, చిరునామాతో ఈ కింద ఇచ్చిన వాట్సప్ నంబర్లకు పంపించండి. సమస్యలను స్వయంగా పరిశీలించి ప్రచురిస్తాం.

సమస్యల చిత్రాలు పంపించాల్సిన వాట్సప్ నంబర్లు

జగిత్యాల పట్టణం : 9948071117
జగిత్యాల విద్యానగర్ : 9885251451
జగిత్యాల గ్రామీణం : 94401 58725
రాయికల్ : 96665 36166
రాయికల్ పట్టణం : 94400 13737
సారంగాపూర్,బీర్‌పూర్: 9441811181



స్తంభం ఇలా.. రాకపోకలు ఎలా..

సమస్య: పట్టణంలోని పాత విస్‌డమ్ పాఠశాల పక్క వీధిలో రహదారి మధ్యలో విద్యుత్తు స్తంభం ఉండటంతో రాకపోకలకు స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి. **- శ్రీనివాస్, రాయికల్**

సమాధానం: సమస్య మా దృష్టికి రాలేదు. పరిశీలించి చర్యలు తీసుకుంటాం.- **శ్రీనివాస్, ఏఈ, రాయికల్ ఉప కేంద్రం**



మురుగు తొలగించరూ....

సమస్య: మండలంలోని మైతాపూర్ చాలా కాలంగా మురుగు కాల్వలు శుభ్రపరచకపోవడంతో దుర్వాసనతో పాటు దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. పారిశుద్ధ్య చర్యలు తీసుకోగలరు. **-రమేష్, మైతాపూర్**

సమాధానం: పారిశుద్ధ్య కార్మికులను పురమాయించి రెండు రోజుల్లో గ్రామంలో మురుగు కాల్వలు శుభ్రపరిచేలా కార్యదర్శిని ఆదేశిస్తాం.- **శ్యాంసుందర్‌రావు, ఈవోపీఆర్డీ**

నడి వీధిలో ఉన్న తాటి చెట్లను తొలగించాలి

సమస్య: పట్టణంలోని మార్కండేయ వాడలో నివాసాల మధ్యన రెండు తాటి చెట్లు ఉండటంతో ఎక్కువ గాలి వీచినపుడు ప్రమాదకరంగా వాలుతున్నాయి. విరిగి పడే అవకాశం ఉండటంతో గ్రామ పంచాయతీ అధికారులు వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలి.- **నాగార్జున, రాయికల్**

సమాధానం: ఆయా కాలనీ వాసులు రాత పూర్వకంగా తాటి చెట్లను తొలగించాలని కోరుతూ గ్రామ పంచాయతీకి దరఖాస్తు సమర్పిస్తే ఎక్సైజ్ అధికారుల అనుమతితో తాటిచెట్లను తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

- చెంగలి గంగాధర్, ఈవో



నిధులు ఇవ్వకుండా దుష్ప్రచారం తగదు

జగిత్యాల విద్యానగర్, న్యూస్‌టుడే: తెరాస ప్రభుత్వం నిధులు ఇవ్వకున్నా పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్న తమపై దుష్ప్రచారానికి దిగడం తగదని బల్దియా అధ్యక్షురాలు టి.విజయలక్ష్మి అన్నారు. శనివారం జగిత్యాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రయివేటు భూమిలో పారిశుద్ధ్య నిర్వహణపై నియోజకవర్గ తెరాస నాయకుడు మీడియాను తీసుకెళ్లి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఇప్పటి వరకు కేంద్రం నుంచి వచ్చిన 14వ ఆర్థిక సంఘం, రూ.కోటి ఎస్ఎస్‌సీ నిధులు మినహాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క పైసా రాలేదన్నారు. బల్దియా సాధారణ నిధులతోనే విద్యుత్తు స్తంభాలు తదితర అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రభుత్వం మాత్రం రూ. 50 కోట్లు ఇస్తామని, మరోసారి రూ.25 కోట్ల మేరకు ప్రతిపాదనలు సమర్పించినా నిధులు మాత్రం రాలేదన్నారు. కేంద్ర పథకం స్వచ్ఛ సర్వేక్షణ్ విషయంలో విమర్శించడం మాని ముందుండి సహకరించాలన్నారు. ముప్పయేళ్ల రాజకీయ అనుభవం ఉన్న శాసనసభ్యుడు టి.జీవన్‌రెడ్డి సలహాలు, సూచనల మేరకు అభివృద్ధికి పాటు పడుతున్నామన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా పట్టణాభివృద్ధి లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన హరిత మిత్ర, హరితహారం తదితర సంక్షేమ పథకాలకు సహకరిస్తున్న తమపై అనవసరంగా అవినీతి ఆరోపణలకు దిగితే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో బల్దియా ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్ మన్సూర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బల్దియా అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్ మన్సూర్

స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన ర్యాలీ

జగిత్యాల: జగిత్యాల పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. శనివారం స్థానిక కిడ్స్ ప్లే స్కూల్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ టి.విజయలక్ష్మి ర్యాలీని ప్రారంభించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, పాఠశాల కరస్పాండెంట్ జిల్లా ఉమాకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాల సంఘం భవనానికి నిధులు మంజూరు

ధరూర్(జగిత్యాల గ్రామీణం): జగిత్యాల మండలం ధరూర్ మాల సంఘం అంబేడ్కర్ భవన నిర్మాణం కోసం రూ.3 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే టి. జీవన్‌రెడ్డి సీడీపీ నిధుల కింద మంజూరు ఇవ్వగా మంజూరు పత్రాలను శనివారం సర్పంచి కొలగూరి జలజకు అందజేశారు. ఆమె వెంట ఎంపీటీసీ సభ్యుడు శీలం సురేందర్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దామోదర్‌రావు, మాల సంఘం సభ్యులు సాయిలు, మ్యాదరి శ్రీహరి, లక్ష్మీరాజం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజానికి సత్యసాయి సేవా సమితి చేయూత

పొలాస(జగిత్యాల గ్రామీణం): పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు జిల్లాలోని అన్ని పాఠశాలలో అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళలో అల్పాహారం ఇవ్వాలని, దాతల సహకారం తీసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. స్థానిక సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జగిత్యాల మండలం పొలాస ప్రభుత్వ పాఠశాలకు శనివారం వంట సరకులను అందజేశారు. పరీక్షలు ముగిసే వరకు సరిపోయే వంట సరకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు బట్టు రాజేందర్, అర్వపల్లి ఆనంద్, జిల్లా గంగాధర్, పూటూరి నాగరాజు, చంద్రమౌళి, విద్యాధర్, భూమేశ్వర్, రాజశేఖర్, ప్రత్యేక తరగతుల పర్యవేక్షకురాలు రాజశ్రీ, ప్రధానోపాధ్యాయుడు చెరకు రాజన్న, ఉపాధ్యాయులు నరేందర్, రాజయ్య, శంకరయ్య, నిర్మలాదేవి, పద్మ, శేఖర్, జనార్దనచారి, దత్తాత్రి, సలిమోద్దీన్, కవిషన్, లలిత తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో సత్యసాయి సేవా సమితి సభ్యులు

పాఠశాలల్లో మౌలిక వసతులు కరవు

బీర్‌పూర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముదుగంటి రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ ప్రభుత్వ పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆరునెలల క్రితం శిథిలావస్థలో ఉండడమే కాకుండా సగం కూలిపోయిన భవనం ఉన్నప్పటికీ మరమ్మతులు చేపట్టకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో విద్య, వసతులు కల్పిస్తున్నామని ప్రచారం నిర్వహించుకుంటూ గ్రామీణ ప్రాంతాల్లో చూస్తే కనీస వసతులు కూడా లేవని ఆరోపించారు. మండలంలోని మంగెళలో మరుగుదొడ్ల నిర్మించుకుని లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడంలేదని ఆయన దృష్టికి తీసుకురావడంతో ఆర్డీవోతో ఫోనులో మాట్లాడి చెల్లింపులు చేసేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు లింగంపేట శ్రీనివాస్, పిప్పల్ల గంగారాజం, జంబర్తి రాజు, సబ్బ దేవరాజం, శీలం భూమేశ్వర్, జనార్దన్, శేఖర్, సుతారి రమేష్, గంగాధర్ పాల్గొన్నారు.



జగిత్యాల

అభ్యాసకులు తరగతులకు హాజరుకావాలి

రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే: సార్వత్రిక విద్యాపీఠం పదో తరగతిలో నమోదు చేసుకున్న అభ్యాసకులు అధ్యయన కేంద్రంలో నిర్వహించే బోధనా తరగతులకు విధిగా హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని రాయికల్ అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ కడార్ల లక్ష్మినర్సయ్య తెలిపారు. సార్వత్రిక విద్యా పీఠం స్వయం అధ్యయన పుస్తకాలు కేంద్రంలో అందుబాటులో ఉన్నట్లు ప్రవేశాలు పొందిన వారు సంప్రదించాలన్నారు.



ప్రత్యేక తరగతులు.. అత్యుత్తమ ఫలితాలు

డిసెంబరు నాటికే సిలబస్ పూర్తి

సారంగాపూర్, న్యూస్‌టుడే: జిల్లాలోని మారుమూల ప్రాంతాలు.. పూర్తిగా అటవీ ప్రాంత పల్లెలు.. అయినా అక్కడి కళాశాలలు ప్రతి ఏడాది వందశాతం ఫలితాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ ఏడాది కూడా వంద శాతం ఫలితాలు సాధనకు ఇప్పటి నుంచే ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారు.

సారంగాపూర్‌లో 2008-09, బీర్‌పూర్‌లో 2009-10లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఉత్తీర్ణతలో జిల్లాలోనే బీర్‌పూర్, సారంగాపూర్ ప్రభుత్వ కళాశాలలు జిల్లాలో అగ్రగామిగా నిలుస్తున్నాయి. ప్రభుత్వ కళాశాల అయినప్పటికీ డిసెంబరులోనే పాఠ్యాంశాలను పూర్తి చేసి అప్పటి నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారికి మరింత ప్రత్యేక శ్రద్ధ చూపి ఆయా అంశాలపై బోధన అందించి ఉత్తీర్ణత పెంచేందుకు కృషి చేస్తున్నారు. కళాశాల వేళలోనే కాకుండా ఉదయం, సాయంత్రం మళ్లీ ప్రత్యేకంగా తరగతులను నిర్వహించి బోధన అందిస్తున్నారు. విద్యార్థులు చదివిన అంశాలపై ఎప్పటికప్పుడు స్వయంగా పరీక్షలను నిర్వహించి వెనకబడిన వారిని గుర్తించి వారికి ఆయా సమాధానాలు రాసేలా చూస్తున్నారు. నిత్య పర్యవేక్షణతో ప్రైవేట్ కళాశాలలకు దీటుగా మార్కులు సాధిస్తున్నారు. ప్రయోగాలకు ప్రత్యేక గది లేనప్పటికీ ఉన్న వాటిని సద్వినియోగం చేసుకుంటూ ప్రయోగాలు చేయించి ఉత్తీర్ణత పెంచేందుకు కృషి చేస్తున్నారు. ఆయా కళాశాలలకు వివిధ గ్రామాల నుంచి వస్తుండటంతో సరైన వేళకు బస్సులు ఉండకపోవడమే కాకుండా ఉదయమే రావాల్సి వస్తుంది. దీనివల్ల సరైన ఆహారం తీసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పదోతరగతిలో దాతల సహకారంతో 'ఉత్తేజం' నిర్వహిస్తున్నట్లుగానే కళాశాలల్లోనూ అమలు చేసేలా అధికారులు చొరవ చూపాలని విద్యార్థులు కోరుతున్నారు.


ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్న దృశ్యం


ప్రయోగాలు చేస్తున్న విద్యార్థులు

కళాశాలల్లో వసతులు కరవు

ప్రభుత్వం కళాశాలలను ఏర్పాటు చేసినా పూర్తి స్థాయిలో గదుల నిర్మాణాలు లేనప్పటికీ ఉన్న వసతులను సద్వినియోగం చేసుకుని బోధన అందిస్తున్నారు. బీర్‌పూర్ ప్రభుత్వ కళాశాలలో అత్యధికంగా బాలికలు ఉన్నారు. తరగతులు నిర్మించిన పూర్తిగా పనులు చేపట్టకపోవడంతో ఇబ్బంది పడాల్సి వస్తుంది. సారంగాపూర్‌లోనూ గదుల కొరతతో ఉన్న గదులలో ప్రయోగాలు, తరగతులు నిర్వహించుకోవాల్సిన పరిస్థితి. పూర్తి స్థాయిలో వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటే మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు దోహదపడుతుందని విద్యార్థులు, అధ్యాపకులు పేర్కొంటున్నారు.

ప్రణాళికతో బోధన: వై.రమేష్‌బాబు, ప్రిన్సిపల్, సారంగాపూర్



పక్కా ప్రణాళికతో బోధన చేయడంతో ప్రతి ఏటా జిల్లాలో అగ్రగామిగ నిలవడమే కాకుండా వందశాతం ఉత్తీర్ణత సాధిస్తున్నాం. డిసెంబరులోనే సిలబస్ పూర్తి చేసి అప్పటి నుంచి ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నాం, వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా బోధన అందించి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేస్తున్నాం.

ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు

- సుప్రజ, ఇంటర్ ద్వితీయ సారంగాపూర్



ప్రతి ఏడాది త్వరగా సిలబస్ పూర్తి చేసి ప్రత్యేక తరగతులను తీసుకోవడంతో ఉత్తీర్ణత సాధించేందుకు ఎంతగానో దోహదపడుతుంది. అంతేకాకుండా అర్థంకానీ వాటిని అధ్యాపకుల ద్వారా నివృత్తి చేసుకోవడంతో పరీక్షల సమయంలో ఇబ్బంది లేకుండా ఉంటుంది. అధ్యాపకులు ప్రతి వారం పరీక్షలను నిర్వహించడంతో కూడా పరీక్షలంటే భయం లేకుండా పోతుంది.

అల్పాహారం అందిస్తే బాగుంటుంది

- కల్యాణ్, సారంగాపూర్



ప్రత్యేక తరగతుల నిర్వహణ ద్వారా వివిధ గ్రామాల నుంచి కళాశాలకు వచ్చే విద్యార్థులకు సరైన ఆహారం లేకపోవడంతో కొంత ఇబ్బందిగా ఉంది. పదోతరగతి విద్యార్థుల మాదిరిగా కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతోపాటు దాతల సహకారంతో 'ఉత్తేజం' ద్వారా అల్పాహారం అందించేలా చూస్తే బాగుంటుంది.

మూడు గ్రామాలకు నిధులు మంజూరు

రాయికల్, న్యూస్‌టుడే: మండలంలోని మూడు గ్రామాల చెరువుల పునరుద్ధరణకు మిషన్ కాకతీయ పథకంలో నిధులు మంజూరైనట్లు ఎంపీపీ పడాల పూర్ణిమ తెలిపారు. మండలంలోని మైతాపూర్, మూటపల్లి, చింతలూరు గ్రామాలలోని 11 చెరువులకు సుమారు 1.54 కోట్లు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. కార్యక్రమంలో తెరాస నాయకులు గన్నె రాజరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు అనుపురం లక్ష్మి, చింతలపెల్లి గంగారెడ్డి, ఒరుగంటి మోహన్‌రావు, నారాయణ, పవన్, రమేష్ తిరుపతి తదితరులున్నారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు

రామాజిపేట(రాయికల్),న్యూస్‌టుడే: మండలంలోని రామాజిపేట గ్రామంలోని మహేంద్ర యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా చిలువేరి గంగాధర్, ఉపాధ్యక్షునిగా జాగ్రిగల రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా పిల్లి వేంకటేష్, కోశాధికారిగా ఊరే సురేష్‌లతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, సతీష్, రవి, విక్రమ్, శ్రీధర్ తదితరులున్నారు.

ఉపాధి హామీ పనుల వివరాల నమోదుకు నామఫలకాలు


మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో సిద్ధంగా ఉన్న నామ ఫలకాలు

రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో పూర్తయిన, ప్రగతిలో ఉన్న ఉపాధి హామీ పనుల వివరాలను పనులు జరిగిన ప్రదేశాల్లో ప్రదర్శించడానికి ఫలకాలు ఏర్పాటు చేసి వాటిపై చేపట్టిన పని, అంచనా వ్యయం, నమోదైన కూలీలు, సామగ్రి విలువ వంటి వివరాలు నమోదు చేయనున్నారు. ఈ పనుల్లో భాగంగా మండల పరిషత్తు కార్యాలయంలో నాపరాళ్లకు రంగులు వేసి ఆరబెట్టారు.

గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి


కట్కాపూర్‌లో మాట్లాడుతున్న ఎస్ఐ శివకృష్ణ

రాయికల్, న్యూస్‌టుడే: ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని రాయికల్ ఎస్ఐ శివకృష్ణ అన్నారు. రాయికల్ మండలంలోని కట్కాపూర్ గ్రామంలో శనివారం పలు యువజన సంఘాలతో సమావేశం నిర్వహించారు. స్పందించిన శ్రీరామ్‌సేవాసమితి సభ్యులు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడంతో ఆయన యువకులను అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులున్నారు.

మాలమహానాడు గ్రామ కమిటీ ఏర్పాటు

ధరూర్(జగిత్యాల గ్రామీణం): మాల మహానాడు జిల్లా నాయకుడు అటుకుల జాన్సన్ ఆధ్వర్యంలో జగిత్యాల మండలం ధరూర్ మాలమహానాడు కార్యవర్గాన్ని నియమించారు. అధ్యక్షుడిగా కనుక సాయిలు, కార్యదర్శిగా బొమ్మెల్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా ద్యాగల నరేశ్, కోశాధికారిగా మేదిని రమేశ్‌తోపాటు సభ్యులను ఎన్నుకున్నారు.

పాఠశాలలో వెజ్ బిర్యానీ ప్రారంభం

బీర్‌పూర్, న్యూస్‌టుడే: ప్రభుత్వం మధ్యాహ్న భోజనంలో వెజ్ బిర్యానీ అందించాలని కోరడంతో మండలంలోని పలు పాఠశాలల్లో శనివారం ప్రారంభించారు. శనివారం బీర్‌పూర్ మండల విద్యాధికారిగా బీమయ్య నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మండలంలోని కొల్వాయి, బీర్‌పూర్‌తోపాటు పలు పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అల్తాఫ్‌అహ్మద్, జువ్వాడి రాజేశ్వర్‌రావు, సీఆర్పీలు సురేష్, బేర రవి, తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాల నివారణకే ఇంద్రజాల ప్రదర్శన


ఆలూరులో ఇంద్రజాల ప్రదర్శన తిలకిస్తున్న విద్యార్థులు

రాయికల్, న్యూస్‌టుడే: మూఢనమ్మకాల నివారణకే ఇంద్రజాల ప్రదర్శన చేపట్టినట్లు ఇంద్రజాలికుడు శ్యాం అన్నారు. మండలంలోని ఆలూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళ్లతో చూసేవి నిజం కాదని వైజ్ఞానికంగా చేసే పలు అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రప్రకాష్, విద్యాకమిటీ అధ్యక్షుడు వెంకటేష్, సర్పంచి రాంరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రాజన్నయాదవ్, విద్యార్థులు తదితరులున్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

భూపతిపూర్(రాయికల్), న్యూస్‌టుడే: వ్యవసాయానికి నిరంతర విద్యుత్తు అమలు చేస్తున్నందుకు మండలంలోని భూపతిపూర్ గ్రామంలో శనివారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి తెరాస నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నిరంతర విద్యుత్తుతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బందెల తిరుపతి, మహేశ్వర్‌రావు, తిప్పిరెడ్డి నర్సారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీకాంత్, నాగరాజు తదితరులున్నారు.


భూపతిపూర్‌లో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

గుండె, బీపీ నిర్ధారణ పరీక్షలు తప్పనిసరి

మోతె(జగిత్యాల గ్రామీణం): 40 ఏళ్లు దాటిన వారు గుండె, బీపీ, మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుగంధిని అన్నారు. జగిత్యాల మండలం మోతె గ్రామంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ జైపాల్‌రెడ్డితో కలిసి శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. బీపీ, గుండె, మధుమేహ వ్యాధులపై పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి అయిల్నేని రమాదేవి, ఎంపీటీసీ సభ్యుడు శ్రీరాముల గంగాధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పరిశ్రమ తెరిపించాలని డిమాండ్

మెట్‌పల్లి: ముత్యంపేట చక్కెర పరిశ్రమ తెరిపించాని కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిశ్రమను పునరుద్ధరించాలని కాంగ్రెస్ చేపట్టిన రిలే దీక్షలు శనివారం నాటికి 344వ రోజుకు చేరాయి. ద్వావతి లింగన్న, కొమ్ముల రాజిరెడ్డి, పెంట ప్రణయ్, ఎం.డి.షకీల్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు. రైతులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయమని, కర్మాగారం తెరిపించే వరకు దీక్షలు కొనసాగుతాయని నాయకులు పేర్కొన్నారు.


జోరుగా మట్టి తరలింపు

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: జగిత్యాల మండలం టీఆర్‌నగర్ గుట్ట మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. గత కొంతకాలంగా తోడుకు పోతుండటంతో గుట్ట తరిగిపోతోంది. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో రాత్రికి రాత్రికే జోరుగా మట్టిని తరలిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అడ్డుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.


టీఆర్‌నగర్‌లో మట్టి తోడుతున్న దృశ్యం

EENADU CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING, FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURIERS, DRIVING SCHOOLS, TAILORING, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS



శ్రీ మహాలక్ష్మి డాగ్‌ఫాం: మావద్ద అన్నిరకాల ఒరిజినల్ బ్రీడ్ కుక్కలు, పిల్లలు అమ్మ/కొనబడును. డాగ్ ట్రాసింగ్, ఫుడ్ సప్లై, బోర్డింగ్ సౌకర్యం. కన్నయ్య, ఎల్లమ్మ గుడి దగ్గర, కిసాన్‌నగర్, KNR. Cell: 98854 88654, 94400 66590.



FOR SALE


వేములవాడ పట్టణంలో కోరుట్ల బస్టాండ్ సమీపం యందు మంచి రన్నింగ్‌లో ఉన్న బ్యూటీపార్లర్ with ఫర్నీచర్‌తో అమ్మబడును. సంప్ర: 99592 65523, 97019 44955.

FURNITURE

కరీంనగర్‌లోని సెకండ్ హ్యాండ్ సూపర్ మార్కెట్‌కు ఫర్నీచర్ కావలెను. లేటెస్ట్ ఫర్నీచర్ అమ్మగలవారు సంప్రదించగలరు. Cont: 78936 54315.



B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed (Direct Exams March 2018) L.B.nagar Hyd/ M.nagar Geetha Acadamy Cell: 8106712628, 9441016103, 9701420421



కరీంనగర్ వావిలాలపల్లిలోని గోపీకృష్ణ ఫంక్షన్ హాల్ దగ్గర 1st ఫ్లోర్‌లోని 2 BHK with డ్రాయింగ్ రూం అద్దెకు ఇవ్వబడును. Cont: 94901 94363, 91211 35640.



Urgent Req, Aegis Automation India Pvt Ltd, 17 Years In CCTV Industry, Wanted CCTV Technicians (10), Attractive Salaries + Incentives. Call: 8498059892, Email: hr@aegisautomation.com

Wanted Exp. M/F for Tally/MS Office/ Fin. Incharge for a Timber Enterprise in Godavarikhani. Sal: 10 K. Cont: 98665 53331.

Wanted Teachers: Urgently we required. 6th - 10th Social subject teacher for E/M School. Salary negotiable. Free transportation. Cell: 91824 64555, 95059 26712.

A Leading MNC (USA ESTD.) is Looking for Marketing Executives (M/F) and Team Leaders (100 Positions) Recruitment All Over AP & Telangana (All Districts) Qly: PG, UG and Sal: 10K - 15K (Fixed Salary + Excellent Incentives) Contact us at: hr@avadoha.com ✆ 9100666352

కపిల్‌చిట్స్ (కాకతీయ) Pvt Ltd., కరీంనగర్ లీగల్‌సెల్, కరీంనగర్ & జగిత్యాలలో పనిచేయుటకు కలెక్షన్ మేనేజర్స్ & అసిస్టెంట్స్ Jr. అడ్వకేట్స్, లీగల్ అసిస్టెంట్స్ కావలెను. ✆ 9848877216/ 9705909592

VLCC కరీంనగర్‌లో వర్క్ చేయుటకు Male బ్యూటీషియన్, డైటీషియన్ (F) (అర్హత గ్రాడ్యుయేట్ న్యూట్రీషియన్ or హోంసైన్స్), రిసెప్షనిస్ట్ (F) కావలెను. ఆకర్షణీయమైన జీతం + రూం + food, వసతులు కలవు. సంప్ర: 88858 25678.

సౌమ్య హాస్పిటల్‌లో పని చేయుటకు కంప్యూటర్ knowledge గల లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. కరీంనగర్. సంప్ర: 98490 59505.

Rainbow Job Consultancy Services, Regd. No. 946/2017. ఉద్యోగం దొరకడం లేదని బాధపడుతున్నారా? మీకు చదువు ఉన్నా లేకున్నా మీ అర్హతను బట్టి ఉద్యోగం చూపించబడును. 83674 40011, 83674 40022, 83674 40033.

సదవకాశం: Full time/Part time Job. LIC of India లో Agentలుగా చేరాలనుకునేవారు. Qly: 10th & above. Age: 18 years & above. సంప్ర: N.Pavankumar, Development Officer. Cont: 98490 87690.

MARKETING / SALES

Earn Beyond your Imagination by end of this month Marketing skills Required any age Male or Female ✆ 7842409080/ 9581952957/ 9849586500

Safety First Co. (KNR) Urgent Requires Experienced Marketing/ Sales Executives. Salary Starts from 10,000 to 30,000. Cont: 70958 03169, 70752 40461.



FLAT FOR SALE

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రూ.15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

HOUSE FOR SALE

శామీర్‌పేట దగ్గర HMDA గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధరలు 24 లక్షలు & 30 లక్షలు & ఓపెన్ ప్లాట్లు 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. PMAY, స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd అశోక్ ✆ 95159 79010.

LAND FOR SALE

షాద్‌నగర్ దగ్గర శ్రీగంధం మరియు మలబార్ చెట్లు అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలిగిన Farm Land అమ్మకానికి కలదు. ★ పార్ట్‌నర్స్‌కి వెల్‌కమ్ ✆ 9666618193.

చింతకుంట నుండి యూనివర్శిటీకి పోవు 100 ఫీట్ల బైపాస్ రోడ్‌కు కొత్తపల్లి పోలీస్‌స్టేషన్ రాక ముందు రోడ్‌కు 500 Feets East Facing కలిగిన 36 గుంటల భూమి అమ్మబడును. Cell: 83747 59851.

వరంగల్‌లోని కొండపర్తి(గ్రా) అవుటర్‌కు 4km దగ్గరలో 20 ఎకరాలు (3భాగాలుగా)/సింగిల్ బిట్‌గా గాని అమ్మకమునకు కలదు. Cell: 9949708057, 9949067222.

PLOT FOR SALE

HMDA MEDCHAL Prime Villa Plots For Sale With Bank Loan Near NH-44 & MMTS Railway Ph: 9866983900, 8712896467.

కట్టరాంపూర్ వాసుదేవ కాలనీ నందు East/South కార్నర్ ప్లాట్ 144 గజాలు. No బ్రోకర్స్. 17 Lakhs. Location: 18.4190660, 79.1193670 సంప్ర: సెల్: 94416 72500.

KNR సుభాష్‌నగర్ కైలాస పబ్బా హాస్పిటల్ ప్రక్కన మేన్ రోడ్‌కు 240 Sq. రెండు గుంటలు 16 1/2x132 ప్లాట్ అమ్మబడును. హాస్పిటల్ కట్టేవారు సంప్రదించండి. నో బ్రోకర్స్. Cont: 99082 48486.

శాతవాహన యూనివర్శిటీ సమీపంలో తూర్పు ఫేస్ 30 ఫీట్ల రోడ్డు గల 300 Sq. yards Plot అమ్మబడును. మరియు చుట్టుప్రక్కల ప్లాట్లు, ఇండ్లు కావలసినవారు సంప్ర: శ్రీనిధి రియల్ ఎస్టేట్స్, బిల్డర్స్ & డెవలపర్స్. Cont: 99897 92222, 93963 87374.

KNR to Hyd. రోడ్‌లో రామకృష్ణ కాలనీ వాగేశ్వరి కాలేజీ దగ్గర KDCCB Bank ముందు 4 గుంటల ప్లాటు అమ్మబడును. సెల్: 83409 93666, 89193 52606.

KNR- Hyd. రోడ్‌లో జ్యోతిష్మతి, వాగేశ్వరి కాలేజీలకు, RTO ఆఫీస్, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు అతి సమీపంలో 5 గుం॥ (1 గుం. 3,00,000), 10 గుం. (1 గుం. 2,50,000), 15 గుం. (1 గుం. 2,00,000), 25 గుం. (1 గుం. 1,50,000) & 5 ఎ., 10 ఎ., 12 ఎకరాల వ్యవసాయ భూమి అర్జంట్‌గా అమ్మబడును. Cont: 98498 43636, 76748 81888.

KNR SV యూనివర్శిటీ తర్వాత PVR ఫంక్షన్ హాల్ ఎదురుగా డూప్లెక్స్ హౌజెస్ వెనుకాల గల హెల్త్ సొసైటీ వెంచర్‌లో 60x73=486 చ॥గ॥ E/S ఫేస్ గల ప్లాటు అమ్మబడును. గుత్తాగా 15 లక్షలు. Cell: 94902 86785, 73961 15365.

GRAND OPENING
On 7-1-2018
DTCP APPROVED LAYOUT
@ YADADRI
Per Sqyd
3999/-
Yadadri-Wangapally Main Road
9948087333
9948087444

LEASE/RENT

KNR నుండి 2 KM దూరంలో గ్రా॥ చింతకుంట VMD మెయిన్ రోడ్‌కి ఆనుకొని 2 ఎ॥ 4 గుం॥ స్థలంలో నిర్మింపబడిన 2 షెడ్‌లు 5000 S.Ft. చొప్పున, మరో 1 షెడ్ 7500 S.Ft. చొప్పున లీజ్‌కు ఇవ్వబడును. ఆసక్తి గలవారు సంప్ర: MA. Saleem. Cell: 98495 99194.



ఇళ్ళకు, షాపులకు, ఫ్యాక్టరీలకు అనువైన జామ, మామిడి, టేకు తోటలకు అనువైన స్థలం, ఇండ్లు కొనేవారు, అమ్మేవారు అర్జంటుగా సంప్రదించగలరు. రవితేజ, జగిత్యాల. సెల్: 92999 95460.

శ్రీ ఆదిత్య రియల్ ఎస్టేట్స్, గణేష్‌నగర్, కరీంనగర్. ప్లాట్లు, ఇండ్లు, అపార్ట్‌మెంట్ Flats, వ్యవసాయ భూములు అమ్మేవారు/కొనేవారు సంప్రదించగలరు. సెల్: 94405 36331.

KNR రేకుర్తిలో క్లియర్ టైటిల్ గల ప్లాట్లు అమ్మబడును మరియు కొనబడును. సంప్రదించగలరు. సెల్: 93463 36558, 92469 36558.

HOUSE FOR SALE

విద్యారణ్యపురి రోడ్ 1, అజయ్ రెసిడెన్సీ 2 BHK ప్లాటు 1330 స్క్వేర్ ఫీట్లు with కబోర్డ్స్‌తో సహా అమ్మబడును. కరీంనగర్. కారు పార్కింగ్ సౌకర్యం కలదు. సెల్: 99494 43698.

MIG-II, MIG-I, LIG-I, హౌజింగ్ బోర్డ్ కాలనీలో ఇండ్లు మరియు కరీంనగర్ టౌన్‌లో పాత/కొత్త ఇండ్లు, బిల్డింగ్‌లు ప్లాటు అమ్మబడును/ కొనబడును. బైపాస్ రోడ్‌లో ప్లాట్లు & నుస్తులాపూర్‌లో భూములు అమ్మబడును. సంప్ర: సెల్: 98491 54907, 99491 36905.

KNR డీ-మార్ట్‌కు అతి దగ్గరలో రెడ్డి ఫంక్షన్ హాల్ ఎదురుగా గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK & 3 BHK ఇండిపెండెంట్ ఇండ్లు అమ్మబడును. సంప్ర: సెల్: 83412 33428, 90102 04832.

ఇండిపెండెంట్ ఇండ్లు అమ్మబడును. KNR అన్విత గార్డెన్, తీగలగుట్టపల్లి ప్రక్కన ఇండిపెండెంట్ ఇండ్లు అమ్మబడును. సంప్రదించగలరు. సెల్: 90102 04832.

24 లక్షలకే B.B.నగర్ దగ్గరలో వరంగల్ హైవేను ఆనుకొని HMDA డీలక్స్ Indp., 2BHK ఇంట్లో A/c, T.V., ఫుల్ ఫర్నిష్ మరియు ఓపెన్ ప్లాట్స్ కలవు. విత్ బ్యాంక్ లోన్. Ph: 8019959696.

కరీంనగర్ స్మార్ట్‌సిటి పరిధిలో నూతనంగా అత్యాధునికంగా నిర్మించిన గృహము G+4 నాల్గు అంతస్థుల భవనము పార్కింగ్ లిఫ్ట్ వసతి కల్గినది అమ్మబడును. సంప్ర: 98663 06906, 83741 75641.

కరీంనగర్ మార్కండేయనగర్‌లో గల 2 గుం॥ స్థలంలో ఇల్లుతో సహా అన్ని వసతులతో కల్గిన స్థలం అమ్మబడును. నో బ్రోకర్స్. Cont: 81066 01869, 97044 41582.

ఇల్లు అమ్మబడును. కరీంనగర్ కోతిరాంపూర్ ఇండియన్ గ్యాస్ గోదాం దగ్గర 2 అంతస్తుల బిల్డింగ్ (G+1) అమ్మబడును. సెల్: 73374 37679.

కరీంనగర్ సరస్వతినగర్‌లోని న్యూ బిల్డింగ్ (G+1) అమ్మబడును. నో బ్రోకర్స్. Cont: 79976 27465, 97015 76326.

కరీంనగర్ కట్టరాంపూర్‌లో 188 Sq. Yardsలో నూతనంగా నిర్మించిన రెండు అంతస్తుల బిల్డింగ్ అమ్మబడును. వెంటనే సంప్రదించండి. సెల్: 70754 76751, 99893 98985.

LAND FOR SALE

గంగాధర్ (మం॥) కురిక్యాల (గ్రా॥) లో 39 గుంటల వ్యవసాయ భూమి 10 Feet రోడ్‌తో అమ్మబడును. Contact no: 91778 83377.

జగిత్యాల హైవే రాణిపూర్ కార్నర్‌లో ఉన్నటువంటి 17 గుంటల ఖాళీ స్థలము అమ్మబడును. లేదా లీజుకి ఇవ్వబడును. సెల్: 91774 53855, 81066 37737.

సుల్తాన్‌బాద్ నుండి పెద్దపల్లి హైవేకు ఆనుకుని ఉన్న ఒక ఎకరం (1 Acre) భూమి అమ్మబడును. పట్టా భూమి, నో బ్రోకర్స్ (85 లక్షలు). ✆ 9959259828/ 7995231994.

NTPC FCI X Road, Andhra Bank Opp. రాజీవ్ రహదారి ప్రక్కన గల 6 గుంటల స్థలం అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 73966 31591.

కమాన్‌పూర్ (వడ్డెపల్లి) దగ్గర 2 ఎకరముల భూమి అమ్మబడును లేదా లీజుకు ఇవ్వబడును. Cont: 79894 29550, 80081 46805.

కట్టరాంపూర్ న్యూ శ్రీనగర్ కాలనీలో తూర్పు ఫేస్ 46x52 గల Full LRSతో కట్టిన ప్లాటు అమ్మబడును. Cont: 98490 45521, 83419 54718.

PLOT FOR SALE

MEDCHAL 444, 267 & 240 Sq.Yds Plots With All Developments For Sale With Bank Loans 9866983900, 8712896467.

యాదాద్రిలో ప్రప్రథమముగా YTDA లేఅవుట్ L.P.No. 01/2016. 90 ఎక॥ HMDA నామ్స్‌ప్రకారం డెవలప్ చేయబడి 2వ తిరుపతిగా ప్రసిది చెందుతున్నది. ✆ 7095434655.

HMDA Plots Near Hakimpet, Medchal, Gandimaisamma & Suchitra 60, 120, 200, 300, 400 & 500 Sq.yds ✆ 9959834503, 9030262246

సప్తగిరి కాలనీ టెలిఫోన్ క్వార్టర్స్ వెనకవైపున 29x60 కొలతలు గల పడమర ముఖము కలిగిన ప్లాట్లు అమ్మకమునకు కలవు. సెల్: 70326 57110.

యాదాద్రికి అతిచేరువలో సురేంద్రపురి వెనుక గేటెడ్ కమ్యూనిటి ప్లాట్స్ కేవలం 4699/- మాత్రమే, EMI సౌకర్యం కలదు. Contact: 9618980306

Hyd లో హయత్‌నగర్, కుంట్లూర్, పసుమాముల, తారామతిపేట్, కోహెడ, తొర్రూర్, మునగనూర్, తుర్కయంజాల్, ఆదిబట్ల, గుర్రంగూడ, ఉప్పల్, ఘట్‌కేసర్‌ల్లో ప్లాట్లు కొన॥✆ 9346655211.

హైదరాబాద్ హయత్‌నగర్ (మండలం) పెద్దఅంబర్‌పేట, కోహెడ, పసుమాముల జనచైతన్య, తొర్రూర్, మునగనూరులలో ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా ✆ 9848775981, 9391775981.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

KNR to Hyd రోడ్‌లో రామకృష్ణ కాలనీ స్టేజీకి సమీపంలో మేన్ రోడ్‌కు 3వ బిట్ ఉత్తరం ఫేస్ గల 31'x61' సైజు గల ప్లాటు అర్జంటుగా అమ్మబడును. నో బ్రోకర్స్. Cell: 85004 12610.

KNR రాంనగర్ లొకాలిటీలోని మార్కండేయనగర్‌లో తూర్పు 30 ఫీట్ల రోడ్‌కు 25'x66', 16'x66' సైజు గల రెండు ప్లాట్లు అమ్మబడును. సంప్ర॥ Cell: 94405 17405.

Plots/ Land for Sale Opp Satavahana University Bipass Road Chintakunta 70320 23163, 93466 96312

జనచైతన్య హైదరాబాద్ వెంచర్స్ మరియు శ్రీమిత్ర, కోహెడ, హిమాయత్‌నగర్, అంబర్‌పేటలో ఓపెన్ ప్లాట్స్ కొనబడును. Contact: 98491-23347

గ్రేటర్ Wgl మున్సిపల్ పరిధిలో 'కుడా' అప్రువుడ్ లేఔట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్‌రోడ్డు ఆనుకొని అన్ని అభివృద్ధులతో రెసిడెన్షియల్ ప్లాట్లు & బ్యాంక్‌లోన్ సౌకర్యం. శంకర్ Ph: 7075542277.

KNR అపోలో రీచ్ హాస్పిటల్ ప్రక్కన మేన్‌రోడ్‌కు తూర్పు ఫేస్‌గల 503 చ.గ.లు (45'x105') ప్లాటు అమ్మబడును. నో బ్రోకర్స్. సంప్ర. ✆ 98497 68396.

2 లక్షలకే గుంట హైదరాబాద్ రోడ్‌కు దగ్గరలో ఇందిరానగర్ రామక్రిష్ణ కాలనీలో అమ్మబడును. కొన్ని ప్లాట్లు మాత్రమే కలవు. సంప్ర: సెల్: 98661 83737.

KNR మల్కాపూర్ రోడ్ యూనివర్శిటీ ఎదురుగా మేన్ రోడ్‌కు 2nd బిట్ W/F 20 feet road 66x66 4 గుంటల ప్లాటు అమ్మబడును. Cell: 81066 09830, 83176 89358.

KNR వాగేశ్వరి కాలేజీ మేన్ హైవే రోడ్‌కు దగ్గర 11 గుం॥ ఖాళీ స్థలం, Hyd. రోడ్ తుర్కపల్లి Opp: పెట్రోల్ బంక్ దగ్గర 6 గుం॥ ఒక్కొక్కటి గల ప్లాట్లు అమ్మబడును. Cont: 94947 82041.

కరీంనగర్ రామక్రిష్ణ కాలనీ దగ్గర దక్షిణం 60 ఫీట్ల రోడ్డు గల 212 చ॥గ॥లు (35x55) ప్లాటు అర్జంటుగా అమ్మబడును. నో బ్రోకర్స్. సంప్ర: 98497 32570.

సప్తగిరి కాలనీ ఆటోస్టాండ్ గోదాంగడ్డకి వెళ్ళే దారిలో అరగుంట స్థలం అమ్మకానికి కలదు. KNR. Cell: 95505 97252.

మంచిర్యాల జిల్లాలో 100 ఫీట్స్ రోడ్డుకు అతి సమీపంలో గీతామందిర్ ఎదురుగా దొరగారిపల్లి రోడ్డుకు East-North, East-West, West-North ప్లాట్లు అమ్మకానికి కలవు. నో బ్రోకర్స్. సెల్: 79896 66492.

సుల్తానాబాద్‌లో అల్ఫోర్స్ స్కూల్ దగ్గర, పూసాల రోడ్ పడమర 43 ఫీట్లు, దక్షిణం 31 ఫీట్ల 161 గజాల ప్లాట్ 20 ఫీట్ల రోడ్ గలది కార్నర్ బిట్ అమ్మబడును. నో బ్రోకర్స్. Contact: 80087 42683.

KNRకు అతి దగ్గరలో రామక్రిష్ణ కాలనీలో ప్రభుత్వ, ప్రై. సంస్థలకు అతి సమీపంలో మలబార్ వేపతో కూడిన వెంచర్‌లో 5, 8, 10 గుంటల ప్లాట్లు అమ్మబడును. 1 గుంటకు 1.50 వేలు. రిఫండ్ కలదు. సెల్: 95423 36611.

సిద్దిపేట జిల్లాలో మెదక్ రోడ్ ఎల్లంకి కాలేజీ దగ్గర 260 గజముల ఓపెన్ ప్లాట్ అమ్మకానికి కలదు. సం॥ 99483 27558

YTDA Layout @ Raigiri
Yadhadri on Warangal Highway 4 Line Road facing venture
With full Developments
BANK LOAN / EASY EMI Facility available
8897731126

SHOP FOR SALE

జగిత్యాలలో న్యూబస్టాండ్ దగ్గర మారుతి సూపర్‌మార్కెట్ ప్రక్కన 2 floors షటర్ అమ్మబడును. షాపు నెం: 2-5-57 (చందన సెల్ పాయింట్). ✆ 9032336520.


కరీంనగర్ టవర్ సర్కిల్ ప్రాంతంలో అన్నపూర్ణ కాంప్లెక్స్‌లో పబ్లిక్ పాయింట్ వద్ద మంచి రన్నింగ్‌లో గల ఉమెన్స్ బోటిక్ (లేడీస్ ఫ్యాషన్ టైలర్) A/C షాప్ క్లాత్, ఫర్నీచర్‌తో సహా అమ్మబడును. సెల్: 79972 62356.

LEASE/RENT

Commercial Space for Lease/ Rent at Nr. Siddarth School, Puranipet Jagityal 2600 Sft (Cellar), G+3 2850 Sft Each Newly Constructed Buldg ✆ 9440069668/ 9849619623

WANTED

ప్లాట్లు కొనబడును. హైదరాబాద్ నుండి విజయవాడ హైవేలో హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం లలో కొనబడును. నో బ్రోకర్స్. ఓన్లీ ఓనర్స్. Cell: 92471 40333.



కరీంనగర్ 6 KM దూరంలో జగిత్యాల రోడ్‌లోని కొత్తపల్లి (హ) మం॥లో 4500 Sq. Ft. ఏరియా గల బిల్డింగ్ అద్దెకు ఇవ్వబడును. (కమర్షియల్ వాటికి, గార్మెంట్స్‌కి, ఆఫీసులకు, గోడౌన్స్‌కి మొ॥) సెల్: 99895 58955.

కరీంనగర్ మాచర్ల గార్డెన్ దగ్గర శ్రీనగర్ కాలనీలోని H.No. 9-4-94/2 ఇంటి యందు 1st ఫ్లోర్‌లో 2 BHK ఫ్యామిలీ పోర్షన్ అద్దెకు ఇవ్వబడును. సెల్: 98485 26865.

COMMERCIAL

KNR అశోక్‌నగర్ శ్రీనివాస స్కూల్ ఎదురుగా మేన్ రోడ్‌కు 30x45 N/F కమర్షియల్ షెటర్ అద్దెకు ఇవ్వబడును. ఏజన్సీలు, ఆఫీసులకు, గోదాంలకు అనుకూలంగా ఉండును. సంప్ర: 92474 31231, 80192 45657.



M.S. Traders: వాడుకలో ఉన్న అన్నిరకాల వస్తువులు, హోమ్, ఆఫీస్, షాప్ ఫర్నీచర్, ఎలక్ట్రానిక్ వస్తువులు కొన/అమ్మబడును. Mubeen: కాశ్మీర్‌గడ్డ రైతుబజార్ దగ్గర, KNR. Cell: 98487 35985, 90325 42742.



ఖమ్మం, సత్యం ఇంజనీరింగ్ కంపెనీ నందు ప్లైయాష్ బ్రిక్స్ కొరకు పాన్ మిక్సర్, హైడ్రాలిక్ మిషన్స్ మరియు ఇటుకలు కొరకు సంప్ర॥ 9000064433, 9000074433

VEHICLES FOR SALE

Green Honda Offering Exchange Cars for Sale @ reasonable price, Maruti Swift VDI-2008, Ford Figo-2015 Cars available for Sale Contact: 91600 98707

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabirbanik@sugu-nafoods.co.in Ph: 76809 01127, 040-30923000



KENT
Mineral RO™
Water Purifiers Sales
94921 72739

WANTED DEALERS/AGENTS

Distributors Wanted for Patanjali Products. Respond with Valid Drug License to chak.gadde@otify.in ✆ 040-33462433/ 9294005679.

Wanted Distributors: ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353/ 9849777717.

BUSINESS OFFER

Lotusfast Pvt. Ltd. is recruiting Dist. Franchisees to deliver online E-Commerce Products. Interested candidate can contact us. www.lotusfast.store (or) 90300 03900 & Hyd. Region Z.M. Rajesh. 75695 89469.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

రిసార్ట్స్, రియల్ ఎస్టేట్ & టూరిజం ద్వారా (M/F) ఎవరైన విద్యా వయస్సుతో నిమిత్తం లేకుండా స్వల్ప పెట్టుబడితో రోజు వారి ఆదాయం సం॥ 9246016789/ 9603255581

తక్కువ పెట్టుబడితో నెలకు 3-5 కిలోల బరువును తగ్గించు (3 పూటలా తింటూనే) ప్రొడక్టును మా॥ చేయుటకు ఏరియాల వారిగా డిస్ట్రిబ్యూటర్స్ కావ॥. రిజల్ట్ లేనిచో డబ్బు వాపసు. ✆ 9618048137

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org

హైదరాబాద్‌లో తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. ✆ 94914 57236, 94918 55236.

కమీషన్ ప్రాతిపదికన DSA కొరకు ఏజెంట్లు కావలెను. పంపిణీ తర్వాత తక్షణ చెల్లింపు జరుపబడును. ✆ 93467 49346

FOR SALE

Medical Equipment for sale 1) IVF Equipment Complete, 2) 6.5 A.C. Unit, 3) 50 MA X-Ray Plant with table & all Accessories for sale. As an Where in Karimnagar. Cell: 94400 62272, 94400 77955.

Book Your 5 Lines Classified Advertisement for
B & W Rs. 285/- Only
Colour Rs. 335/- Only
GST 5% Applicable in Classifieds on any day
For further details Contact:
Karimnagar:
99590 97631
80087 09949
80087 09947



EENADU THE ఈ WAY CLASSIFIEDS

FOR SALE

KNR గణేష్‌నగర్ నందు గల హాస్టల్ మరియు హోటల్‌కి సంబంధించిన వంట సామాగ్రి అమ్మబడును. Cont: 98492 47042.

న్యూ లాంచింగ్ ఆఫర్: R.Blue Groups హైద్రాబాద్, మంచిర్యాల. తక్కువ పెట్టుబడి, తక్కువ టైంలో ఎక్కువ సంపాదన. 100% Land సెక్యూరిటీ, రిఫరల్ ఇన్‌కం, డైలీ ఇన్‌కం. సంప్రదించండి. సెల్: 83742 57080.

SOLAR PRODUCTS

సోలార్, గృహ, వాణిజ్య, వ్యవసాయ అవసరాల కొరకు Renew Energy Solution మీకు Solar Loan ప్రభుత్వ రాయితీతో అందించబడును. సెల్: 86390 19963.

BUILDING & CONSTRUCTION

బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్

జిల్లా వాసులకు శుభవార్త! మీ యొక్క స్థలంలో మీకు నచ్చిన విధంగా బిల్డింగ్ నిర్మించి ఇవ్వగలం. కేవలం స్లాబ్ ఏరియా 1150 per S.Ft. with Interior. 6 నెలల్లో Branded Materialతో నిర్మించి ఇవ్వగలం.

D.R. CONSTRUCTION
Karimnagar
Cont: 94900 71429

COMPUTER EDUCATION

New year 2018 Spl. ఆఫర్ PGDCA, టాలీ, డాటా ఎంట్రీ 3 కోర్సులు 995/-, any కోర్సు 395/-. ఈ ఆఫర్ 1st to 10th వరకు మాత్రమే. VLC కంప్యూటర్స్: 1. Opp: సివిల్ హాస్పిటల్ 2. Opp: శివానీ డిగ్రీ, PG కాలేజ్, MM తోట, KNR. Cell: 94949 91386.

MULTIMEDIA

1+1 న్యూ ఇయర్ ఆఫర్: ఏదైనా ఒక కోర్సులో (2D/3D అనిమేషన్/VFX/వెబ్ డిజైన్) ఫీజు చెల్లించి చేరండి& కోర్సుకు సంబంధించిన మిగితా టాపిక్స్/సాఫ్ట్ వేర్లు ఉచితంగా నేర్చుకోండి. # శిక్షణ తర్వాత ఉద్యోగం కల్పించబడును. ARENA అనిమేషన్, KNR. ✆ 99513 77744.

EDUCATION

RMP Doctors Training+ Certificate (Para Medical Course, Delhi) Qul: 10th Pass, Age: 18 to 55Years. ✆ 9603878980/ 8639475709

B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed. Seats. Fee: 17000/- only. ✆ 92931 33596, 95025 08484.

అందరికి ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.

ప్రైవేట్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు శుభవార్త: ప్రైవేట్ విద్యాసంస్థలో చేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రైమరి మరియు ప్రీప్రైమరి సర్టిఫికేట్స్‌ను విద్యాసంస్థలో కంపల్‌సరి చేసినారు కాబట్టి ఇట్టి సర్టిఫికేట్స్‌ను 2018 to 2019 సం॥ గాను అడ్మిషన్లు జరుగుచున్నవి. కాబట్టి ఇట్టి అడ్రస్‌లో సంప్రదించగలరు. సత్య ఒకేషనల్ ఎడ్యుకేషన్ 2nd ఫ్లోర్, NR కాంప్లెక్స్ Opp శివ టాకీస్, జ్యోతినగర్, కరీంనగర్. Cell: 98482 15050.

Open డిగ్రీ, PG, MBA మరియు One Sitting Degree, PG అడ్మిషన్లకై సంప్రదించండి. వికాస్ స్టడీ సెంటర్, మంచిర్యాల. సెల్: 99639 98005.

TUITIONS

Inter, B.Tech Tuitions. All Subjects. Full Day for Supple/ Detained. Timings: 9:30Am to 8:30Pm (Full Day) Goutham Tuitions. Mankammathota, KNR. Cell: 88011 87009, 82473 16589.

COACHING CENTRES

Sub Engineer, JLM నియామక పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు & తరగతులు తేది: 7-01-18 ఉ॥ 11 గం॥ నుండి. మీ ర్యాంకర్స్ అకాడమీ, KNR. Cell: 98667 97192, 73865 05762.

DISTANCE EDUCATION

Exams in March 10th, 10th, ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లోమా, B.Tech(All), M.Tech, MBA, M.Phill, Ph.d పూర్తి, for details. Cont:- 9959068816, 9494622053, WGL.

JOB TRAINING

Solar Power Jobs-on Job Training with Employment ITI/Diploma/B.Tech. All Streams Eligible. ✆ 99593 89401, 92462 76674.

ఉపాధి కల్పన కోసం 2 నెల ఉచిత శిక్షణ & భోజన వసతి. NSDC సర్టిఫికెట్ & 2 సం॥ సపోర్ట్. అర్హత:10th, Inter, Degree ఆపై, In HNK. 9703462365.

FINANCIAL SERVICES

FINANCIAL PLANNER

CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 8977800014, 040-40020011. www.fortune-creditservices.com

HOME NEEDS

PEST CONTROL

చెదలు, బొద్దింకలు మరియు అన్నిరకాల పెస్ట్ సర్వీస్ (వాసనరాని) కెమికల్స్ SS HICARE PEST CONTROL (I) PVT LTD (ISO Certified) ✆ 9959955554/9177567788.

INDUSTRY

MACHINERY FOR SALE

Track Chains (used) for PC 300 Tata Hitaci 330 and Tata 370 available with us in very good condition. Contact: Cell: 91546 78682.

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.

PROFESSIONAL SERVICES

శృతి పార్లర్, ట్రైనింగ్ సెంటర్: బ్యూటీ కోర్స్, మగ్గం వర్క్స్, టైలరింగ్‌లలో శిక్షణ ఇవ్వబడును. ★ మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు. సంప్ర: అమ్మాజీ స్ట్రీట్, టవర్ సర్కిల్, KNR. Cell: 85199 89525, 92908 88189.

ASTROLOGY

సాయిదుర్గ జ్యోతిష్యాలయం. ఉచితంగా జ్యోతిష్యం చెప్పబడును. ఒక్క ఫోన్ కాల్ ద్వారా పరిష్కారం చూపబడును. Cont: 8073032626

PERSONAL INTEREST COURSES

TAILORING

శ్రీ హర్షిత టైలరింగ్ & మగ్గం వర్క్స్‌లలో ట్రైనింగ్ ఇవ్వబడును. ★ మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు. సంప్ర: పార్కింగ్ ప్లేస్, అన్నపూర్ణ కాంప్లెక్స్, కరీంనగర్. సెల్: 92908 88189.

JOBS

Wanted Teachers to Teach Bio-Sci (VI-X), Eng (I-V), Eng Pre-Primary Fluency in English Must Free Transport. Cont: 95056 29580, 99496 78451.

Requires- DSBA, DPBA, LP. Age: 30-35 Yrs, Edu: Graduate, Experiance: Morethan 2 Yrs, Digital Owned Tab/ Ipad. Ph: 8328430354.

Mahesh Bank Urgent Recruitment for Officers & Branch Managers in Telangana, A.P Qly: Any Degree. YBRANT INFOTECH, M.M.Thota, KNR. Cell: 90327 91791.

Wanted Lady Teachers for E/M to teach Science and Telugu for Classes 1 to 5th & PPT Teachers, Computer Operator. Contact: 99891 15800, Near Kaman, KNR.

Urgently Req.Highly lExp Trainers & Office lStafffor Satya Technical Institute, Hyderabad 1) Welder 2) Auto CAD 3) Soft Skills 4) Front Office Manager & Tele Callers (F) 5) PR & Business Development Manager. Exp: 5-7 yrs., Salary negotiable. 82477 17684, 91770 95149.

Need M/F with Eng Fluency to Meet Schools to Promote Spoken English Program Salary: 20,000/- PM. ✆ 8919641609

Wanted Senior Marketing Persons Part Time/ Full time for a Reputed 20 Yrs Old Real Estate Company for Venture @ Raigiri, Yadhadri & 4 Line Road Facing YTDA Layout High Commissions Paid for More Details Ph: 8897731126.

Wanted Marketing Executives for Advertising Company Buzy Ads (Business Ads) Pvt. Ltd. for Telangana Districts. Salary: 14000, Target Must. Cont: 88868 13000.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌లో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం.లు, మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కం॥లో పనిచేయుటకు M/F కా॥ MM, CMM, AGM, Retd, Empy(P/F). Q:10th. అర్జెంట్‌గా కావలెను. జీ॥10K+Inc.✆ 9177374695.

KNR వినాయక మార్కెట్ లక్ష్మిప్రియ టెక్స్‌టైల్స్ హోల్‌సేల్ చీరల దుకాణంలో పని చేయుటకు అనుభవం గల సేల్స్‌మెన్స్ కావలెను. Timings: 9 AM to 9 PM. జీతం: 5000/- స్వయంగా సంప్రదించండి. Cont: 88810 88888

కావలెను: అన్ని రకాల వాచ్‌లు రిపేరు చేయుటకు మెకానిక్స్ కావలెను మరియు సేల్స్‌మెన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. కరీంనగర్ వాచ్ సెంటర్. Cont: 98496 70739.

ముసలి బామ్మలకు సేవ చేయుటకు ఆయాలు (స్త్రీలు) కావలెను. జీతం: నెలకు 10,000/- + భోజనం+ వసతి. సాయిబాబా వృద్ధాశ్రమం సికింద్రాబాద్- 09. ✆ 9505512220/ 9247593725

నర్సింగ్‌కేర్, పేషెంట్‌కేర్ కొరకు M/F హెల్త్‌కేర్ అసిస్టెంట్స్ కావలెను. ఉచిత ట్రైనింగ్ + ఫ్రీవసతి + భోజనం జీ॥ 8000-16500/- + బోనస్. ✆ 9966310431/ 7799087387

మా పుల్లెల హాస్పిటల్‌లో పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ బాయ్స్ (డిగ్రీ+ టూవీలర్), రిసెప్షనిస్ట్ (F) డిగ్రీ+ కంప్యూటర్ నాలెడ్జ్ అనుభవం గల ల్యాబ్ టెక్నీషియన్ (MLT) స్వయంగా సంప్ర: సుభాష్‌నగర్, కరీంనగర్.

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. హైదరాబాద్, కరీంనగర్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు వర్కర్స్ కావలెను. హిమబిందు సెక్యూరిటీ సర్వీసెస్ సెల్: 72880 69876.

ప్రముఖ ప్లైఉడ్, పేపర్, సిమెంట్ ఫ్యాక్టరీలకు సెక్యూరిటి గార్డ్స్, హెల్పర్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ M/F కావలెను. జీతం: రూ. 13 వేలు - 18 వేలు. రూమ్ + మీల్స్ ఫ్రీ. ✆ 91336 11487, 80968 01953.

కరీంనగర్ చుట్టు 30 కి.మీ॥ లోపు 12 ఎకరముల భూమి ఏకమొత్తంగా కాని విడిగా గాని ఎకరాకు 4 నుండి 6 లక్షల ధర కలిగిన భూమి అమ్మే యజమానులు సంప్రదించగలరు. Cell: 93936 33633.

పనివారు కావలెను. హైదరాబాద్‌లో ఉండి ఇంటి, వంట పని వృద్ధుల సేవ పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. ✆ 8019222989/ 040-48555762/ 763

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/ మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ.✆ 7032025222

SS గ్రూపులో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, B.Sc కెమిస్ట్రి & ITI ట్రేడ్స్ కావలెను. జీతం: 13,000 - 17,000 రూం + మీ. సౌకర్యం. ✆ 9553633437/ 9951037941.

KNR ప్రముఖ కొరియర్ ఆఫీస్‌లో పనిచేయుటకు డెలివరి బాయ్స్, హెల్పర్స్, బ్యాడ్జీ కల్గిన డ్రైవర్స్ కావలెను. అర్హత: ఇంటర్మీడియట్, ఆకర్షణీయమైన జీతం. Cont: 80085 59517, 80085 59522.

వెంకటాద్రి బాయ్స్ హాస్టల్ కర్రీ పాయింట్ కలెక్టర్ ఆఫీస్ రోడ్ కరీంనగర్‌లో వుండి పనిచేయుటకు వంట మనిషి, హెల్పర్, భార్యాభర్తలు కావలెను. ఉచిత భోజన, వసతి కల్పించబడును. Cell: 94922 20651.

KNR వినాయక మార్కెట్‌లో ప్రముఖ హోల్‌సేల్ బట్టల దుకాణంలో పని చేయుటకు మగ/ఆడవారు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Time: 9.30 am to 9.00 pm. Cont: 97045 59573.

కరీంనగర్‌లో LED బల్బులు మార్కెటింగ్ కొరకు మహిళా వర్కర్స్ కావలెను. పూర్తి వివరాలకు: K.K. Enterprises, Solar System, కోతిరాంపూర్, కరీంనగర్ నందు సంప్ర: సెల్: 81878 70220, 89856 59844.

KNR ప్రముఖ Himalaya కంపెనీలో పని చేయుటకు ఆఫీస్ గర్ల్/బాయ్ కావలెను. జీతం: 4500/-. Cont: 83320 00080, 96520 20752.

మా షాపులో స్కూల్ యూనిఫార్మ్ Stitching చేసేందుకు వర్కర్స్ కావలెను. Gents Only. జీతం: 8000 - 10000 వరకు ఇవ్వబడును. Rex uniforms, టవర్ సర్కిల్, KNR. Cell: 92469 14853.

ప్రముఖ గర్ల్స్ హాస్టల్‌లో పని చేయుటకు (2) ఇద్దరు ఆడ పనిమనుషులు కావలెను. తగిన జీతం ఇవ్వబడును. మరియు భోజన, రూం వసతి కలదు. కరీంనగర్. మంకమ్మతోటలో. సెల్: 94400 49463, 98498 09624.

Mepma ద్వారా పట్టణ ప్రాంత యువతీ యువకులకు ఉచిత శిక్షణ మరియు 100% Job కల్పించబడును. Sri Venkateshwara Technologies. Add: Matha Complex, Besides KDCC Bank, MM Thota, KNR. Mobile: 85010 22302, 93909 06119.

KNR భగత్‌నగర్‌లోని కిడ్జ్ గురుకుల్ డేకేర్ మరియు ప్లే స్కూల్ నందు పని చేయుటకు ఆసక్తి గల ఆయాలు అర్జంటుగా సంప్రదించగలరు. సెల్: 98487 39211, 83320 39300.

కరీంనగర్ మంకమ్మతోటలోని ల్యాబ్ నందు పని చేయుటకు లేడీ ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. సంప్ర: సెల్: 99088 80057.

TV2 తెలంగాణ ఛానెల్‌లో పనిచేయుటకు తెలంగాణ అన్ని జిల్లాల నుండి రిపోర్టర్స్, జిల్లా ఇంఛార్జ్‌లు కావలెను. Ph: 9666167292, 8500591614, 7095009705.

Wanted PRO's Teachers J/L with Experience own vechiles Attractive Salary Immediatly. Sagar Paramedical College. Cell: 9963937007.

Wanted: Satya Enterprises (Bluester) Air-Conditioner Show Room, H.No-4-2/G, Near Collector Office Dist. Jagityal లో పనిచేయుటకు Salesmens-4 NOs కావలెను. ✆: 6300056641.

Wanted Sales Executives. Those are having exp in Coconut Oils for Entire District. Ph: 7997083317 jumappansm@gmail.com

Wanted సిస్టమ్ ఆపరేటర్ with Tally 2 year Experience. Cont: 96423 76789.

Hyd కోఠిలో లేడీస్ హాస్టల్‌కై లేడీవార్డెన్, లేడీకుక్, వాచ్‌మెన్ ఫ్యామిలీ కావాలి. ఏజ్: 35 సం॥లోపు, భోజనం+ వసతి సౌకర్యం. ఆసక్తి గలవారు మాత్రమే సంప్రదించండి. ✆ 7702189110.

పద్మ శ్రీ డిజిటల్స్ నందు మిక్సింగ్ చేయుటకు ఫోటోషాప్ అనుభవం కలిగిన వర్కర్స్ కావలెను. కొత్తవారికి వర్క్ నేర్పించబడును. Cont: 99494 57220.

లోకల్ కేబుల్ TVలో పార్ట్‌టైం కలెక్షన్ చేయుటకు వర్కర్లు కావలెను. మరియు అనుభవం కల్గిన కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర: వాల్మీకినగర్, కరీంనగర్. సెల్: 98495 73678.

శ్రీ విఘ్నేశ్వర కేబుల్ TV డిష్ వర్క్ కమ్ కలెక్షన్ చేయుటకు అనుభవం కల్గిన బాయ్స్ కావలెను. సంప్ర: Cell: 90590 96826, 0878 - 2225826, KNR.

అభిలాష హాస్పిటల్‌లో పని చేయుటకు బ్యాడ్జి గల లోకల్ కారు డ్రైవర్ వెంటనే కావలెను. సంప్ర: సివిల్ హాస్పిటల్ రోడ్, కరీంనగర్. 0878 - 2231722.

KNR శ్రీ సరస్వతి శిశుమందిర్ E/M HB కాలనీ H.S. & P.S. లో Academic Incharges కావలెను. (Basically English Medium & English Fluency is must) Cell: 92478 79125, 73861 30755.

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకోండి. Ph: 9701763388

State Bank of India & Life Insurance కు అడ్వైజర్స్ కావలెను. Rtd ఉద్యోగులు, సహార LIC, Postal, Chits & Financial కంపెనీలో Marketing చేసిన వారికి ప్రాధాన్యత. Cell: 95500 47203.

MNC, రియల్‌ఎస్టేట్ కంపెనీ M/F, పార్ట్/ ఫుల్ మార్కెటింగ్, ఫీల్డ్ ఆఫీసర్స్ RA/ RO/ RM, రిటైర్డ్ ఎంప్లాయిస్ & LIC, చిట్స్ ఏజెంట్స్/ టైలర్స్/బ్యూటీషియన్స్, Sat/ Sun, వర్క్ చేయుటకు కావలెను. 8639431009, 7989037487

DRIVERS

ఉద్యోగ అవకాశాలు: హైదరాబాద్ నందు ఒక ప్రముఖ Pvt కంపెనీలో పనిచేయుటకు మంచి అనుభవం గల డ్రైవర్స్ & ఆఫీస్‌బాయ్స్ కావలెను. జీతం + ఉచిత భోజన వసతి ఇవ్వబడును. ✆ 9100666350

MEDICAL

Wanted Dental Doctors for Siddipet (7671909090) Godavarikhani (7893218299)

BEAUTICIAN

కరీంనగర్ పట్టణంలో ప్రముఖ లేడి బ్యూటిపార్లర్ నందు పనిచేయుటకు అనుభవం గల బ్యూటిషియన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం సంప్ర ✆ 89194 78437.

TOURS & TRAVELS

శ్రీశారదాంబటూర్స్ అంబర్‌పేట Hyd. 10/2 & 21/3 4 జ్యో॥ +5 ద్వా॥ మ॥ ప్రదేశ గుజ్రాత్, రాజస్థాన్ యాత్ర 5/3 21/3 కాశీ లో (9 ని॥), గయ, అయోధ్య నైమిశరణ్యం అలహాబాద్, భైద్వనాధ్ జ్యో॥, జనకపూర్, నేపాల్, ఖాఠ్మండ్ ముక్తినాథ్ యాత్ర 22/3 & 28/3 పంచారాములు అన్నవరం, భద్రాచలం యాత్ర 10/2 & 22/4 కన్యాకుమారి, రామేశ్వరం యాత్ర 25/4 & 28/4 షిర్డీయాత్ర 5/5 కర్ణాటక 5/5 & 27/5 చార్‌దామ్ యాత్ర. 28/6 అమర్‌నాథ్ యాత్ర రైౖ+ A/C బ+టీ+ టీ+భీ+వతో సంప్ర: ఏ. సంతోష్ ✆ 9666388301/ 7981134650.

1/2 & 20/2 గంగా సాగర్ + కామాఖ్యా 6/2 & 6/3 కాశి 2/3 & 30/3 రామేశ్వరం 19/2 & 10/4 పంచ ద్వారా॥ 20/2 & 6/3 దివ్యదేశ॥ 5/2 & 13/3 కేరళ+శబరి 26/4 & 10/5 చార్‌ధాం. 19/2 రాజస్థాన్. సాయిచరణ్. ✆ 93983 36779.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సిరిసిల్లలో యువకుడి ఆత్మహత్య

● మొన్న కూతురు.. నిన్న తల్లి.. నేడు కుమారుడు

● తంగళ్లపల్లిలో వరుస ఘటనలు



జయకుమార్

సిరిసిల్లపట్టణం, న్యూస్‌టుడే: కూతురు ఆత్మహత్యకు పాల్పడింది.. తల్లి రోడ్డుప్రమాదంలో మరణించింది. . కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలా ఆ కుటుంబాన్ని విధి వెక్కిరించింది. తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన ముద్రకోళ జయకుమార్(22) ఆటోడ్రైవర్‌గా పని చేస్తూ శనివారం సిరిసిల్లలో శవమై తేలాడు. ముద్రకోళ శ్రీనివాస్‌కు కూతురు, కుమారుడు ఉండగా కూతురు అనారోగ్యంతో బాధపడుతూ ఆత్మహత్య చేసుకోగా భార్య గతంలో రోడ్డు ప్రమాదంలో మరణించింది. శనివారం కుమారుడు జయకుమార్ క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ప్రతీ ఒక్కరిని కలిచివేసింది. పోలీసుల కథనం ప్రకారం.. జయకుమార్ శుక్రవారం ఇంట్లోకి 5 లీటర్ల డీజిల్‌ను తీసుకొని రాగా తండ్రి శ్రీనివాస్ దాన్ని ఎక్కడి నుంచి తీసుకొచ్చావంటూ మందలించాడు. దీంతో అతను తండ్రితో గొడవ పడి, ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. శుక్రవారం రాత్రి తండ్రికి ఫోన్ చేసి, ఇక మీకు కనిపించను చనిపోతున్నాను అని చెప్పాడు. అనంతరం శ్రీనివాస్ ఎంత వెతికినా జయకుమార్ దొరకలేదు. శనివారం సిరిసిల్లలోని ఎస్సీ కాలనీలో గుర్తు తెలియని వ్యక్తి శవమై కనిపించడంతో అతని ఆచూకీ కోసం ఆరా తీయగా తంగళ్లపల్లికి చెందిన జయకుమార్‌గా తేలింది. శ్రీనివాస్ భార్య చనిపోవడంతో మరో వివాహం చేసుకున్నాడని, పిల్లలతో తరచూ గొడవలు జరగడంతోనే ఆత్మహత్యలకు పాల్పడి ఉంటారని స్థానికులు పేర్కొన్నారు. కాగా అనారోగ్యంతో బాధపడుతూ ఆత్మహత్య చేసుకున్నాడని తండ్రి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

బాధితురాలికి బంగారు ఆభరణాల అప్పగింత

సీసీ కెమెరాల పుటేజీ ఆధారంగా స్వాధీనం

తొగర్రాయి(సుల్తానాబాద్) : బంగారు ఆభరణాలు పోగొట్టుకున్న బాధితురాలకు ఊరట లభించింది. పోలీసులు త్వరగా కేసును చేధించి ఆమెకు ఆభరణాలు అప్పజెప్పిన ఘటన శుక్రవారం రాత్రి సుల్తానాబాద్‌లో చోటుచేసుకుంది. బాధితురాలు తొగర్రాయికి చెందిన బండారి భాగ్య తెలిపిన సమాచారం మేరకు. ..ఆసుపత్రి పనిమీద ఆటోలో సుల్తానాబాద్ వచ్చింది. ఈ క్రమంలో తన పర్సులో దాచుకున్న ఐదు తులాల బంగారు ఆభరణాలను సుల్తానాబాద్ తహసీల్దార్ కార్యాలయం సమీపాన పోగొట్టుకుంది. దీంతో బాధితురాలు స్థానిక పోలీసుఠాణాలో ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన కానిస్టేబుల్ గౌరయ్య సీసీ కెమెరాల పుటేజీ ఆధారంగా స్థానిక ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ ఉద్యోగినికి దొరికినట్లు గమనించారు. ఉద్యోగినికి గౌరయ్య ఫోన్ చేయగా ఆభరణాలు దొరికింది నిజమైనని ఎవరైనా ఠాణాలో ఫిర్యాదు చేస్తే వారికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. దీంతో కానిస్టేబుల్ గౌరయ్య కరీంనగర్‌లో ఉన్న ఆమె వద్ద ఆభరణాలు సేకరించి బాధితురాలకు అప్పజెప్పారు. ఉద్యోగం పట్ల నిబద్ధతతో పనిచేసి అతి తక్కువ కాలంలో ఆభరణాలు రికవరీ చేసిన గౌరయ్యను ఏసీపీ హబీబ్‌ఖాన్, సీఐ రాములు, ఎస్సై దేవేందర్‌లు ప్రశంసించి నగదు ప్రోత్సాహకం అందించారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

ఎలిగేడు, న్యూస్‌టుడే: సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన శనిగరపు లక్ష్మీరాజం(50) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నట్లు జూలపల్లి పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ బూస రవి తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం...కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న లక్ష్మీరాజంకు భార్య, కొడుకు, పెళ్లీడుకొచ్చిన కూతురు ఉన్నారు. ఏడాది నుంచి కూతురుకు వివాహం చేయాలని ప్రయత్నాలు చేస్తున్నాడు. చేతిలో డబ్బులు లేకపోవటంతోపాటు బయట అప్పులు దొరకడంలేదు. దీంతో బిడ్డ పెళ్లి చేయలేకపోతున్నానని జీవితంపై విరక్తిచెంది శుక్రవారం రాత్రి ఇంట్లో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు చికిత్స కోసం సుల్తానాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా రాత్రి మృతి చెందాడు.

ఆటో బోల్తా : నలుగురికి స్వల్పగాయాలు

వెంకటాపూర్(ఎల్లారెడ్డిపేట), న్యూస్‌టుడే: ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ శివారులో శనివారం సాయంత్రం ఆటో బోల్తాపడిన ఘటనలో ముస్తాబాద్ మండలం ఆవునూరు, గూడెం, నామాపూర్ గ్రామానికి చెందిన నలుగురు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులు ఓ ప్రైవేటు వాహనంలో సిరిసిల్లలోని ఆసుపత్రికి వెళ్లి, చికిత్స పొందారని స్థానికులు తెలిపారు. సిరిసిల్ల నుంచి ముస్తాబాద్ మండలం నామాపూర్‌కు వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడిందని, గాయపడిన వారు చికిత్స చేయించుకొని ఇళ్లకు వెళ్లిపోయినట్లు వైద్యులు పేర్కొన్నారు.

తెలుగుపై మమకారం...

నానీలు, కవితలతో చైతన్యం!

- కథలు పుస్తకాలే స్ఫూర్తి
- మాతృభాషను ప్రోత్సహిస్తున్న శశికిరణ్మయి

జమ్మికుంట న్యూస్‌టుడే


డాక్టర్ సినారె చేతుల మీదుగా జాతీయ అవార్డు అందుకుంటూ..

మసకబారుతున్న మానవ సంబంధాలను కేవలం నాలుగు వరుసల నానీలో చెప్పారామె. బొచ్చు కుక్కలపై ఉన్న ప్రేమ కన్న తల్లిదండ్రులపై చూపడం లేదంటూ ఆవేదన వ్యక్తమైందీ ఆ నానీల్లో. ఇలా కనుమరుగుతున్న మానవీయత, స్నేహం, ప్రేమ, మహిళల పట్ల వివక్ష, జాలి-కరుణ, రైతన్నల వ్యథలు, మనస్సు చరవాణి, అమ్మ పాల విశిష్టత, ప్రశాంతత, కాలం, జిల్లా ప్రాశస్త్యంపై నానీలను కేవలం 25 నుంచి 30 అక్షరాలతో వ్యక్తీకరించారామె. తెలుగుపై ఉన్న మమకారంతో కవితలు రాయటం అలవర్చుకున్నారు. 2001లో అంతర్మథనం, 2010లో ఆగమనం, 2012లో అక్షరాల దీపాలు పలు అంశాలను ప్రతిబింబించేలా కవితా సంపుటిలు, ఆమె కలం నుంచి జాలు వారాయి. అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షకురాలిగా విధులు నిర్వహిస్తూనే కవితలు రాసి, జిల్లా నుంచి జాతీయస్థాయిలో పలు అవార్డులు అందుకున్నారు. ప్రపంచ తెలుగు మహాసభల్లోనూ మహిళా కవి సమ్మేళనంలో తెలుగు భాష-యాస, సంస్కృతిపై కవితా గేయాలు ఆలపించారు. జమ్మికుంట మండల అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షకురాలిగా విధులు నిర్వహిస్తున్న శశికిరణ్మయి, తెలుగు మహాసభల్లో పాల్గొన్నాక తను సంతకాన్ని తెలుగులోనే చేస్తూ, ఐసీడీఎస్ అధికారిణి సైతం తెలుగులోనే సంతకం చేసేలా అలవాటు చేయటం విశేషం. తనకు పరిచయమున్న వారితోనూ మాతృభాషలోనే సంతకాలు చేయిస్తూ, స్ఫూర్తిగా నిలుస్తున్నారు. తక్కువ నిడివి, తెలుగు అక్షరాల నానీలు, కవితలతో పాటు తెలుగుభాషను తోటి వారు రాయించటం, సంతకాలు చేయిస్తూ అవార్డును సొంతం చేసుకున్నారు.

> పిల్లలు హాస్టల్‌లో
> వృద్ధులు ఆశ్రమాల్లో
> బొచ్చు కుక్కలు ఇంట్లో
> కలికాలం..
> జాలి కరుణ
> కవలలు
> గుండె లోతుల్లోంచి
> ఉబికి వచ్చే ఊటలు


తెలుగు మహాసభలో మహిళా కవి సమ్మేళనంలో శశికిరణ్మయి కవిత ఆలాపన

ప్రముఖుల చేతుల మీదుగా అవార్డులు

- 1992లో అప్పటి జిల్లా పాలనాధికారి భన్వర్‌లాల్ చేతుల మీదుగా అక్షర ఉజ్వల అవార్డు
- స్వశక్తి సంఘాల ఏర్పాటులో జగిత్యాలలో ప్రశంసా ప్రతం
- 1999లో ఉద్యోగ భారతిలో ఉత్తమ కవిత అవార్డు
- శాతవాహన కళోత్సవంలో కరీంనగర్ కల్లోలిత కవితకు 2002లో జిల్లా పాలనాధికారి సుమితా దావ్రా చేతుల మీదుగా అవార్డు

30 అక్షరాలతో నానీలు ప్రత్యేకత...

కేవలం ముప్పై అక్షరాలతో నానీల రచనలు చేస్తూ, తన కంటూ ప్రత్యేకత చాటుకుని పలు కవితలను రాశారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొని, కవయిత్రుల కవి సమ్మేళనంలో పాల్గొని కవితాగానం చేయడం విశేషం. ఇప్పటికే మూడు నానీలు, రెండు కవితా సంపుటిలు ప్రచురితమయ్యాయి. ధర్మారం మండలం పత్తిపాకకు చెందిన కోరుకంటి శశికిరణ్మయి ఇప్పటి వరకు 20కిపైగా జిల్లా నుంచి జాతీయస్థాయి వరకు పలు అవార్డులను సాధించారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన ఆమె బీఏ పూర్తి చేశారు. శశికిరణ్మయి తాతయ్య పోస్టుమెన్‌గా పనిచేసేవారు. ఇంటికి చందమామ, బాలమిత్రల కథల పుస్తకాలు తెస్తుండేవారు. నానీలు, కవితలు రాసేందుకు నాడు చదివినవే స్ఫూర్తిగా నిలిచాయని వెల్లడించారు. 1992లో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, అంగన్‌వాడీ కార్యకర్తగా జగిత్యాల ప్రాజెక్టు పరిధిలో పనిచేశారు. 2006లో వృత్తి విద్యాపరంగా ఉన్నతికి పరీక్ష రాసి, పర్యవేక్షకురాలిగా ఎంపికయ్యారు. ఆదిలాబాద్ జిల్లా నిర్మల్, ఖానాపూర్, మెట్‌పల్లి, బెజ్జంకిలో విధులు నిర్వహించగా, ప్రస్తుతం జమ్మికుంట అంగన్‌వాడీ కేంద్రాల పరవేక్షకురాలు, ఇల్లందకుంట మండల ఇన్‌ఛార్జిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

ప్రోత్సాహంతో రచనలు..!

తాను రచనలు చేసేందుకు భర్త భాస్కర్‌రావు, ప్రముఖ కవి దాస్యం సేనాధిపతి ఎంతో ప్రోత్సహించారని కవయిత్రి శశికిరణ్మయి తెలిపారు. గానకోకిల కళానికేతన్ అధ్యక్షుడు ఎలిగేటి రాజేంద్రప్రసాద్ ఆయన మిత్ర బృందం పలు రకాలుగా సహకరించారని పేర్కొన్నారు. నానీలతో విభిన్న రకాల ఆలోచనలు, స్ఫూర్తినిచ్చేలా కవితలు, మారుతున్న కాలానికనుగుణంగా రచనలు చేశానని ఆమె వెల్లడించారు.

2001లో కాళోజీ శత జయంతి వేడుకలో అవార్డు

- 2002లో గాన కోకిల కళాస్రవంతి ఆధ్వర్యంలో ఉత్తమ రచయిత్రిగా అవార్డు
- 2003లో జగిత్యాలలో గాన కోకిల సంస్థ నుంచి సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా అవార్డు. ● 2007లో రోజా క్రియేషన్స్ ఇంద్రధనస్సు వారిచే ఉత్తమ కవయిత్రిగా సినీనటుడు రంగనాథ్ చేతుల మీదుగా అవార్డు ● 2013లో ఉగాది కవితగానం సందర్భంగా ఎమ్మెల్సీ నారదాసు చేతుల మీదుగా అవార్డు పురస్కారం. ● 2016లో కిరణ్ సాంస్కృతిక సమాఖ్య హైదరాబాద్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో 'నమ్మకం సాక్షిగా' కవితకు జాతీయస్థాయి అవార్డును ప్రముఖ కవి సి.నారాయణరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.

తెలుగులోనే సంతకం చేస్తే బాగుంటుంది: శశికిరణ్మయి

తెలుగుపై మమకారం.. చిన్ననాడు చదివిన చందమామ, బాలమిత్ర, బొమ్మరిల్లు లాంటి కథల పుస్తకాలు రచనలకు నాంది పలికాయి. చిన్నప్పటి నుంచే పలు పుస్తకాలను చదవడం అలవర్చుకున్నా. సామాజిక సేవ చేయాలనే తపన ఉండేది. అంగన్‌వాడీ కార్యకర్తగా ఎంపికై, తర్వాత పర్యవేక్షకురాలిగా విధులు నిర్వహిస్తున్నా. వృత్తిపరంగా సామాజిక సేవ చేసే అవకాశం లభించింది. నానీలు మారుతున్న కాలంలో మానవ విలువలు, స్థితిగతులను వివరించా. ఇక పలు రకాల కవితలు సృజనను పెంచటంతో పాటు విభిన్న తత్వాలను స్ఫురింపజేస్తాయి. ఇటీవలే జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలో పాల్గొని కవితాగానం చేయటం, ప్రభుత్వం ఇచ్చిన రూ.3వేల పారితోషికం, చేసిన సన్మానం మరువలేను. ఆ సభల స్ఫూర్తితో రాయటం, సంతకం చేయటం తెలుగులోనే చేస్తున్నా. హుజూరాబాద్ ఐసీడీఎస్ అధికారి శారదతో తెలుగులోనే సంతకం చేయిస్తున్నా. ప్రతి ఒక్కరు తెలుగులో సంతకం చేస్తే బాగుంటుంది.

అన్నదాతకు 'ఈ-సాయం'!


వరి సాగును పరిశీలిస్తున్న ఏఈవో

- రాష్ట్రంలోనే జిల్లాలో తొలి ప్రాజెక్టు
- వ్యవసాయశాఖ, కేవీకేల సమన్వయంతో ఏర్పాటు
- విస్తృత ప్రచారం చేస్తున్న ఏఈవోలు

పంటల సాగులో ఆధునిక పద్ధతులు పాటిస్తే మంచి లాభాలను గడించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఇందులో భాగంగా రైతులు మంచి దిగుబడులను సాధించాలనే ఉద్దేశంతో వ్యవసాయ విస్తరణాధికారులను నేరుగా క్షేత్ర ప్రదర్శనలు చేసేలా ఒక ప్రాజెక్టును రూపొందించారు. జిల్లా పాలనాధికారి పర్యవేక్షణలో వ్యవసాయశాఖ, కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయంగా దీన్ని నిర్వహిస్తున్నారు. దీనికి 'ఈ-సాయం' అని నామకరణం చేశారు. క్షేత్రస్థాయిలో వివిధ ప్రాంతాలలో పంటలకు ఆశించిన వివిధ రకాల పురుగులు, తెగుళ్ల నివారణకు వెంటనే మార్గాలను చూపే విధంగా దీన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. 'ఈ-సాయం' ప్రాజెక్టుపై కథనం.

హుజూరాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే

వ్యవసాయ శాఖ, కేవీకే శాస్త్రవేత్తలు 'ఈ-సాయం' ప్రాజెక్టును సమర్థవంతంగా నిర్వహించేందుకు వ్యవసాయ విస్తరణాధికారులను బాధ్యులుగా చేశారు. ముందుగా వీరికి ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. వీరందరితో కలిపి ఒక వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. జిల్లాలో అన్ని మండలాలలో కలిపి 61 మంది వ్యవసాయ విస్తరణాధికారులు విధులను నిర్వర్తిస్తున్నారు. ప్రతి ఏఈవో పరిధి ఒక రెవెన్యూ గ్రామాన్ని ఎంచుకుంటున్నారు. ఆ గ్రామంలో విస్తరణాధికారి ఈ ప్రాజెక్టుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశాన్ని వారికి వివరిస్తూ వారితో మమేకమవుతున్నారు. రైతు చెంతకే పంటల సాగుకు సంబంధించి విలువైన సమాచారాన్ని చేరవేస్తున్నారు. రబీ సీజన్ ప్రారంభం కావటంతో 'ఈ-సాయం' ప్రాజెక్టును చురుకుగా ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రతిరోజూ తప్పనిసరిగా ప్రతి విస్తరణాధికారి క్షేత్రస్థాయి సందర్శన వివరాలు, వాటి చిత్రాలను 'ఈ-సాయం' వాట్సాప్ గ్రూపులో చేరవేస్తున్నారు. ఎప్పటికప్పుడు వ్యవసాయశాఖ అధికారులు, కేవీకే శాస్త్రవేత్తలు వీటిని పర్యవేక్షిస్తున్నారు. రైతులకు మరింత సేవలను అందించేందుకు గాను జమ్మికుంట కేవీకేలో 18004253377 అనే ఒక ఉచిత టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా దీన్ని విజయవంతం చేసేందుకు సమష్టిగా కృషి చేస్తున్నారు.


డ్రమ్‌సీడర్‌తో వరి సాగు చేయిస్తున్న అధికారులు

తక్షణమే సమాచారం

రబీ సీజన్ ప్రారంభం కావటంతో వ్యవసాయ విస్తరణాధికారులు ఎంచుకున్న గ్రామాల బాట పట్టారు. ఆయా గ్రామాలలో తిరుగుతున్నారు. రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు తెలుసుకుంటున్నారు. వారితో ప్రతినిత్యం మాట్లాడుతున్నారు. అలాగే పంటలను స్వయంగా పరిశీలిస్తున్నారు. పంటల సాగు మొదలుకొని పంట దిగుబడి వచ్చేంత వరకు వీటిని పర్యవేక్షించనున్నారు. ప్రాంతాల వారీగా వాతావరణ పరిస్థితులను బట్టి పంటలను ఆశించే పురుగులు, తెగుళ్లు, సమస్యలను గుర్తించి వాటికి సంబంధించిన చిత్రాలను చరవాణిలో ఏర్పాటు చేసిన 'ఈ-సాయం' వాట్సాప్ బృందంలో సదరు విస్తరణాధికారి చేరవేస్తున్నారు. ఆ చిత్రాలను పరిశీలించిన వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు వెంటనే వాటి నివారణ చర్యలను సైతం అదే వాట్సాప్ గ్రూప్‌లో వివరిస్తున్నారు. తక్షణమే సమాచారం సదరు విస్తరణాధికారికి చేరటంతో రైతులకు వివరిస్తున్నారు. దీనివల్ల పంటలకు ఆశించే చీడపీడల ఉద్ధృతి పెరగకుండా ఉంటుంది. నివారణ చర్యలు పాటించాక, పంటల పరిస్థితులను తిరిగి పరిశీలిస్తున్నారు.

సత్వరమే సలహాలు అందుతాయి
కె.దామోదర్‌రెడ్డి, ఏడీఏ, హుజూరాబాద్



పంటల సాగులో ఆశించే పురుగులపై 'ఈ-సాయం'తో సత్వరమే సలహాలు అందుతాయి. సమయానుకూలంగా సస్యరక్షణ చర్యలు రైతులకు చేరుతాయి. దీంతో పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి. రైతు నికర ఆదాయం పెరుగుతుంది. రైతులతో ప్రతినిత్యం విస్తరణాధికారులు, శాస్త్రవేత్తలు మాట్లాడుతుంటారు. క్షేత్ర సందర్శనలు చేస్తుంటారు. చక్కటి దిగుబడులు సాధించే అవకాశం ఉంటుంది.

క్షేత్రస్థాయిలో తిరుగుతున్నాం
పొద్దుటూరి సతీష్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి



మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామాన్ని ఎంచుకున్నాం. ఈ ప్రాజెక్టు విషయమై గ్రామ ప్రధాన కూడళ్ల వద్ద రైతులను కలిసి వివరించాం. దీనిపై మంచి అవగాహన కల్పించాం. గోడ పత్రికలతో ప్రతిరైతుకు సమాచారం అందేలా చేశాం. ప్రతిరోజూ గ్రామాన్ని సందర్శిస్తున్నాం. డ్రమ్‌సీడర్ పద్ధతిలో వరి సాగును ఆరంభించేలా చేస్తున్నాం. సమయాను ప్రకారంగా సాగుకు సంబంధించి సలహాలు అందిస్తున్నాం.

సమస్యలు తెలుస్తాయి
డాక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, కేవీకే, సీనియర్ శాస్త్రవేత్త



ఈ ప్రాజెక్టుతో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో వాతావరణ పరిస్థితులను బట్టి పంటలను ఆశించే సమస్యలు వెంటనే తెలుస్తాయి. గుర్తించిన ఆ సమస్యలు జిల్లాలో ఎక్కడెక్కడ, ఎలాంటి వాతావరణ పరిస్థితులలో ఉన్నాయనే వివరాలు కచ్చితంగా గుర్తించవచ్చు. దీంతో ఇతర ప్రాంతాలను కూడా అప్రమత్తం చేసే అవకాశం ఉంటుంది. వీటి నివారణోపాయాలు కూడ క్షణాల్లోనే నేరుగా రైతుకే చేరవేసేందుకు అవకాశం ఉంటుంది.

మంచి కార్యక్రమం
రావుల భాస్కర్‌రెడ్డి, రైతు



వ్యవసాయశాఖ, కేవీకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఈ-సాయం' ప్రాజెక్టు చక్కటి కార్యక్రమం. వ్యవసాయశాఖలో అధికారుల కొరతతో గతంలో పంటలకు ఆశించే చీడపీడల నివారణ చర్యల కోసం వ్యవసాయాధికారుల కార్యాలయాలకు వెళ్లేవాళ్లం. కానీ ఇప్పుడు నేరుగా అధికారులే గ్రామాలలో విస్తృతంగా తిరుగుతున్నారు. సాగు సమాచారాన్ని అందిస్తున్నారు. చాలా సంతోషంగా ఉంది.

సమాజ హితం... సేవా దృక్పథం

సామాజిక సేవలో నిరంతర కృషి ● యువతకు ఆదర్శంగా నిలుస్తున్న బాలు

వేములవాడ గ్రామీణం, న్యూస్‌టుడే

సేవ దృక్పథంతో నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. కబడ్డీ క్రీడలో జాతీయస్థాయిలో పాల్గొని అనేక మంది ప్రముఖులచే అవార్డులు, బహుమతులు అందుకున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతో ఎప్పుడు ప్రజల నోట్లో నాలుకై గ్రామీణ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయనే వేములవాడ మండలంలోని నూకల మర్రి గ్రామానికి చెందిన సోమినేని బాలు. ఆయనపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

నూకలమర్రి గ్రామానికి చెందిన బాలు సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషిస్తూ యువతకు ఆదర్శ ప్రాయుడిగా నిలుస్తున్నారు. గత ఇరవై ఏళ్లుగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించి యువతలో, అధికారుల్లో సామాజిక సేవా కార్యకర్తగా మంచి గుర్తింపు పొందారు. గ్రామాల్లో శ్రమదాన కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, యువజన కార్యక్రమాల వంటి నిర్వహణతో పాటు జిల్లా స్థాయిలో యువతకు అవగాహన సదస్సులు, క్రీడా శిబిరాలు, ఉచిత వైద్యశిబిరాలు, ఎయిడ్స్ నివారణ, కుటుంబ నియంత్రణ, స్వచ్ఛభారత్ వంటి అనేక సామాజిక కార్యక్రమాలపై యువతకు అవగాహన కల్పించడంలో బాలు చూపిన చొరవ ఎందరికో స్ఫూర్తిగా నింపాయి. క్రీడాకారులకు, క్రీడల అభివృద్ధికి ఆయన చేసిన కృషి అనేక మంది యువకులు జాతీయ స్థాయిలో ప్రతిభను చాటేందుకు దోహదం చేశాయి. సేవా కార్యక్రమాలతో జిల్లా స్థాయిలో అనేక ప్రశంసలు, అవార్డులు సొంతం చేసుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో తమిళనాడులోని పెరంబదూర్, మహారాష్ట్రలోని లాతూర్, బెంగళూర్, హైదరాబాద్, వరంగల్‌లో జరిగిన జాతీయ సమైక్యతా శిబిరాల్లో పాల్గొని పలువురి ప్రశంసలు, అవార్డులు అందుకున్నారు. జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడిగా ఉండి గ్రామీణ ప్రాంతాల్లోని పలు సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంలో బాలు ఎప్పుడూ ముందుంటున్నారు.


స్మితాసబర్వాల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న బాలు (దాచిన చిత్రం)


శిబిరంలో రక్తదానం చేస్తున్న బాలు (దాచిన చిత్రం)

జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డులు

సామాజిక సేవా కార్యక్రమాల్లో సోమినేని బాలు చూపిస్తున్న చొరవకు, ప్రశంసలతో పాటు ఉమ్మడి జిల్లా స్థాయిలో ఉత్తమ సామాజిక సేవా అవార్డులను అందుకున్నారు. 1993లో ఉత్తమ యువజన అవార్డును, నగదు బహుమతిని అందుకున్నారు. 2012లో వేమువాడ మండల స్థాయి ఉగాది పురస్కారం అందుకున్నారు. 2010 సంవత్సరంలో జిల్లా స్థాయి ఉత్తమ సామాజిక సేవా అవార్డును అప్పటి రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అందుకున్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో బాలు చూపిన చొరవకు 2013లో అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ స్మితాసబర్వాల్ చేతుల మీదుగా ఉత్తమ మోటివేటర్‌గా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేస్తూ ప్రాణదాతగా ప్రశంసలు అందుకున్నారు. 'బి' పాజిటివ్ ఉన్న బాలు గత 25 ఏళ్ల నుంచి దాదాపు 52 సార్లు రక్తదానం చేసి ఎందరికో ప్రాణదాత అయ్యారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అవసరమైన రక్తదానం చేసేందుకు యువతను ప్రోత్సహిస్తూ బాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

అంకురం... నూతన ఆవిష్కరణం

కొత్త ఆలోచనల వెల్లడి ● సాంకేతిక విద్యార్థుల భిన్న పథం

కరీంనగర్ (గణేశ్‌నగర్), న్యూస్‌టుడే


అంకుర ఆలోచనలు వివరిస్తున్న విద్యార్థులు

సాంకేతిక పరిజ్ఞానం వరకు సరే. అంతటితో సరి పెట్టుకుంటే ప్రయోజనం అతి తక్కువ. బీటెక్ విద్యార్థుల సంఖ్య అధికం. ప్రాంగణ నియామకాల్లో విజయం సాధించేది తక్కువ. ఉద్యోగంతో సరి పెట్టుకోకుండా.. స్టార్టప్ స్థాపనతో ఉన్నతంగా ఎదగాలి. సాంకేతిక విద్యార్థుల్లో సాంకేతిక ఆలోచనలు ఉన్నప్పటికీ వాటిలో సృజన లోపిస్తోంది. సృజనతో పాటు ఒక వ్యాపార దృక్పథ ఆలోచన ఉంటే భవిత ఉజ్వలం. విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడ స్టార్టప్ స్థాపనతో భారత్ మరింత ఆర్థిక ప్రగతి సాధిస్తుంది. అందుకు కావాల్సిన ప్రోత్సాహం అవసరం. అంటే పాఠ్యాంశాలకు పరిమితం కాకుండా నూతన ఆవిష్కరణల దిశగా విద్యార్థులను సమయాత్తం చేయాలి. అందుకు విద్యార్థుల మేధస్సును పరీక్షించాల్సి ఉంటుంది. అప్పుడే కొత్త అంశాలు వెలుగులోకి రావడమే కాకుండా అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాల స్టార్టప్‌లపై కార్యశాలను నిర్వహించింది. ఇందులో భాగంగా సాంకేతిక విద్యార్థులు 15 మంది ఒక బృందంగా ఏర్పడి అనేక అంశాలను వెల్లడించి బహుమతులు పొందారు. అందులో ప్రధానమైనవి.

అంకురానికి మూడు ఆశయాలు

స్టార్టప్ (అంకురం) దిశగా ఆలోచిస్తే సరి పోదు. అందుకు మూడు లక్ష్యాలు అవసరం. ఒకటి భిన్నమైన ఆలోచన. రెండవది స్పష్టత. మూడో విషయం అంకురం స్థాపన ఉద్దేశం సమాజంలోని సమస్యలకు పరిష్కారం చూపేది కావాలి. అప్పుడు అది విజయం సాధిస్తుంది. ఇంజనీరింగ్ విద్యార్థుల్లో దాగి ఉన్న ఆలోచనలు ఆవిష్కరించేందుకు సరైన వేదిక, మార్గదర్శనం ఇవ్వాల్సి ఉంది. జిల్లాలోని విద్యార్థులను సరైన దిశగా నడిపిస్తే కనీసం అయిదు స్టార్టప్‌లు ఏర్పడతాయి. విద్యార్థులు స్టార్టప్ విషయంలో వెనకడుగు వేసేందుకు నిధులే ప్రధాన సమస్య. నిధులు సమకూర్చేందుకు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చే సంస్థలు ఉన్నాయి. వారి ముందుకు స్టార్టప్ ఆలోచనలు తీసుకెళ్లాలి. లేదంటే బ్యాంకర్ల సహాయం తీసుకునే అవకాశం ఉంది. స్టార్టప్ కార్యశాలతో ప్రపంచంలోని అన్ని కేస్ స్టడీస్ విద్యార్థుల ముందుకు తీసుకురావడంతో వారిలో ఆలోచన ధోరణి మారుతుంది.

ఆపదలోని స్త్రీలకు రక్షణగా గాడ్జెట్
విశ్వజ్యోతి, శ్రావణ్, శ్రీధర్, సుమశ్రీ, సుప్రియ మిత్ర బృందం ట్రిపుల్ ఈ



బాలికలు, స్త్రీలపై అరాచకాల నియంత్రించాలని భావించాం. మా లక్ష్యానికి పెట్టుకున్న పేరు 'ఆపరేషన్ వల్చర్'. ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరి వద్ద ఎలక్ట్రానిక్ పరికరం ఏదో ఒకటి ఉంటుంది. ఆపరేషన్ వల్చర్ గాడ్జెట్‌లో ఒక చిప్ అమర్చి ఉంటుంది. అపాయం ఉన్న స్త్రీ గొంతును గుర్తించేలా ప్రోగ్రామింగ్ ఉంటుంది. ఇందులో వాయిస్ డిటెక్టర్ సెన్సార్, రిసీవర్, పోర్టబుల్ చిప్, రీఛార్జబుల్ మినీ బ్యాటరీ, జీపీఎస్ అనుసంధానంతో ప్రోగ్రామింగ్ ఉంటుంది. ఆపదలో ఉన్న మహిళ సమాచారం సమీపంలోని పోలీస్ స్టేషన్, అనుసంధానం చేసిన స్మార్ట్ ఫోనుకు సందేశం చేరవేస్తుంది. గడియారం, స్మార్ట్‌ఫోన్, లాకెట్, బ్రాస్‌లైట్‌లో అమర్చుకునేందుకు ఈ గాడ్జెట్ ఉపయోగపడుతుంది. ఇది ధరించిన స్త్రీలు అరిస్తే చాలు సెన్సార్ గుర్తించి శాటిలైట్‌కు సమీపంగా ఉన్న పోలీసు స్టేషన్‌కు తెలియజేస్తుంది. జీపీఎస్ ఆధారంగా ఆపదలో స్త్రీలున్న ప్రాంతాన్ని గుర్తించే అవకాశం ఉంది.

పెట్రోల్ బంకులో నగదు రహితం
కె.లక్ష్మీనారాయణ, వికాస్, సుష్మ, నవ్య, ప్రియాంక, వినయ్ మిత్ర బృందం



పెట్రోలు బంకులో నగదు రహిత లావాదేవీలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది . అయితే బయోమెట్రిక్ విధానంతో సులభంగా పని పూర్తి చేసుకోవచ్చు. చిల్లర సమస్య, డెబిట్, క్రెడిట్ కార్డు అవసరం లేకుండా కేవలం వేలి ముద్రతోనే లావాదేవీ పూర్తి చేసుకోవచ్చు. అంతే కాదు ఎంత ఇంధనం అవసరమో అక్కడి యంత్ర ముందు నిలబడి చెబితే చాలు ఆ మేరకు ఇంధనం వాహనంలోకి వస్తుంది. మన ఖాతా నుంచి డబ్బులు తీసుకుంటుంది. బంకు నిర్వాహకులకు ఇంధనం అమ్మకం, కొనుగోళ్ల వివరాలు ఎప్పటికప్పుడు తమకు చేరుతాయి. పారదర్శకత ఉంటుంది. బంకులోని స్కానర్‌కు వినియోగదారుడు వేలి ముద్ర వేస్తాడు. అక్కడ ఖాతా గల బ్యాంకు వివరాలు కనిపిస్తాయి. అందులో ఒక ఖాతా నుంచి బిల్లు చెల్లించుకునే విధంగా ఆప్షన్ ఇస్తే చాలు. మరొక సులభమైన పద్ధతి ఏమిటంటే వాయిస్ రికార్డుతో నిరక్షరాస్యులూ సేవలను వినియోగించుకోవచ్చు.

అక్షరాలు చెరిపేస్తూ కాగితంపై ముద్రణ
రవితేజ, హారిక, శిరీష, కృష్ణవేణి, మమత, మనోజ్ మిత్ర బృందం



దేశంలో కాగిత వినియోగం పెరిగింది. పుస్తక ముద్రణకు కాగితం విపరీతంగా వినియోగించడంతో చెట్ల నరికి వేత తప్పడం లేదు. ఇదే విధానం కొనసాగితే భవిష్యత్ అనేక అనర్థాలకు దారి తీస్తుంది. అందుకే మేము ఎరేజేబుల్ ప్రింట్‌తో సమాజానికి మేలు జరిగే ఆలోచనతో ముందుకొచ్చాం. సోడియం అసిటేట్ రసాయనాన్ని పొటాషియం పర్మాంగనేట్‌తో చర్య జరపాలి. దీన్ని మరొక సారి సోడియం బైసల్ఫేట్‌తో చర్య జరపాలి. చివరకు వచ్చిన ద్రావణాన్ని కాట్రిడ్జ్‌లో నింపాలి. వినియోగించిన కాగితం ప్రింటర్‌లో ఉంచాక కాట్రిడ్జ్‌లో ఉన్న రసాయనం కాగితంపై ఉన్న అక్షరాలను తొలగిస్తుంది. అప్పుడు ఆ కాగితాన్ని తిరిగి ముద్రణకు వినియోగించవచ్చు. కాగితం వినియోగం తగ్గడం వలన వృక్షాలను నరకాల్సిన అవసరం తగ్గుతుంది. అంతే కాదు కాగితం ఖర్చు తగ్గుతుంది. విలువైన కాగితాన్ని సులభ పద్ధతిలో పొందడమే కాకుండా తక్కువ ధరలకు లభిస్తుంది.

ఆశయానికి ఒక మార్గం
చంద్రప్రకాశ్ ప్రకాశ్ రెడ్డి, సంతోష్ కుమార్, అఖిల, శరణ్య రెడ్డి, ధనశ్రీ మిత్ర బృందం



సబ్ లోగ్ ఏక్ సాథ్ అనేది మా ఉద్దేశం. అంటే ఒకే ఆలోచన గల వారిని కలపడమే మా వెబ్‌సైటు ఆశయం. ఇది సమాజంలో చిరు వ్యాపారుల నుంచి వ్యాపార దిగ్గజాలకు ఉపయోగం. ఒక వ్యక్తి ఆలోచనకు కార్యరూపం ఇవ్వాలంటే ఆర్థిక వనరులు అవరోధంగా మారుతాయి. కొందరికి పెట్టుబడి స్తోమత ఉంటుంది దాన్ని ఎలా వినియోగించాలో తెలియదు. ఇలాంటి వ్యక్తులను కలపడమే మా వెబ్‌సైటు లక్ష్యం. ఆలోచనకు పెట్టుబడి ఏకమైతే ఒక వ్యాపారం ఆవిర్భవిస్తుంది. అందుకు ఒక విధానం అవసరమని భావించి మౌఖ.ఇన్ అనే వెబ్‌సైటు రూపొందించాం. లాగిన్ అయి పేరు, వివరాలను నమోదు చేయాలి. ఆసక్తి గల రంగం, పెట్టుబడి, నూతన ఆవిష్కరణలు వంటి అంశాలను పేర్కొనాలి. ఇదే ఆలోచన గల వారుంటే వారిద్దరు కలుసుకునేందుకు వెబ్‌సైటు వేదిక అవుతుంది. సామర్థ్యం, ఆలోచన, పెట్టుబడి అనేవి ఏ ఒక్కరి వద్ద ఉండవు. ఇవి వేర్వేరు వ్యక్తుల్లో ఉంటాయి. వారందరూ కలిసే అద్భుతం ఆవిష్కృతం అయ్యే అవకాశం ఉంది. విజయానికి ఏక్ మౌఖా ఒక అడుగు.

వివరాలు తెలుసుకునే... ఇళ్లు అద్దెకు

- ఇంటి యజమానులూ అప్రమత్తం..
- పూర్తి వివరాలు, ఆధార్ జిరాక్స్ తప్పనిసరి.
- కరీంనగర్ పోలీస్ కమిషనర్ వి.బి కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే: ఇళ్లను అద్దెకు ఇస్తున్న యజమానులు అప్రమత్తంగా ఉండి అసాంఘిక, అక్ర కార్యకలాపాల నియంత్రణకు సహకరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వి.బి కమలాసన్ రెడ్డి అన్నారు. కిరాయి దారుల పూర్తి వివరాలను తెలుసుకునేందుకు పోలీసులు సహకరిస్తారని సంబంధిత దరఖాస్తులు కమిషనరేట్ వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్‌లలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. శనివారం కరీంనగర్‌లోని పోలీసు కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఉదయం 5.00 గంటల నుంచి 8 గంటల వరకు ప్రతి అనుమానిత, ఇళ్లలో సోదాలు నిర్వహించారు.. అనంతరం కాలనీ ప్రజలతో సీపీ మాట్లాడుతూ... పూర్తి వివరాలు తెలుసుకోకుండా ఇళ్లను అద్దెకు ఇవ్వవద్దని సూచించారు. కరీంనగర్‌లోనే ఓ ఇంట్లో కిరాయికి ఉండి ఉగ్రవాదులు చొప్పదండిలో బ్యాంకు దోపిడీకి పాల్పడ్డారని చెప్పారు. నగరంలోని పలు ప్రాంతాల్లో వ్యభిచారం కొనసాగుతున్న సంఘటనలు వెలుగుచూస్తున్నాయని చెప్పారు. కమిషనరేట్‌లోని ప్రజలు సురక్షితంగా ఉండేందుకు పోలీసులు తీసుకుంటున్న చర్యలకు సహకరించాలని సూచించారు. నిఘా నేత్రాలతో కమిషనరేట్ ఉండేందుకు పోలీసు శాఖ కృషి చేస్తుందన్నారు. కరీంనగర్‌లో 10 వేలు, కమిషనరేట్ వ్యాప్తంగా 50 వేల సీసీ కెమెరాల లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. సీసీ కెమెరాలతో కరీంనగర్‌లో 32 నేరాలను ఛేదించామని చెప్పారు. డ్రోన్ కెమెరాల వినియోగంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ధ్రువపత్రాలు లేని 35 ద్విచక్రవాహనాలు, రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు.

28సీసీ కెమెరాల ఏర్పాటు

నేనుసైతం కార్యక్రమంలో భాగంగా కరీంనగర్‌లోని విద్యానగర్, శ్రీరాంనగర్ కాలనీల్లో 28 సీసీ కెమెరాల ఏర్పాటుతోపాటు సీసీ కెమెరాల కోసం రూ.55వేల విరాళాలను కాలనీవాసులు ప్రకటించారు... సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కాలనీవాసులు శ్రీకాంత్, మదన్ మోహన్, కనుకయ్య, గోవిందరావు, సత్యనారాయణ, శంకర్‌రెడ్డి, రాంరెడ్డి, డాక్టర్ రాంరెడ్డి, శ్రీనివాస్, ధర్మారెడ్డి, ప్రభాకర్, శివప్రసాద్‌లను సీపీ అభినందించారు. 10 రోజుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ ఏసీపీ పి.వెంకటరమణ, ఇన్‌స్పెక్టర తుల శ్రీనివాస్‌రావు, మహేష్‌గౌడ్, విజయ్‌కుమార్, బి.రవి, ఆర్ఐ మల్లేశంలతోపాటు 200 మంది పోలీసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీ కమలాసన్‌రెడ్డి


మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు తదితరులు

హుజూరాబాద్‌లో స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాలీ

హుజూరాబాద్ పట్టణం: హుజూరాబాద్ పట్టణంలో శనివారం స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాలీని నిర్వహించారు. నగర పంచాయతీ ఛైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నగర పంచాయతీ కార్యాలయ ఆవరణ నుంచి భారీగా విద్యార్థులతో పట్టణ ప్రధాన వీధుల గుండా స్వచ్ఛత కోసం ర్యాలీని తీశారు. అంబేడ్కర్ కూడలి వద్దకు చేరుకుని స్వచ్ఛ సర్వేక్షన్ కోసం ప్రతిజ్ఞ చేశారు. చిన్నారులు పారిశుద్ధ్యం, పరిశుభ్రత, పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని నినాదాలు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, నగర పంచాయతీ పాలకవర్గం, సిబ్బంది తదితరులు మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ఉపాధ్యక్షురాలు తాళ్లపల్లి రజిత, కమిషనర్ వెల్దండి సమ్మయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల స్థాయిలోనే లక్ష్యం నిర్దేశించుకోవాలి

గంగాధర, న్యూస్‌టుడే : పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యం నిర్దేశించుకోవాలని కరీంనగర్ నగరపాలక కమిషనర్ కె.శశాంక అన్నారు. గంగాధర మండలం న్యాలకొండపల్లి ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో శనివారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. సరైన ప్రణాళికతో చదువుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానం చేరుకోవచ్చన్నారు. తరగతి గదుల్లో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని ఇంటి వద్ద పునశ్చరణ చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. విద్యాబోధన, ఆటలు, నైపుణ్యం పెంపొందించే ప్రత్యేక కార్యక్రమాలతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలను తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. జాతీయ స్థాయిలో స్వచ్ఛ పురస్కారం పొందడం ఇక్కడి ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషిని చాటుతుందన్నారు. ఎమ్మెల్యే బొడిగె శోభ మాట్లాడుతూ కేవలం పరీక్షల సమయంలోనే కాకుండా ఏడాదంతా ప్రణాళిక ప్రకారం చదివితే విద్యార్థులు లక్ష్యం చేరుకోవచ్చన్నారు. విద్యార్థులకు రవాణా వసతి మెరుగుపరిచేందుకు కురిక్యాల నుంచి న్యాలకొండపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2.77 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సర్పంచి ఉప్పుల అంజలి, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు రేండ్ల పద్మ, ప్రధానాచార్యులు బల్బీర్‌కౌర్, ఉప్పుల గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కరీంనగర్ నగర పాలక కమిషనర్ శశాంక


నృత్యం చేస్తున్న విద్యార్థులు


ఆలయం సమీపంలోని కోనేరు వద్ద భక్తుల రద్దీ

కొండగట్టులో భక్తులో రద్దీ

సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తుండటంతో కొండగట్టుకు భక్తుల రద్దీ పెరుగుతోంది. శనివారం వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఉదయం నుంచి సాయత్రం వరకు భక్తులు తరలివచ్చి ఆంజనేయస్వామిని దర్శించుకొని వెళ్లారు.

-మల్యాల, న్యూస్‌టుడే

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

భగత్‌నగర్, న్యూస్‌టుడే: ఈనెల 17న చేపడుతున్న దేశవ్యాప్త స్కీం వర్కర్ల సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమావేశం పిలుపునిచ్చింది. శనివారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో రజిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.18,000లు చెల్లించాలని, సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని కోరారు. దేశవ్యాప్తంగా వివిధ పథకాల కింద పనిచేస్తున్న అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, ఆశా, ఎన్‌హెచ్‌ఎం సర్వశిక్షా అభియాన్, వంటి పథకాలలో పనిచేస్తున్న వారినందరిని కార్మికులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం, ఈఎస్ఐ, ఈపీఎఫ్, 45వ ఇండియన్ లేబర్ సిఫారసులను అమలు చేయాలని కోరుతూ సమ్మె చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్, ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సమ్మయ్య, ప్రేమలత, కవిత తదితరులు పాల్గొన్నారు.



కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమావేశం

ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలి

కరీంనగర్ విద్యావిభాగం: సర్వశిక్ష అభియాన్‌లో ఒప్పంద పద్ధతిన పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పించాలని కోరుతూ తెలంగాణ సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సంఘం జిల్లా బాధ్యులు పలువురు శనివారం డీఈవోకు అందచేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఒప్పంద ఉద్యోగులందరూ ఈాెల 17న దేశవ్యాప్తంగా జరిగే స్కీమ్ వర్కర్ల ర్యాలీ, ధర్నాలో పాల్గొంటున్నందున, జిల్లాలోని ఈ ాఖలో ఒప్పంద ఉద్యోగులు కూడాదులో పాల్గొంటారని చెప్పారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయడంతో పాటు పెరిగిన జీతాలను అందించాలని, ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరారు. సీఐటీయూ ప్రధాన కార్యదర్శి బి.శేఖర్, జిల్లా సర్వశిక్ష అభియాన్ సిబ్బంది మొగిలిపాలెం శ్రీనివాస్, పెద్దశ్రీను, సంఘం బాధ్యులు జిలాని, దుర్గం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు


డీఈవోకు వినతి పత్రం అందచేస్తున్న ఉద్యోగులు

కొండగట్టు ఆలయ అభివృద్ధికి చర్యలు

జగిత్యాల, న్యూస్‌టుడే: కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో కొండగట్టు ఆలయ అభివృద్ధిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ.. దేవస్థానం సమీపంలోని 333 ఎకరాలు ప్రభుత్వ భూమిని దేవస్థానానికి అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దేవస్థానంలో 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకును మిషన్‌భగీరథ పథకం కింద ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. దొంగలమర్రి నుంచి దేవస్థానం వరకు విద్యుత్తు లైనుకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. కొండగట్టులోని చెరువు మిషన్ కాకతీయ పథకం కింద చేర్చి అభివృద్ధి పరచాలన్నారు. అధికారులు సమన్వయంతో వేగంగా పనిచేయాలన్నారు. సమావేశంలో జేసీ బి.రాజేశం, జిల్లా రెవెన్యూ అధికారి శ్యాంప్రకాష్, కొండగట్టు ఈవో అమరేందర్, జేఎన్‌టీయూ ప్రిన్సిపల్ రమణ తదితరులు పాల్గొన్నారు.


సమీక్షిస్తున్న కలెక్టర్ శరత్


కల్యాణం చేస్తున్న అర్చకులు



పాల్గొన్న భక్తులు

వైభవంగా గణపతి కల్యాణం

కోరుట్ల పట్టణం: కోరుట్ల పట్టణంలోని జవహర్‌రోడ్డు శ్రీస్వయంభూ సిద్ధివినాయక ఆలయంలో శుక్రవారం రాత్రి సిద్ధి, బుద్ధి సహిత గణపతి కల్యాణ వేడుకలు నిర్వహించారు. ప్రత్యేక మండపంలో ఉత్సవమూర్తులను ప్రతిష్ఠించి అర్చకులు పాలెపు రాముశర్మ వేదమంత్రోచ్ఛరణల మధ్య కల్యాణం నిర్వహించారు. భక్తులు, మహిళలు, అయ్యప్ప దీక్షాపరులు అధిక సంఖ్యలో హాజరై భజనలు, గణపతి పారాయణం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

బావిలో పడి ప్రధానోపాధ్యాయుడి మృతి


చొప్పదండి పట్టణం,న్యూస్‌టుడే : చొప్పదండి శివారులోని ఓ వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు పడి ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చొప్పదండికి చెందిన లోక రాజేశ్వర్‌రెడ్డి(52) కొంతకాలంగా కరీంనగర్‌లో నివాసముంటూ ధర్మారం మండలం దొంగతుర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. శుక్రవారం పాఠశాలకు వెళ్లే ముందు చొప్పదండి-గుమ్లాపూర్ శివారులోని తన పొలం వద్దకు వెళ్లాడు. పొలానికి నీళ్లు పెట్టాలని బావిలో నీరు ఎంత మేర ఉందో చూసేందుకు వెళ్లి జారి అందులో పడిపోయాడు. కాగా శనివారం ఉదయం పొలం కౌలుదారు, కుటుంబసభ్యులు వెతకగా బావిలో మృతి చెంది ఉన్నాడు. పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టమ్ నిమిత్తం కరీంనగర్‌కు తరలించారు. మృతుని భార్య సునంద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


రాజేశ్వర్‌రెడ్డి (పాత చిత్రం)

యు-డైస్‌లోని వివరాలపై పునఃపరిశీలన

పాఠశాలల్లో ప్రత్యేక బృందాల తనిఖీలు

(న్యూస్‌టుడే-కరీంనగర్ విద్యావిభాగం)



జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు తెలిపిన వివరాలను విద్యాశాఖ అధికారులు పరిశీలిస్తున్నారు. పాఠశాలల్లో సదుపాయాలు, పరిస్థితులపై ఉపాధ్యాయులు అందజేసిన వివరాలు క్షేత్రస్థాయిలో నిజంగానే ఉన్నాయా అన్న విషయం ప్రత్యక్షంగా పరిశీలించడంపై విద్యాశాఖ దృష్టి నిలిపింది. ప్రైవేటు పాఠశాలల్లోనే కాదు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా పలు వివరాలను కొన్ని సందర్భాల్లో తప్పుడుగా అందజేస్తున్నారన్న విమర్శలు రావడంతో వాటికి అడ్డుకట్ట వేసేందుకు జిల్లా విద్యాశాఖ ప్రత్యేక బృందాలతో పాఠశాలల్లో వివరాలను పునఃపరిశీలన చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ప్రస్తుత విద్యాసంవత్సరంలో సేకరించిన విద్యా సమగ్ర సమాచారం (యు-డైస్)క్రింద పాఠశాలల్లో గల అన్ని రకాల సదుపాయాలు, బోధన, ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్య వంటి పలు రకాల వివరాలను ప్రధానోపాధ్యాయుల నుంచి జిల్లా విద్యాశాఖ ఇప్పటికే సేకరించింది. అయితే ఈ వివరాలన్ని పారదర్శకంగా ఉన్నాయన్న విషయాన్ని తెల్చేందుకు జిల్లా విద్యాశాఖ ప్రధానోపాధ్యాయులు అందించిన వివరాలను ప్రత్యేకంగా పాఠశాలలకు వెళ్లి పరిశీలించేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. జిల్లాలో ఏర్పాటు చేసిన 22 బృందాలు ప్రతి మండలంలోని మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 25 శాతం పాఠశాలలను సందర్శించి యు-డైస్‌లోని వివరాలను పరిశీలిస్తున్నారు.

పునఃపరిశీలనతో అడ్డుకట్టపడేనా...

యూ-డైస్‌లోని వివరాలను పునఃపరిశీలనను జిల్లా విద్యాశాఖ ప్రత్యేక బృందాలతో చేయిస్తుండటం వల్ల లోపాలకు అడ్డుకట్ట పడుతుందా అనే సందేహం ఉపాధ్యాయుల్లోనే వ్యక్తమవుతున్నాయి. జిల్లాలోని మొత్తం 1032 పాఠశాలల్లో 25 శాతం పాఠశాలలను బృందాలతో పరిశీలిస్తున్నారు. ఈ లెక్కన 258 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ పరిశీలన జరుగుతోంది. అయితే గతంలో యు-డైస్ 2016 విద్యాసంవత్సరం వివరాలపై విద్యాశాఖ సెస్ వారితో సర్వే చేయించగా అందులో క్షేత్రస్థాయిలో పలు లోపాలు వెల్లడయ్యాయి. ప్రహరీలు, ఆట మైదానాలు అన్ని బడుల్లో ఉన్నాయని వివరాలుంటే సర్వేలో మాత్రం 94 బడుల్లో ప్రహరీలు, 118 పాఠశాలల్లో మైదానాలు లేవని తేల్చారు. వంద శాతం బడుల్లో విద్యుత్తు సదుపాయాలు ఉన్నట్లు యుడైస్‌లో పేర్కొంటే 10 శాతానికి పైగా ఆ సదుపాయాలు లేవని సర్వేలే తేల్చారు. ఈ వివరాలను కూడా జిల్లా విద్యాశాఖలకు పంపించారు. విద్యార్థుల సంఖ్య లేకపోయినా పోస్టులు తరలకుండా ఎక్కువ మందిని చూపించడం లాంటివి జరిగిన సందర్భాలున్నాయి. మరో వైపు యు-డైస్‌లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా సర్కారు బడులకు పాఠ్యపుస్తకాలు వచ్చే విద్యాసంవత్సరంలో సరఫరా చేస్తారు. యు-డైస్‌లో విద్యార్థుల సంఖ్య కంటే ఆ విద్యాసంవత్సరంలో విద్యార్థుల సంఖ్య తగ్గినా పాఠ్యపుస్తకాలు సరిపోవడం లేదని అధికారుల దృష్టికి తెచ్చి పుస్తకాల పంపిణీని పక్కదారి పట్టించారు. ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకే రాష్ట్ర విద్యాశాఖ యు-డైస్ వివరాలను పునఃపరిశీలనకు పూనుకుంది. జిల్లాలో పారదర్శకంగా వివరాలు ఉండటంతో పాటు విద్యార్థులకు సరిపడా వసతులు వారి ముంగిట నిలిపేలా ప్రత్యేక బృందాలతో పరిశీలన చేపడుతున్నామని, ఈ పరిశీలన ముగింపు దశకు చేరుకుందని జిల్లా సర్వశిక్ష అభియాన్ సెక్టోర్ అధికారి పి.రాజ భానుచంద్రప్రకాశ్ తెలిపారు.



పాఠశాలలో యు-డైస్ వివరాలను పరిశీలిస్తున్న అధికారులు

పారదర్శకమైన సమాచారం కోసం

ఏటా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య, వాటిల్లో గల మౌళిక సదుపాయాలు, అవసరమైన వసతులు, నిధులు, ఉపాధ్యాయుల వివరాలు వంటి విద్యా సమగ్ర సమాచారాన్ని (యు-డైస్) విద్యాశాఖ సేకరిస్తుంది. వీటి ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల బలోపేతానికి నిధుల కేటాయింపు, వివిధ పథకాల అమలు చేస్తుంది. పాఠశాలల్లో సమస్త సమాచారాన్ని ఇప్పటికే జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు యు-డైస్‌లో పొందుపర్చి జిల్లా విద్యాశాఖకు అందజేశారు. జిల్లాలో మొత్తం 1032 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలుండగా, వాటిల్లో మొత్తం 1,22,057 మంది చదువుతున్నారు. వీటికి సంబంధించిన సమస్త సమాచారాన్ని ప్రత్యేక ప్రొఫార్మలో ప్రధానోపాధ్యాయులు నింపి పంపించారు. ఈ నెల మొదటి వారంలో ఈ వివరాలన్నింటిని జిల్లా విద్యాశాఖ రాష్ట్ర విద్యాశాఖకు పంపించాల్సి ఉంటుంది. అయితే పలు సందర్భాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఈ వివరాల సమాచారాన్ని అందజేయడంలో పారదర్శకతను పాటించడం లేదని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. జిల్లాలో యూ-డైస్‌కు, ఛైల్డ్ ఇన్ఫోల్లోని వివరాల్లో ఏటా విద్యార్థుల వివరాలను పొందుపర్చడంలో వ్యత్యాసం నెలకొంటుంది. ఇలాంటి లోపాలు తలెత్తకుండా పారదర్శకంగా వివరాలు ఉండేలా జిల్లా విద్యాశాఖ దృష్టి నిలుపుతూ సమగ్ర సమాచారంపై ప్రత్యేక బృందాలతో వారం రోజులుగా మండలాల వారీగా తనిఖీ చేయిస్తున్నారు.

సెటిల్‌మెంట్ల వివాదంలో ఏఎస్సై మోహన్‌రెడ్డి

న్యాయం కోసం కోర్టును ఆశ్రయించిన బాధితురాలు

కరీంనగర్ న్యాయవిభాగం, కరీంనగర్ నేరవార్తలు. న్యూస్‌టుడే: అక్రమ వడ్డీ వ్యాపారం, ఆదాయానికి మించి ఆస్తులు కేసులు ఎదుర్కొంటున్న ఏఎస్ఐ మోహన్‌రెడ్డి.. తనకు వచ్చే డబ్బులు ఇప్పించాలని వెళితే బెదిరింపులకు పాల్పడ్డాడని ఓ బాధితురాలు కోర్టును ఆశ్రయించింది.. ఆ వివరాల ప్రకారం... గంగధరకు చెందిన బొట్ల రాధ ఆర్‌ఎంపీ డాక్టర్‌గా విధులు నిర్వహిస్తూ కరీంనగర్‌లోని జ్యోతినగర్‌లో నివాసం ఉంటోంది.. తీగలగుట్టపల్లి గ్రామానికి చెందిన అనసూరి శ్రీనివాసచారి రూ. 25లక్షలు అప్పుగా తీసుకుని రాధకు ఐదు బ్యాంకు చెక్కులు, ప్రామిసరి నోటు రాసి ఇచ్చారు.. తదుపరి రాధ ఎన్నిసార్లు అప్పు తిరిగి చెల్లించాలని శ్రీనివాసచారిని కోరినప్పటికీ అతను అసలు, వడ్డీ చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేశారు. బోయవాడలో ఉన్న ఏఎస్సై మోహన్‌రెడ్డిని కలిస్తే డబ్బులు ఇప్పిస్తాడని ఆమెకు తెలియడంతో 2014లో రాధ మోహన్‌రెడ్డిని ఆశ్రయించింది. రాధ వద్ద ఉన్న బ్యాంకు చెక్కులు, ప్రామిసరినోట్లు తీసుకున్న మోహన్‌రెడ్డి శ్రీనివాసచారిని పిలిపించి రూ. 25లక్షలతోపాటు వడ్డీ రూ. 7లక్షలు మొత్తం 32లక్షలు చెల్లించాలని బెదిరించారు. శ్రీనివాసచారి తీగలగుట్టపల్లిలోని ఆరుగుంటల భూమిని మోహన్‌రెడ్డి బంధువు బూరుగు రవీందర్‌రెడ్డి పేరుమీద రిజిస్ట్రేషన్ చేశాడు. తదుపరి మోహన్‌రెడ్డి రాధకు రూ. 20లక్షల నగదు ఇచ్చి మిగిలిన 12లక్షలు తదుపరి ఇస్తానని ఇవ్వలేదు. రాధ ఎలాంటి బాకీ లేకపోయినప్పటికీ ఆమెను నమ్మించి మూడు బ్యాంకు చెక్కులు తీసుకున్నాడు. తదుపరి నవంబర్ 2016లో దోబీవాడలోని మణిరత్న బార్ అండ్ రెస్టారెంట్ పై అంతస్తులో ఉన్న పెంట్‌హౌజ్‌లో మోహన్‌రెడ్డిని రూ. 12లక్షలు ఇవ్వాలని రాధ కోరగా ఆమెను ఎన్‌కౌంటర్ చేస్తానని బెదిరించి బాకీడబ్బులు ఇవ్వనని తన వద్ద ఉన్న చెక్కులతో ఇతర జిల్లాల్లో కేసులు వేయిస్తానని బెదిరించాడని రాధ 2017 మే 18న ఒకటో ఠాణాలో ఫిర్యాదు చేసింది. దీనిపై ఒకటో ఠాణా పోలీసులు మోహన్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసుకు సంబంధించి పోలీసులు సరైన విచారణ జరపలేదని, సంఘటన గురించి తెలిసిన ప్రత్యక్ష సాక్షులున్నారని పేర్కొంటూ తను దాఖలు చేసిన ఫిర్యాదుపై సాక్షుల వాంగ్మూలం తీసుకుని నిందితుడైన మోహన్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని న్యాయవాది ద్వారా కోర్టులో రాధ పిటిషన్ దాఖలు చేశారు. రాధ దాఖలు చేసుకున్న పిటిషన్ శనివారం విచారణకు రాగా న్యాయమూర్తి సెలవులో ఉండటంతో తదుపరి విచారణను ఫిబ్రవరి 3కు వాయిదా పడింది.

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి 5, 2018 విజేతలు

1. ఈ. స్రవంతి, మంచిర్యాల; 2. కల్పన. భూపాలపల్లి; 3. జి. రుచిత, కోతిరాంపూర్, కరీంనగర్; 4. ప్రియాంక, తలమడుగు, ఆదిలాబాద్; 5. టి. అశ్విని, ఛత్రినాక, హైదరాబాద్; 6. పి. సబిత, రామాంతపూర్, హైదరాబాద్, 7. ఎం. భువనేశ్వరి, అంబర్‌పేట్, హైదరాబాద్, 8. జె. దుర్గాభవాని, గోదావరిఖని; 9. టి. వనజాత, నకిరేకల్, నల్గొండ; 10. శారదారాణి, ఖమ్మం. విజేతల వివరాలు, ఫొటోలు ఈనాడు డాట్‌నెట్‌లో చూడవచ్చు.

బాలలు నేరస్థులుగా మారకుండా చర్యలు

కరీంనగర్ న్యాయవార్తలు, న్యూస్‌టుడే: బాల నేరస్థుల రక్షణ గురించి ఏర్పాటు చేసిన చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకుని బాలలు నేరస్థులుగా మారకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.వి పార్థసారథి అన్నారు. జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టులోని మధ్యవర్తిత్వ భవనంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జువైనల్ పోలీస్ యునిట్‌కు బాలల చట్టాలపై అవగాహన కోసం శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.వి పార్థసారథి మాట్లాడుతూ.. బాలలతో ఓపికగా, ప్రేమగా వ్యవహరించాలని, బాలలు వారి కుటుంబంలోని ఆర్థిక, సామాజిక పరిస్థితుల వల్ల తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపంతో కొందరు నేరాలకు పాల్పడుతున్నారని చెప్పారు. అలాంటి వారిని క్రిమినల్స్‌గా చిత్రీకరిచరాదని, చేతులకు బేడీలు వేయడం, లాకప్‌లో ఉంచడం, చేయకూడదన్నారు. ముఖ్యంగా పిల్లలు ప్రవర్తించే తీరు వారి మానసిక రుగ్మతలను గమనించి తల్లిదండ్రులు వారిని సరైన దిశగా పంపించాలన్నారు. న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి మైత్రేయి మాట్లాడుతూ.. బాలల గురించి ఏర్పాటు చేసిన చట్టాలు, వాటిలో ఇప్పటి వరకు బాలల అభ్యున్నతి కోసం చేసిన సవరణల గురించి వివరించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ మాధవి, డీపీవో శ్రీదేవి, డీసీపీవో పర్వీన్, డాక్టర్ సంజయ్, ఇన్స్‌పెక్టర్ రవి, న్యాయవాది కూకట్ల కొమురయ్య, సీడబ్ల్యూసీ ఛైర్‌పర్సన్ కొమురయ్యలు హాజరైన జువైనల్ పోలీస్ యునిట్ సభ్యులకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీ జువైనల్ జస్టిస్ బోర్డు, జువైనల్ పోలీస్ యునిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా జడ్జి ఎ.వి పార్థసారథి

తలాక్‌పై హడావుడి నిర్ణయం తగదు

భగత్‌నగర్, న్యూస్‌టుడే: తలాక్‌పై మోడి ప్రభుత్వం హడావిడిగా నిర్ణయించడం సరియైన విధానం కాదని, అఖిల పక్షాలతో చర్చించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు) రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షురాలు జ్యోతి అన్నారు. శనివారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డిభవన్‌లో జరిగిన ఆ సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశంలో మాట్లాడారు. మహిళలు వాడుకునే వస్తువులను జీఎస్‌టీ నుంచి మినహించాలన్నారు. హింస, అత్యాచారాలను నిలువరించటంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని దుయ్యబట్టారు. కొత్త సంవత్సరంలో రూ. 200కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయని, మద్యంపై వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వాలు వదులుకోలేకపోతున్నాయన్నారు. దీంతో మహిళలపై అత్యాచారాలు పెచ్చుమీరుతున్నాయని ఆరోపించారు. మహిళా పోలీస్ స్టేషన్లలో కేసులు పెరిగిపోతున్నాయని, వాటికి పరిష్కారం దొరక్కమహిళలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు కిన్నెర మల్లమ్మ, ప్రధాన కార్యదర్శి కూన శోభరాణి, జిల్లా సహాయ కార్యదర్శి గూడెం లక్ష్మి, కోశాధికారి కొట్టె అంజలి, ఎ.స్వరూప, బి.మల్లవ్వ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జ్యోతి



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్ఠంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్

2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్‌పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహనీ
డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్

3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూధన్
సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ

4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం.ఎస్. స్వామినాథన్

5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలిసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్

6. ప్రతిష్ఠాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ దిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
డి) పై ముగ్గురూ

8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)



ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్

9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివ రావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2

10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%

11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్

12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
ఎ) 10.93% బి) 12.93%
సి) 14.93% డి) 16.93%

13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్థిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు

15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు అయిదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య

16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
సి) కోహిమా డి) గువహటి

17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్‌హోర్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
ఎ) ముంబయి బి) బెంగళూరు
సి) విశాఖపట్నం డి) హైదరాబాద్

18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
ఎ) 12.73% బి) 16.73%
సి) 20.73% డి) 24.73%

19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
ఎ) దిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) ముంబయి

20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1–డి	6–డి	11–సి	16–ఎ
2–బి	7–డి	12–బి	17–సి
3–ఎ	8–డి	13–సి	18–డి
4–బి	9–బి	14–బి	19–డి
5–బి	10–ఎ	15–సి	20–బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగావాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్రప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్టీలకు రూ. 50 వేలు, ఎస్సీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.


All verbs beginning with shall / will are future tense forms.

ప్రతిభ
స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH

ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows

9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)

Eg: He has taken poison to commit suicide.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?


A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.

A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.



'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).

Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, but he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.


He saw a young lady of no more than 17.

A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer
- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.
Email your questions to:
pratibhadesk@eenadu.net



హాయ్! బుజ్జీ!!



బాబోయ్... బాంబ్ సైక్లోన్!

అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

◆ **మంచు తుపాన్ అంటే ఏంటసలు?**

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

◆ **'బాంబ్ సైక్లోన్' అంటే?**

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

◆ **దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?**

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలో మీటర్లు ఉంటుంది.

◆ **బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?**

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్న మాట.

◆ **ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?**

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని దూరం చేసుకోవాల్సిందే

– సిసిరో

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే
Campaign - కేంపైన్

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?

ఎందుకు ఏమిటి ఎలా



ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

- పి.గోవిందరెడ్డి, ఇంటర్, బద్వేల్, కడపజిల్లా

జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, ధృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శావైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.

ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబు: సుడోకు

3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం...
వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ...
అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే?
మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి...
ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!



చూడండి చెయ్యండి

చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!



కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు



1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.



2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.



3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.

తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రద్దు

● ఉత్తరాది రాష్ట్రాల్లో పొగమంచు ప్రభావం
● ఆలస్యంగా నడుస్తున్న పలు రైళ్లు

రామగుండం, న్యూస్‌టుడే: ఉత్తరాది రాష్ట్రాల్లో నెలకొన్న పొగమంచు కారణంగా గ్రాండ్‌ట్రంకు రైలు మార్గంలో ఎగువ, దిగువల వైపు పలు ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్టు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. శనివారం హజ్రత్‌నిజాముద్దీన్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైలు 9 గంటలు, న్యూదిల్లీ నుంచి చెన్నైకి వెళ్లే జి.టి. ఎక్స్‌ప్రెస్ రైలు 17 గంటలు, న్యూదిల్లీ నుంచి త్రివేంద్రంకు వెళ్లే కేరళ ఎక్స్‌ప్రెస్ రైలు 4 గంటలు, గోరఖ్‌పూర్ నుంచి త్రివేంద్రంకు వెళ్లే గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలు 28 గంటలు ఆలస్యంగా నడిచాయి. అదేవిధంగా న్యూదిల్లీ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రైలును శనివారం రద్దు చేశారు. కాగా, రైళ్ల ఆలస్యం, రద్దుతో రామగుండం, మంచిర్యాల రైల్వేస్టేషన్లతోపాటు పలు స్టేషన్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వారం రోజులుగా ఉత్తరాది రాష్ట్రాల్లో నెలకొన్న పొగమంచు కారణంగా రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

దాడిలో గాయపడిన యువకుడు మృతి



సతీష్(దాచిన చిత్రం)

గోదావరిఖని, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో క్రికెట్ బ్యాట్‌తో దాడికి గురైన ఇరుగురాల సతీష్(23) శనివారం తెల్లవారుజామున హైదరాబాద్‌లో మృతి చెందాడు. స్థానిక మల్లికార్జుననగర్‌కు చెందిన సతీష్ డిసెంబరు 31న నూతన సంవత్సర వేడుకల సందర్భంగా హన్మాన్‌నగర్‌లో నిర్వహిస్తున్న వేడుకల్లో పాల్గొన్నాడు. అక్కడ సందీప్, రాజేందర్‌లతో ఘర్షణ పడ్డాడు. ఈ క్రమంలోనే సందీప్, రాజేందర్‌లు క్రికెట్ బ్యాట్‌తో సతీష్ తలపై బలంగా కొట్టటంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతన్ని ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించి హైదరాబాద్‌కు తరలించారు. అప్పటికే కోమాలోకి వెళ్లిన సతీష్ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఒకటో పట్టణ పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం, వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్). 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11.00 పోవే..పోరా రిపీట్
12.00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01.00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02.00 పటాస్ పంచెస్ రిపీట్
03.00 క్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04.00 పటాస్ రిపీట్
05.00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07.30 పటాస్ పంచెస్ రిపీట్
08.30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09.30 నా షో నా ఇష్టం రిపీట్
10.30 సినిమా చూపిస్త మావ రిపీట్
11.30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
- ★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ.7:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 01:30, సా.06:30, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవీ (ఉ.09:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
- ★ అందరికీ ఆరోగ్యం (మ.3:00)
- ★ అమృతం చిరునవ్వుల స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పెదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాటినీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిజాజ్‌పాయ్), రాత్రి: 7-00: వన్ష్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు : హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - రాజూరీ చెనా మొల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లేవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: వాహ్ వక్కని - పత్రానీ మచ్చి & దివానీ పోర్క్, మ.12.00, రా.8.30: సూపర్ థీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్లో, మ.2.00: చోటా చెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: వడండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్లో, మ.3.15: బెస్ట్ అఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - రాజూరిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 º, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: ఆత్మవిశ్వాసమే ఆయుధం, 01-00 ఈటీవీ 360º, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: అమ్మ బరువు బిడ్డకు భారమే, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మరియమ్మ పెజయమ్మన్ కాళీ అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 బేరా, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360º 09-00: మార్గదర్శి అమీన్ సాయానీ, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం.11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360º, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: ఆత్మవిశ్వాసమే ఆయుధం, 01-00 ఈటీవీ 360º, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: అమ్మ బరువు బిడ్డకు భారమే, 05-00 ఘంటారావం, 05-30 బేరా, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360º 09-00 మార్గదర్శి అమీన్ సాయానీ, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కె సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారాస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారాస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటీయమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బెస్ట్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

జెమిని: **ఉదయం:** 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జీ, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 పిడా మీ పేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్. 10–30 సినిమా: మురారి.

HBO: **ఉదయం:** 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్మ్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, **మధ్యాహ్నం:** 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, **సాయంత్రం:** 05-06 సల్ట్, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 ట్రిపుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 ప్యూక్స్ ది గ్రేటర్ గుడ్.

STAR MOVIES: **ఉదయం:** 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హజిల్, 11-08 ప్రెడేటర్.

PIX: **ఉదయం:** 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంగ్ టర్న్ ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

రైతేరాజు

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు.

1. పూత, పిందె దశల్లో కందిలో చేపట్టాల్సిన సస్యరక్షణ
2. నువ్వులో ఎరువులు, నీటి యాజమాన్యం
3. జీరోటిల్లేజ్ విధానంలో మొక్కజొన్న సాగు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.

నీలి ఆకుపచ్చ నాచు వాడటం వల్ల లాభాలు: 30 శాతం వరకు నత్రజని రసాయన ఎరువును ఆదా చేసుకోవచ్చు. నత్రజనిని పొలం లోనే సులభంగా ఉత్పత్తి చేసుకోవచ్చు. నేల స్వభావాన్ని అభివృద్ధి పరుస్తుంది. ఎండలో ఆరబెట్టి చాలా కాలం వరకు నిల్వ ఉంచుకోవచ్చు. తక్కువ ఖర్చుతో వాడదగిన ఎరువు.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

టమాటాలో సస్యరక్షణ

ఇటీవల టమాటా తోటలను పలు తెగుళ్లు ఆశించి నష్టపరుస్తున్నాయని కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రంగారెడ్డి తెలిపారు.

నారుకుళ్లు: ఇది ఆశిస్తే నారు మొక్క మొదలు మెత్తబడి గుంపులుగా కుళ్లి చనిపోతాయి. మురుగునీటి వసతి సరిగా లేనపుడు నారు ఒత్తుగా ఉన్నపుడు ఈ తెగులు కన్పిస్తుంది. దీని నివారణకు నారుమడుల తయారీ లోనే జాగ్రత్తలు పాటించాలి. ఇసుక నేలలు, తేలిక నేలల్లోనే నారు పెంచాలి. భూమి నుంచి 6 అంగుళాల ఎత్తయిన మళ్లను తయారుచేసుకుని వరుసకు వరుసకు 10 సెం.మీ. ఎడంతో 1.5 సెం.మీ. లోతులో విత్తనాలను విత్తుకోవాలి. నారుమడిని విత్తనం వేయక ముందు వరిగడ్డితో చెత్తాచెదారంతో కాల్చివేయాలి. ఇలా చేయడం వలన తెగులు కలిగించే శిలీంధ్ర బీజాలు నశిస్తాయి. నారు పోసిన వారం తర్వాత లీటరు నీటికి బ్లైటాక్స్ 3 గ్రాములు కలిపి 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చెయ్యాలి.



ఆకుమచ్చ తెగులు సోకిన ఆకు

బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు తాకిడికి ముందుగా ఆకుల మీద చిన్న మచ్చలు ఏర్పడి క్రమంగా గోధుమరంగుకు మారతాయి. ఈ మచ్చలు పెద్దవై నల్లబడతాయి. తెగులు సోకిన ఆకులు ఎండి రాలిపోతాయి. కాడలపై, కొమ్మలపై, కాయలపై మచ్చలు కనిపిస్తాయి. ఈ తెగులు విత్తనం ద్వారా వ్యాపిస్తుంది. కనుక విత్తనాలను లీటరు నీటికి స్ట్రెప్టోసైక్లిన్ 200 మి.గ్రా. కలిపిన ద్రావణంలో అరగంట పాటు నానబెట్టి విత్తుకోవాలి. పైరుపై తెగులు కనిపించిన వెంటనే 10 లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్‌ఆక్సీక్లోరైడ్ + ఒక గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ కలిపి తెగులు ఉధృతిని బట్టి పిచికారి చేసుకోవాలి.

ఆకుమాడు తెగులు: నాటిన చేలలో ఆకులపై కాండంపై నల్లటి మచ్చలు ఏర్పడతాయి. తెగులు సోకిన కాండం విరిగిపోతుంది. ఆకులు ఎండిపోతాయి. కాయల మీద మచ్చలు ఏర్పడి కుళ్లిపోతాయి. నివారణకు లీటరు నీటికి కార్బండిజమ్ + మాంకోజెబ్ 2 గ్రాముల చొప్పున కలిపి పైరుపై పిచికారి చెయ్యాలి.

కాయకుళ్లు తెగులు: ఈ తెగులు భూమిలోని శిలీంధ్రం వలన ఆశిస్తుంది. మొదట కాయలపై నీటి మచ్చలు ఏర్పడి ఆ తర్వాత గోధుమ రంగు లోకి మారి కాయలు మెత్తబడతాయి. నివారణకు కాయలు నేలకు తాకకుండా ఊతం ఏర్పరచాలి. తెగులు సోకిన పైరుపై ఒక శాతం బోర్డో మిశ్రమం లేదా లీటరు నీటికి కాపర్‌ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలి.

–న్యూస్‌టుడే, గరిడేపల్లి.

వ్యవసాయ పరిజ్ఞానం-క్విజ్

1. భారతదేశంలో పత్తి పండించే నల్లరేగడి నేలలు ఏ సమూహం క్రిందకు వస్తాయి?
ఎ) అల్లూవియల్ సమూహం బి) లాటరైట్ సమూహం సి) చెర్నోజెమ్ సమూహం డి) ఏ సమూహం క్రిందకు రావు - ప్రత్యేకమైనవి

2. క్రింద తెల్పిన మొక్కల్లో కొమ్మ కత్తిరింపుల వల్ల వ్యాప్తి లోకి వచ్చేవి ఏవి?
ఎ) అరటి బి) కనకాంబరం సి) ద్రాక్ష - కార్నేషన్ డి) మామిడి, పనస, సపోట

3. తెలంగాణ ప్రాంతంలో అడ్సాలి చెరకు నాటుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగష్టు నుండి సెప్టెంబరు వరకు బి) జనవరి నుండి మార్చి వరకు సి) డిసెంబరు నుండి జనవరి వరకు డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు వరకు

4. ప్రతి సంవత్సరం ఆపిల్‌బేర్ చెట్లకు కొమ్మ కత్తిరింపులు ఎప్పుడు చేయాలి?
ఎ) జనవరి మాసంలో బి) తొలకరి వర్షాలకు ముందు జూన్ లో సి) కొమ్మ కత్తిరింపులు చేయరాదు డి) ఏప్రిల్ మాసం

5. రబీ లేదా వేసవి పంటగా కృష్ణా - గోదావరి డెల్టా మరియు ఉత్తర కోస్తా ప్రాంతంలో నువ్వులు విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) డిసెంబరు రెండవ పక్షం నుండి జనవరి పదిహేను వరకు బి) జనవరి రెండు, మూడు వారాలు సి) జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటిపక్షం వరకు డి) జనవరి - ఫిబ్రవరి

6. కందలో పక్వదశను గుర్తించడం ఎలా?
ఎ) ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారి నేలపై పడిపోతాయి బి) వేర్లు దుంప నుండి పైకి వస్తాయి సి) ప్రక్క కొమ్మలు వస్తాయి డి) ఆకులు తెల్లగా మారిపోతాయి

7. ఖరీఫ్ సీజన్‌లో బూడిద గుమ్మడి విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) మే-జూన్ మొదటి వారము బి) ఆగష్టు ఆఖరు వారం నుండి సెప్టెంబరు మొదటి వారం వరకు సి) జూన్ నుండి ఆగష్టు రెండో వారము వరకు డి) వర్షారంభం నుండి చలి మొదలయ్యే వరకు, జూన్ నుండి అక్టోబరు

8. కార్కోరస్ కాప్సులారిస్ (జెఆర్‌సి–4444, జెఆర్‌సి–321) కార్కోరస్ ఒలిటోరియస్ (జెఆర్ఓ–632) అనునవి ఏ పంట రకాలు?
ఎ) సంకర వరి బి) సంకర పత్తి సి) గోగు డి) జనుము

సమాధానాలు

1) సి 2) సి 3) ఎ 4) డి
5) ఎ 6) ఎ 7) సి 8) డి


అంతర్గాంలో ఒకవైపు వంగి ప్రమాదకరంగా..


జగిత్యాల-అంతర్గాం రోడ్డుపై ఒకవైపు పూర్తిగా వంగి ప్రమాదకరంగా...


జగిత్యాల-అంతర్గాం శివారులో ప్రమాదకరంగా ఇలా.

స్తంభాలు ఎప్పుడు కూలుతాయో...

బొమ్మపలుకు

జగిత్యాల పట్టణ శివారులోని ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా మారాయి.. విద్యుత్తు స్తంభాలు ఎప్పుడు కూలి పడతాయోనని అటు వైపు వెళ్తున్న ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అంతర్గాం శివారులో కొన్ని ఒకవైపు వంగి ప్రమాదకరంగా, ధరూర్ క్యాంపులోని ఎస్సారెస్పీ మినీ కాలువపై పడే విధంగా ఉన్నాయి. ఈ స్తంభాలకు పడకుండా సపోర్ట్‌గా మరొక స్తంభాన్ని అమర్చాల్సి ఉంది. ఈ ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు స్తంభాలను 'న్యూస్‌టుడే' తన ఛాయాగ్రాహకంలో బంధించింది. -చిత్రాలు: జి.సంతోష్‌కుమార్, జగిత్యాల


ధరూర్‌క్యాంపులో ఎప్పుడు ఇండ్లపై పడతాయో...

వారంలోగా మరమ్మతులు

వందనం

జగిత్యాల, న్యూస్‌టుడే: జగిత్యాల బీటుబజార్‌లో తాగునీటి పైపులైను పగిలి నీరు వృథా అవుతున్న విషయమై శనివారం 'ఈనాడు'లో ప్రచురితమైన 'వృథా పట్టదా' అనే శీర్షికన ప్రచురితమైన చిత్రానికి పురపాలక ఛైర్‌పర్సన్ టి.విజయలక్ష్మి స్పందించారు. వారంలోగా మరమ్మతులు పూర్తి చేస్తామని ఆమె పేర్కొన్నారు.




నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ క్వార్టరు భవనాలను డీపీవోతో పరిశీలిస్తున్న జేసీ రాజేశం

ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగించుకోవాలి

మల్యాల, న్యూస్‌టుడే : మల్యాల మండల పరిషత్ సమీపంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ క్వార్టరు భవనాలను శనివారం సాయంత్రం జిల్లా సంయుక్త పాలనాధికారి రాజేశం పరిశీలించారు. గతంలో ఏడీఏ కార్యాలయానికి వినియోగించు కొన్న క్వార్టరు భవనం ప్రస్తుతం నిరుపయోగంగా ఉంది. అందులో దాదాపు 4వేల బ్యాలెట్ బాక్స్‌లను భద్రపర్చడానికి అనువుగా ఉందా లేదా తెలుసుకునేందుకు జిల్లా పంచాయతీ అధికారి రాజన్నతో కలిసి పరిశీలించారు. బ్యాలెట్ బాక్స్‌ల ఏర్పాటుకు సదరు భవనం బాగుందని పేర్కొంటూ మిగిలిన క్వార్టరు భవనాలను కూడా వినియోగించుకోవాలని లేకుంటే బూత్ బంగ్లాలుగా మారుతాయని చమత్కరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనుల గురించి ఎంపీడీవో మల్హోత్రను అడిగి తెలుసుకొన్నారు. మండల పరిషత్‌కు చెందిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకొంటున్నారని ఎంపీపీ శ్రీలత జేసీ దృష్టికి తీసుకెళ్లగా ఆక్రమణకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ ఈవో రాంరెడ్డికి జేసీ సూచించారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దారు ఖాదర్, ఏఈఈ ఆంజనేయులు, ఎంపీటీసీ సభ్యుడు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీయడమే 'ఓనమాలు' లక్ష్యం

గొల్లపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా మన ఊరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గొప్ప కార్యక్రమం 'ఓనమాలు' అని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. శనివారం గొల్లపల్లి మండలం మల్లన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మేడిపల్లి మండలానికి చెందిన మన ఊరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యం పెంచుతూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి వారి గమ్యాన్ని గుర్తు చేసేలా మంచి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రాకల సౌకర్యాలు ఉన్నాయని, మంచి విద్యను అందించడానికి ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. ఓనమాలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలల పిల్లలతో పాటు ఇతర మండలాలకు చెందిన పాఠశాలల విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచారు. కార్యక్రమంలో సైన్స్‌ఫేర్, స్కిట్ డ్రామా, ఊహాలోకం, వ్యాస రచన, ఉపన్యాసం, గ్రూప్‌డ్యాన్స్, చిత్రలేఖనం, పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి వారి ప్రతిభను కనబరిచారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, డ్రామా, నాటకాలు, ఉపన్యాసాలు, అందరిని ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ పాఠశాలల గొప్పదనం, బాల్య వివాహాలు, జాతి సమైఖ్యత, భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం వంటి నాటకాలు అందరిని ఆకట్టుకున్నాయి. స్టేజి షోలో మొదటి బహుమతి ఉన్నత పాఠశాల లక్ష్మీపూర్, ద్వితీయ బహుమతి ఉన్నత పాఠశాల మల్లన్నపేట, గ్రూప్ డ్యాన్స్‌లో మొదటి బహుమతి ఉన్నత పాఠశాల మల్లన్నపేట, ద్వితీయ బహుమతి కస్తూరా పాఠశాల గొల్లపల్లి, తృతీయ బహుమతి ఉన్నత పాఠశాల రంగపేట, ఉన్నత పాఠశాల రాఘవపట్నం, చిత్రలేఖనం మొదటి బహుమతి రాజ్‌కుమార్ వెన్నుమట్ల, సంజన బుగ్గారం, ద్వితీయ బహుమతి సాయిశ్రీవిష్ణు ఉన్నత పాఠశాల కోనాపూర్, నవ్య, అగ్గిమల్ల, వ్యాస రచన మొదటి బహుమతి లవన్‌కుమార్ మోడల్ స్కూల్ గొల్లపల్లి, ద్వితీయ బహుమతి రమ్య చందోళీ, తృతీయ బహుమతి మానస మల్లన్నపేట్, స్టోరీలో చంద్రకిరణ్, జ్యోతి, రచన, అర్జున్, ఉపన్యాసంలో తేజస్విని, మానస, సరోజ, టాలెంట్ టెస్టులో పావని, సాయి మేగన, పల్లవి, సైన్స్‌ఫేర్‌లో మల్లన్నపేట ఉన్నత పాఠశాల మొదటి బహుమతి, రంగదామునిపల్లి ద్వితీయ బహుమతిలు బహుమతులు సాధించారు. డీఈవో వెంకటేశ్వర్లు, తహసీల్దారు సుమ, ఎస్సై శంకర్‌నాయక్, ఎంఈవో జమునాదేవి, జగిత్యాల రూరల్ ఎంఈవో గాయత్రి, అర్బన్ ఎంఈవో నారాయణ, సర్పంచి భీమ సంతోష్, ఎంపీటీసీ సభ్యులు భీమ సత్తయ్య, ఎస్ఎంసీ ఛైర్మన్ సిద్దెంకి మల్లయ్య, మన ఊరు ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెల్మ నవీన్‌రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు


విద్యార్థినుల నృత్య ప్రదర్శన


వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రయోగాన్ని వివరిస్తున్న విద్యార్థులు


పాల్గొన్న నిపుణులు

మామిడిలో యాజమాన్యమే కీలకం

జగిత్యాల వాణిజ్యం, న్యూస్‌టుడే: మామిడి పంటలో రైతులు పాటించే యాజమాన్య పద్ధతులే దిగుబడిని నిర్దేశిస్తాయని ఉద్యాన శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. జిల్లాలోని వందమంది మామిడి రైతులకు శనివారం జగిత్యాలలో ధనూకా ఆధ్వర్యంలో అవగాహన సమావేశాన్ని జరిపారు. ఈసారి వరిపై సుడిదోమలు తీవ్రంగా ఆశించినందున మామిడిపై తేనెమంచు పురుగుల రూపంలో ఆశిస్తాయన్నారు. పూత దశ నుంచి నీటిని పారించడం, సస్యరక్షణ, కాపు పెంపునకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను గూర్చి వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. జోనల్ మేనేజర్ ఎం.కె.ప్రసాద్, రమణారెడ్డి, సునీల్‌కుమార్, శంకర్, విజయ్, రవీందర్‌రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

కొడుకు అన్నం పెట్టడంలేదు..

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: తన జీవితాన్ని కొడుకుల కోసం ధారపోశాడు.. భూములు, ఆస్తి కూడబెట్టి ఇచ్చాడు.. మలిసంధ్య అన్నీ తామై చూసుకుంటారని ఆశపడ్డాడు.. కానీ కనీసం తిండి పెట్టకపోవడంతో ఆ వృద్ధుడు ఠాణా మెట్లెక్కిన సంఘటన శనివారం జగిత్యాల మండలంలో జరిగింది. జగిత్యాల రూరల్ ఎస్సై, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. కల్లెడ గ్రామానికి చెందిన వీరయ్య (80) తన భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. పెద్ద కొడుకు అన్నం పెట్టడం లేదని పోలీసులకు వివరించాడు. ఏడాదికి చెరో రూ.7500లు ఇచ్చేలా కాగితం రాసిచ్చారని, చిన్నకొడుకు ఇస్తున్నా పెద్ద కొడుకు తనకు డబ్బులు ఇవ్వడంలేదని తనకు న్యాయం చేయాలని ఎస్సైని వేడుకున్నాడు. వివరాలు తెలుసుకుని న్యాయం చేస్తానని ఎస్సై కిరణ్‌కుమార్ బాధితుడికి హామీ ఇచ్చారు.


ఎస్సైతో మాట్లాడుతున్న వృద్ధుడు

రైతు ఆత్మహత్య కేసులో వీఆర్వో బదిలీ

జగిత్యాల, న్యూస్‌టుడే: గొల్లపల్లి మండలం మల్లన్నపేటలో గత నెలలో మానుక బక్కయ్య అనే రైతు బలవన్మరణం చెందిన సంఘటన వివాదాస్పదం కావడంతో అధికారులు వీఆర్వో శ్రీలతను బదిలీ చేశారు. శ్రీరాములపల్లెకు చెందిన వీఆర్వో శ్రీలతను సారంగాపూర్ మండలం రేచపల్లికి బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

చొప్పదండి

నేడు రంగవల్లుల పోటీలు

చొప్పదండి పట్టణం: సంక్రాంతిని పురస్కరించుకొని ఆదివారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మహేష్ సూపర్ మార్కెట్ ఆధ్వర్యంలో మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలో పాల్గొనే వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. పాల్గొన్న అందరికీ ప్రోత్సాహక బహుమతులను ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

మల్యాల: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం కరీంనగర్‌కు చెందిన కెల్విన్ ఆసుపత్రి నిర్వాహకులు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు సీనియర్ తెరాస నాయకులు మిట్టపెల్లి సుదర్శన్, జనగం శ్రీనివాస్, అడువాల సురేష్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తారని ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.

నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధులు

చొప్పదండి పట్టణం, న్యూస్‌టుడే : ప్రభుత్వం నుంచి అధిక నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బొడిగె శోభ అన్నారు. శనివారం మండలంలోని మంగళపల్లిలో అంబేడ్కర్ సామాజిక భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు, సామాజిక భవనాలు తదితర నిర్మాణాలు చేపట్టి ప్రగతిపథంలో దూసుకెళ్తున్నామన్నారు. నియోజకవర్గంలో గత మూడేళ్లలో చేసిన అభివృద్ధి పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇదే ఉత్సాహంతో మరిన్ని నిధులు తెచ్చి ముందుకుసాగుతామని చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, సర్పంచి గుండేటి అంజమ్మ, ఎంపీపీ గుర్రం భూమారెడ్డి, మాజీ ఎంపీపీ వెల్మ మల్లారెడ్డి, మాజీ సర్పంచి వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచి శ్రీనివాస్, నాయకులు స్వామి రెడ్డి, రవి, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.



మంగళపల్లిలో పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శోభ



రామడుగులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శోభ

స్వాగత తోరణం ప్రారంభం

గుమ్లాపూర్(చొప్పదండి) : మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో భక్తుల ఆర్థిక సాయంతో నూతనంగా నిర్మించిన సమ్మక్క సారలమ్మ దేవతల స్వాగత తోరణాన్ని స్థానిక ఎమ్మెల్యే బొడిగె శోభ శనివారం ప్రారంభించారు. రూ.5 లక్షలకు పైగా భక్తుల విరాళాలతో నిర్మించిన భారీ స్వాగత తోరణం నిర్మించినందుకు కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా దేవస్థానం వద్ద భక్తుల సౌకర్యార్థం విద్యుత్ స్తంభాలు, కరెంట్ లైన్, నీటి వసతి కల్పించాలని కమిటీ ఛైర్మన్ బత్తుల లక్ష్మినారాయణ, సభ్యులు ఎమ్మెల్యేను కోరగా విద్యుత్ లైన్ మంజూరుతో పాటు మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు నీటి కనెక్షన్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో రూ.10లక్షల నిధులతో నిర్మించనున్న వైకుంఠధామం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎంపీపీ గుర్రం భూమారెడ్డి, సర్పంచులు ముస్కె వెంకట్‌రెడ్డి, గన్ను శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు బీసవేని విజయ, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బత్తిని బుచ్చయ్య, మాజీ ఎంపీపీ వెల్మ మల్లారెడ్డి, నాయకులు ఓదెలు, బాపురెడ్డి, కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

రామడుగు, న్యూస్‌టుడే: ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని ఎమ్మెల్యే బొడిగె శోభ అన్నారు. శనివారం రామడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత నివారణ, నియంత్రణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంత ఒత్తిడిలో ఉన్నా ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. సంపూర్ణ ఆరోగ్యం అందరి హక్కని ప్రభుత్వం అందిస్తున్న వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా చేసే వైద్య పరీక్షలు, అందించే మందులను తీసుకుని వైద్యుల సూచనలు పాటించాలన్నారు. జిల్లా వైద్యాధికారి రాజేశం మాట్లాడుతూ.. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటూ మాత్రల వాడకాన్ని మరువవద్దన్నారు. శారీరక బరువును అదుపులో ఉంచుకొనుట, సమతుల ఆహారాన్ని తీసుకుని నిత్యం వ్యాయామం చేయాలని సూచించారు. ఎంపీపీ కిష్టారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు వీర్ల కవిత, వైద్యులు నవీన,ఎంపీటీసీ సభ్యుడు రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

చొప్పదండి పట్టణం: మండలంలోని మంగళపల్లికి చెందిన గంగం మమతకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.40వేల చెక్కును ఎమ్మెల్యే బొడిగె శోభ శనివారం ఆమెకు అందజేశారు. సర్పంచి గుండేటి అంజమ్మ, ఎంపీపీ గుర్రం భూమారెడ్డి, మాజీ ఎంపీపీ వెల్మ మల్లారెడ్డి, మాజీ సర్పంచి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కొడిమ్యాల: మండలంలోని గోపాలరావుపేట గ్రామానికి చెందిన రామిడి లక్ష్మారెడ్డికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును ఎమ్మెల్యే బొడిగె శోభ శనివారం బాధితుడికి అందజేశారు. లక్ష్మారెడ్డి కొంత కాలం కిందట అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు. అనంతరం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. తెరాస నాయకులు గాలన్న, బీసీ విభాగం మండలాధ్యక్షుడు ఎడెల్లి పర్శరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్యాల లింగయ్య పాల్గొన్నారు.

హమాలీల రేట్లు పెంపు

కొడిమ్యాల, న్యూస్‌టుడే : కొడిమ్యాల మండలంలోని హమాలీల కూలీ రేట్లను పెంచినట్లు హమాలీ లేబర్ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు దుబ్బాక చందు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినందున హమాలీ కూలీల రేట్లు పెంచుతున్నట్లు పేర్కొన్నారు. సిమెంట్, యూరియా బస్తాకు రూ.5, వడ్ల బస్తాకు రూ.4.50 పెంచామని, దీనికి దుకాణ యజమానులు సహకరించాలని కోరారు. కార్యదర్శి కొత్తూరి దేవయ్య, సభ్యులు పర్లపెల్లి మొండయ్య, కొత్తూరి రమేష్, కల్లెపెల్లి చంద్రయ్య, పాల్గొన్నారు.



కేసీఆర్, ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న సర్పంచి

సీఎం ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

వెదురుగట్ట(చొప్పదండి): ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ప్రారంభించిన సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే శోభ చిత్రపటానికి మండలంలోని వెదురుగట్ట గ్రామంలో ప్రజాప్రతినిధులు, నాయకులు శనివారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రాత్రిపూట కరెంట్ ఇవ్వడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. 24గంటల విద్యుత్‌తో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని సర్పంచి పంతంగి ప్రభాకర్ తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు శ్యామ్, నాయకులు రవి, రైతులు పాల్గొన్నారు.



ఠాణాకు తరలించిన పత్రాలు లేని జీపులు

జీపులు, ఇసుక ట్రాక్టరు పట్టివేత

మల్యాల, న్యూస్‌టుడే: మల్యాల మండలంలోని కొండగట్టు ప్రాంతంలో సరైన పత్రాలు లేకుండా తిరుగుతున్న రెండు జీపులను శనివారం జగిత్యాల సహాయ మోటారు వాహన తనిఖీ అధికారి అభిలాష్ పట్టుకొని వాటిని మల్యాల ఠాణాకు తరలించినట్లు పేర్కొన్నారు. మల్యాల అడ్డరోడ్డు నుంచి మల్యాల గ్రామానికి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఓ ట్రాక్టరును గిర్ధావరు హరీశ్‌రావు పట్టుకొని మల్యాల పోలీసులకు అప్పగించినట్లు వివరించారు.

మోటారు మాయం

మల్యాల: మల్యాల మండలం నూకపల్లి శివారులోని వరద కాలువలో రాజేందర్ అనే రైతు అమర్చుకొన్న 5హెచ్.పి సామర్థ్యంగల విద్యుత్ మోటారును మూడు రోజుల కిందట గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరో రైతుకు చెందిన మోటారును కూడా ఎత్తుకెళ్లే ప్రయత్నంలో కొంత దూరంలోని అదే కాలువలోని ఓ బావిలో పడేసి వెళ్లినట్లు తెలిసింది. బాధితుని ఫిర్యాదు మేరకు ఎస్సై రవి వరద కాలువలోని బావిని పరిశీలించి వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. అనుమానితులను విచారిస్తే మోటారు ఎత్తుకెళ్లిన విషయం బయటపడుతోందని బాధిత రైతు వివరించారు.

చివరి ఆయకట్టుకు నీరు అందించాలి

చొప్పదండి పట్టణం, న్యూస్‌టుడే : ఎస్సారెస్పీ కింద సాగవుతున్న చివరి భూములకు నీటిని అందించాలని తెదేపా మండలాధ్యక్షుడు నెల్లి కనుకయ్య అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంటలు ఎండిపోకుండా నీటిని సరఫరా చేస్తామని చెప్పినప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. వేసిన పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందన్నారు. గోపు స్వామి రెడ్డి, చొక్కల వైకుంఠం, తమ్మడి స్వామి, దండె గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒకరి నామినేషన్ ఉపసంహరణ

గంగాధర: గంగాధర, ఆచంపల్లి గ్రామాల ఎంపీటీసీ స్థానాలకు ఈ నెల 11న ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఆచంపల్లిలో స్వతంత్ర అభ్యర్థి కె.లక్ష్మయ్య తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నాడని ఎన్నికల రిటర్నింగు అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల మనోహర్, తెరాస అభ్యర్థి పర్నె రాంరెడ్డి, తెదేపా అభ్యర్థి ఎన్.సతీష్, స్వతంత్ర అభ్యర్థి ఆర్.రాజశేఖర్ పోటీలో ఉన్నారు. గంగాధరలో భాజపా అభ్యర్థి పెరుక శ్రవన్‌కుమార్, తెరాస అభ్యర్థి మడ్లపల్లి శ్రీనివాస్ పోటీలో నిలవగా వారి వారి మద్దతు దారులతో ఎన్నికల ప్రచారం చేస్తున్నారు.

యువజన సంఘం నూతన కార్యవర్గం

మల్యాల, న్యూస్‌టుడే : మండల కేంద్రంలో శనివారం స్నేహ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా బద్దం రాజేశం, ఉపాధ్యక్షునిగా బోడకుంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం రాకేష్, కోశాధికారిగా బోడకుంట రవి ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్నికైనట్లు సంఘ నాయకులు తెలిపారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి

ఒద్యారం (గంగాధర), న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యాబోధన చేసి వారి సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని అభ్యాసనాభివృద్ధి రాష్ట్ర పరిశీలకుడు మాకు రాజయ్య సూచించారు. గంగాధర మండలం ఒద్యారం ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను శనివారం ఆయన సందర్శించి విద్యార్థులు చదవడం, రాయడంపై పరిశీలించారు. గణితంలో లెక్కల కూడిక, తీసివేత, భాగహారం వంటి వాటిని చూశారు. విద్యార్థులింకా మెరుగైన విద్య నేర్చుకోవాలని ఆయన సూచించారు. పాఠశాలల ఆవరణలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. సీఆర్పీ మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకుడు రాజయ్య

రామడుగు: ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న త్రీ ఆర్స్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సాధించిన ప్రగతిపై రాష్ట్ర పరిశీలకులు శనివారం ఆరా తీశారు. పరిశీలకులు శ్రీనివాస్, సలీమ్‌లు మోడల్ పాఠశాల, రామడుగు ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా నిరంతర మూల్యాంకనం, అభ్యసనాసక్తి అంశాలపై సర్వే చేస్తున్నామన్నారు.

గంగాధరలో కాంగ్రెస్ నాయకుల సమావేశం

గంగాధర, న్యూస్‌టుడే: గంగాధరలో శనివారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రామిడి రాజిరెడ్డి అధ్యక్షతన ఆ పార్టీ నాయకులు సమావేశమయ్యారు. ఉప ఎన్నికల్లో గంగాధరలో కాంగ్రెస్ అభ్యర్థిని పోటీలో ఉంచకుండా మృతి చెందిన పెరుక మల్లారెడ్డి కుటుంబసభ్యులకే మద్దతు ఇస్తున్నామని కేడీసీసీబీ డైరక్టర్ వెలిచాల తిర్మలరావు తెలిపారు. ఆచంపల్లిలో మాజీ సర్పంచి, కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌ను ఎంపీటీసీ సభ్యుడిగా గెలిపించాలని కోరారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు గనుకొండ బాబు, మాజీ ఎంపీపీ పడిదపల్లి కిషన్, సర్పంచి బత్తిని సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు అలువోజి నందయ్య, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

సర్వారెడ్డిపల్లి (గంగాధర): సర్వారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాటి అంజయ్య ఇటీవల ఆత్మహత్య చేసుకోగా బాధిత కుటుంబసభ్యులకు శనివారం జనవాహిని యువజన సంఘం సభ్యులు 50 కిలోల బియ్యం అందజేశారు. తెరాస మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, ఉపసర్పంచి ముద్దం రమేష్, యువజన అధ్యక్షుడు కరబూజ చంద్రశేఖర్, శ్రీనివాస్, తిరుపతి, జనార్దన్, తదితరులున్నారు.

చొప్పదండి

పందికుంటలో చోరీ

రామడుగు, న్యూస్‌టుడే: రామడుగు మండలంలోని షానగర్ అనుబంధ గ్రామమైన పందికుంటలోని మొగిలిపాలెం లచ్చయ్య ఇంటిలో శనివారం చోరీ జరిగింది. లచ్చయ్య అతని భార్య శంకరమ్మ ఉదయం 9గంటలకు వ్యవసాయ పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి రాగా ఇంటి తలుపులు, బీరువా తెరచి ఉండటంతో లోనికి వెళ్లి పరిశీలించగా పరుపు కింద దాచుకొన్న రూ. 15 వేల నగదు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. చోరీ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అధికారులకు డిప్యూటేషన్లు.. ఇన్‌ఛార్జి బాధ్యతలే

మల్యాల మండలంలో పలు కార్యాలయాల్లో ఇదే పరిస్థితి


మల్యాల మండల పరిషత్ కార్యాలయ భవనం

మల్యాల, న్యూస్‌టుడే: మల్యాల మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంఛార్జుల పాలన సాగుతోంది. ప్రధాన పోస్టుల్లో అధికారులను నియమించకుండా డిప్యూటేషన్లు, ఇన్‌ఛార్జి బాధ్యతలను కట్టబెడ్తూ నెట్టుకొస్తున్నారు. అదనపు బాధ్యతలతో కొందరు, డిప్యూటేషన్లపై మరికొందరు విధులు నిర్వహిస్తున్నారు. మల్యాల మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పరిస్థితిని పరిశీలిస్తే..

➡ మండల పరిషత్ కార్యాలయంలో గతంలో పనిచేసిన ఎంపీడీవోపై అట్రాసిటీ కేసు నమోదై సస్పెన్షన్‌కు గురయ్యారు. ఆయన స్థానంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా మల్హోత్రను నియమించారు. జగిత్యాల మండల ఈవోపీఆర్డీగా పనిచేసిన ఆయనను దాదాపు మూడు నెలల కిందట మల్యాల ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా నియమించారు. మండల పరిషత్‌లో పనిచేసే సూపరింటెండెంటు డిప్యూటేషన్లపై కొన్నేళ్లుగా కరీంనగర్ కలెక్టరేట్‌లో పనిచేస్తున్నట్లు సమాచారం.

➡ మండల విద్యాధికారి పోస్టులో కొన్నేళ్లుగా సీనియర్ ప్రధానోపాధ్యాయుడే ఇన్‌ఛార్జి ఎంఈవోగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇన్‌ఛార్జి ఎంఈవోగా పనిచేసి రెండు నెలల కిందటే పదవీ విరమణ పొందిన రాఘవరెడ్డి స్థానంలో మల్యాలలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.


గ్రామీణ నీటి విభాగం కార్యాలయానికి ఎప్పుడు చూసినా తాళమే

➡ డిసెంబరు నెలాఖరున పదవీ విరమణ పొందిన తహసీల్దారు శ్రీహరిరెడ్డి స్థానంలో పెగడపెల్లి తహసీల్దారు లక్ష్మారెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం మల్యాల రెవెన్యూ కార్యాలయానికి వెళ్లే దరఖాస్తుదారులను పెగడపెల్లి మండల కేంద్రానికి వెళ్లి తహసీల్దారుతో సంతకం చేయించుకోవాలని సిబ్బంది సూచిస్తున్నట్లు పలువురు దరఖాస్తుదారులు తెలిపారు.

➡ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు మహిళా వైద్యులకుగాను వారిలో ఒకరు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లగా మరొక వైద్యురాలు వైద్యారోగ్య కోటాలో పీజీ ఉన్నత చదువులు చదవడానికి వెళ్లడంతో రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో వెల్గటూరు ఆసుపత్రి వైద్యుడు అరుణ్‌కుమార్ డిప్యూటేషన్‌పై మల్యాల ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నారు.

➡ మండల కేంద్రంలోని గ్రామీణ నీటి విభాగంలో మొన్నటి వరకూ పని చేసిన ఏఈఈ మోనిక క్యాసీ విభాగానికి బదిలీపై వెళ్లగా ఆమె స్థానంలో కొడిమ్యాల ఏఈఈకి అదనపు బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. దీంతో మండలంలోని ఆయా గ్రామాలకు సరఫరా అయ్యే రక్షిత నీటి పథకం నిర్వహణ ప్రశ్నార్థకంగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. కార్యాలయానికి ఎప్పుడూ వెళ్లినా తాళం వేసి ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు.

➡ మండల వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న ఏవో అనూష కూడా మంథనికి బదిలీపై వెళ్లనున్నట్లు కార్యాలయంలో పనిచేస్తున్న ఏఈవోలు తెలిపారు. ఆమె బదిలీపై వెళితే కొడిమ్యాల వ్యవసాయ అధికారికి అదనపు బాధ్యతలు అప్పగించవచ్చని సమాచారం. ఇప్పటికే కార్యాలయంలో పనిచేస్తున్న నలుగురు వ్యవసాయ విస్తరణాధికారుల్లో ఇద్దరు మాత్రమే మండలంలో పనిచేస్తున్నారు. మహిళా ఏఈవోల్లో ఒకరు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లగా మరొకరు డిప్యూటేషన్‌పై జగిత్యాలకు బదిలీ అయ్యారు. కార్యాలయానికి అటెండరును కూడా నియమించకపోవడంతో అధికారులే ప్రతి నెలా సొంతంగా డబ్బులు చెల్లిస్తూ ఓ వ్యక్తిని నియమించుకున్నారు. రెగ్యూలర్ అటెండరు లేకపోవడం వల్ల వ్యవసాయ అధికారులు కార్యాలయ పని కోసం లేదా క్షేత్రస్థాయి పర్యటనకు వెళితే కార్యాలయానికి తాళం వేసి ఉంటుంది.

➡ కొండగట్టు అంజన్న ఆలయంలో డిప్యూటి కమిషనరు


మండల రెవెన్యూ కార్యాలయం

హోదాలో కార్యనిర్వాహణాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న అమరేందర్‌కు అదనంగా కరీంనగర్ దేవాదాయశాఖ సహాయ కమిషనరుగా అదనపు బాధ్యతలు అప్పగించడం గమనార్హం. అదనపు బాధ్యతలతో అసలు విధులకు సరైన న్యాయం చేయకలేకపోతున్నట్లు కొందరు అధికారులు పేర్కొంటుండగా, ఇన్‌ఛార్జి బాధ్యతలు, డిప్యూటేషన్లతో మరో చోట పనిచేస్తుండటంతో వివిధ పనుల కోసం ఆయా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పనులు జరగడంలేదని ప్రజలు వాపోతున్నారు.

రెగ్యులర్ అధికారులను నియమించేలా కృషి చేస్తా

శోభారాణి, జడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మల్యాల

మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల ఇన్‌ఛార్జుల పాలన, డిప్యూటేషన్ల కారణంగా సామాన్య ప్రజానీకం అసౌకర్యానికి గురవుతున్న మాట వాస్తవమే. ఈ విషయమై జడ్పీ ఛైర్‌పర్సన్ ,జిల్లా పాలనాధికారి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ కార్యాలయాల్లో రెగ్యులర్ అధికారులను నియమించేలా కృషి చేస్తా. ఆయా కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా.


మండల వ్యవసాయ అధికారి కార్యాలయం

ఎమ్మెల్యే పర్యటన నేడు

కొడిమ్యాల, న్యూస్‌టుడే: ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం ఎమ్మెల్యే బొడిగె శోభ ఆదివారం మండలంలో పర్యటించనున్నట్లు తెరాస మండలాధ్యక్షుడు సురుగు శ్రీనివాస్ తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 11గంటలకు నాచుపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ, 12గంటలకు మండల కేంద్రంలో నూతన వైశ్య సంఘం భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని శ్రీనివాస్ కోరారు.


కాశీరాం కుటుంబీకులను పరామర్శిస్తున్న సత్యం

బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ

తిప్పాయిపల్లి(కొడిమ్యాల), న్యూస్‌టుడే : మండలంలోని తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన గట్ల హన్మంతారెడ్డి, జెట్టి చిన్న కాశీరాం ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడిపల్లి సత్యం శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కాశీరాం కుటుంబసభ్యులకు 50కిలోల బియ్యంను విరాళంగా అందజేశారు. నాయకులు మ్యాకల మల్లేశం, తోట్ల చంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

గురుస్వామికి సన్మానం


గురుస్వామిని సన్మానిస్తున్న దృశ్యం

మల్యాల, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని జడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ శోభారాణి ఇంటిలో అయ్యప్ప దీక్షాపరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురుస్వామి లక్ష్మినారాయణను శోభారాణి కుమారుడు పృథ్వీరాజ్ సన్మానించి దీక్షాపరులకు భిక్ష ఏర్పాటు చేశారు.

దిష్టిబొమ్మ దహనం చేయడం సరికాదు

బీర్‌పూర్: ప్రతిపక్ష నేత దిష్టిబొమ్మను దహనం చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం బీర్‌పూర్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలో ఉండగా అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఎర్రచెరువు కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. ప్రస్తుతం రోళ్లవాగు ఆధునికీకరణతో బుగ్గ ఊట అందులో పోతున్నందున చెక్ డ్యాం అవసరం లేకుండా నేరుగా ఎర్రచెరువులోకి మళ్లించే వీలుందని దీని దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాల్సిన అధికార పార్టీ నాయకులు అలా చేయకుండా విమర్శలు చేస్తున్నారన్నారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు భూక్య సరళ, మండల ఉపాధ్యక్షుడు కొండ్ర రాంచందర్‌రెడ్డి, గుడిసె జితేందర్, మాసర్తి రమేష్, బైరవేని ఆంజనేయులు, బదినపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు చర్యలతోనే దిగుబడి

బీర్‌పూర్, న్యూస్‌టుడే: వరిసాగులో ముందస్తుగా చర్యలు చేపట్టినప్పుడే రోగాలు రాకుండా ఉండటమే కాకుండా దిగుబడులు అధికంగా సాధించుకోవచ్చని వ్యవసాయాధికారి అనూష పేర్కొన్నారు. శనివారం బీర్‌పూర్ మండలంలోని కొల్వాయిలో రైతులతో పంటలలో మెలకువలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

నిరంతర విద్యుత్తు సరఫరా చారిత్రక ఘట్టం

రామడుగు, న్యూస్‌టుడే: వ్యవసాయానికి కోతల్లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయడం చారిత్రక ఘట్టమని జడ్పీటీసీ సభ్యురాలు వీర్ల కవిత అన్నారు. శనివారం రామడుగు అంబేడ్కర్ కూడలి సమీపంలో కేసిఆర్, మంత్రుల చిత్రపటాలకు తెరాస రైతు సంఘం నాయకులతో కలిసి ఆమె క్షీరాభిషేకం చేశారు. కనురెప్పవాల్చినంత సమయం కూడా కోతలు లేని విద్యుత్ సరఫరా కేసీఆర్ చొరవతోనే సాధ్యమైందన్నారు. ఎంపీపీ కిష్టారెడ్డి, కరుణాకర్, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్, విష్ణు, సలావుద్దీన్, వీరయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


క్షీరాభిషేకం చేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు కవిత

కొనసాగుతున్న విద్యుత్తు లైన్ల మార్పిడి

రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డులో రహదారి విస్తరణ పనుల్లో భాగంగా గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న విద్యుత్తు లైన్ మార్పిడి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే శివాజీ చౌక్ నుంచి సర్దార్ పటేల్ విగ్రహం వరకు పనులు పూర్తి కాగా నేడు గాంధీ చౌక్ ప్రాంతంలో పనులు చేపట్టనున్నారు. పట్టణంలోని హనుమాన్ నగర్, గాంధీ చౌక్, సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు రాయికల్ విద్యుత్తు ఉపకేంద్రం ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

ఆయుత ధర్మదీక్షకు తరలిరావాలి

సారంగాపూర్: సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరతూ చేపట్టిన ఆయుత ధర్మ దీక్షకు ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలిరావాలని సీపీఎస్ పోరాట సమితి నాయకులు కోరారు. ఈనెల 7న సిద్దిపేట జిల్లా గజ్వేల్ నిర్వహించే ఆయుత ధర్మ దీక్షకు రావాలని కోరుతూ మండలంలోని పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. దీక్ష గోడపత్రికను ఎంఈవో కాంతయ్య, ప్రధానోపాధ్యాయుడు పూసారం, శాంతలు ఆవిష్కరించారు. సంఘం నాయకులు విజయ్‌కుమార్, సర్వ సతీష్, నాగరాణి, రాజేశ్, నరేందర్, మిరాజ్‌మిర్జా, శశికుమార్ పాల్గొన్నారు.

పాలకవర్గం పదవీ కాలం పొడిగింపు

గంగాధర, న్యూస్‌టుడే : గంగాధర వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవీ కాలం మరో ఆరు నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ (జీవో నంబర్ 13) చేసింది. కొండన్నపల్లి గ్రామానికి చెందిన రేండ్ల పద్మ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలిగా, నారాయణపూర్‌కు చెందిన ఎండీ నజీర్ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. 27.6.2017న పాలకవర్గాన్ని నియమించగా ఏడాదికి అంటే 27.6.17తో వారి పదవీ కాలం ముగిసింది. అయితే అప్పుడే మొదటిసారి పదవి కాలం మరో ఆరు నెలలపాటు పొడిగించారు. రెండో సారి పదవీ కాలం పొడిగించగా 27.12.17 నుంచి మరో ఆరు నెలలపాటు ఇదే పాలకవర్గం కొనసాగనుంది.

ధర్మపురి

నేడు విధుల్లో చేరనున్న ఎంపీడీవో

ధర్మారం: ధర్మారం ఎంపీడీవోగా నియమితురాలైన జి.రాధ సోమవారం విధుల్లో చేరనున్నారు. ప్రస్తుతం సుల్తానాబాద్ ఈవోపీఆర్డీ జి.చంద్రప్రకాష్ డిప్యూటేషన్‌పై ధర్మారం ఈవోపీఆర్డీగా, ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కాగా ఆయనను ధర్మారం ఈవోపీఆర్డీగా కొనసాగాలని స్థానిక నాయకులు కోరుతున్నారు. ఆయన మరో అయిదు నెలల్లో ఉద్యోగ విరమణ చేయనున్నారు.

ప్రధానోపాధ్యాయుడి మృతికి సంతాపం

దొంగతుర్తి(ధర్మారం): దొంగతుర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లోక రాజేశ్వర్‌రెడ్డి శుక్రవారం చొప్పదండిలోని బావిలో ప్రమాదవశాత్తు జారి పడి నీట మునిగి మృతి చెందాడు. ఈ విషయం శనివారం ఉదయం వెలుగు చూసింది. రాజేశ్వర్‌రెడ్డి మృతికి సంతాప సూచకంగా శనివారం పాఠశాలకు సెలవు ప్రకటించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంతాపం తెలిపారు.

నిర్లక్ష్య ఫలితం.. వృథాగా పథకం

పది పాఠశాలల్లో జలమణి పరికరాల ఏర్పాటు ◆ రూ.4 లక్షలు వెచ్చించినా ఒక్క చోట కూడా అందని శుద్ధజలం

న్యూస్‌టుడే, పెగడపల్లి: నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో పది పాఠశాలల్లో విద్యార్థులకు శుద్ధ జలం అందించాలన్న సమున్నత లక్ష్యం నీరుగారిపోతోంది. ఎనిమిదేళ్ల క్రితం ఏర్పాటు చేసిన జలమణి పథకం పూర్తి స్థాయిలో విఫలమైంది. ఒక్కో పాఠశాలకు రూ.40 వేల చొప్పున పది పాఠశాలల్లో రూ.4 లక్షల నిధులు కేటాయించి ప్రభుత్వం పనులు పూర్తి చేసింది. అయితే నాసిరకం పరికరాలు బిగింపు, నిర్వహణ లోపం పిల్లల పాలిట శాపంగా మారాయి. ఈ పథకం ప్రస్తుతం ఎక్కడా పని చేయకపోవడంతో చేతిపంపులు, మోటారు పంపుల ద్వారా నేరుగా వచ్చే నీరే విద్యార్థులకు దిక్కవుతోంది. నాసిరకం పరికరాలు అమర్చిన గుత్తేదారుకు, కమీషన్లు తీసుకున్న యంత్రానికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరిందే తప్ప విద్యార్థులకు ఏ మాత్రం ప్రయోజనం లేకుండా పోయింది.



పెగడపల్లిలో నిరుపయోగంగా జలమణి నీటి ట్యాంకు



మినీ ట్యాంకు వద్ద శుద్ధి నీటిని తాగుతున్న విద్యార్థులు

ఎక్కడెక్కడ ఏర్పాటు!

పెగడపల్లి మండలంలోని అయితుపల్లి, పెగడపల్లి, వెల్గటూరు మండలంలోని ఎండపల్లి, పాతగూడూరు, వెల్గటూరు, గొల్లపల్లి మండలంలోని గొల్లపల్లి, గుంజపడుగ, ధర్మారంలోని దొంగతుర్తి, మేడారం, ధర్మారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో జలమణి పథకాన్ని ఏర్పాటు చేశారు. ధర్మపురి, బుగ్గారం మండలాల్లో ఏ పాఠశాలలోనూ ఈ పథకం అమలు కాలేదు. పథకం కోసం 2009 సంవత్సరంలో రూ.40 వేల చొప్పున డిపెప్ నిధులు కేటాయించారు.

నాసిరకం పనులు.. ఆపై నిర్వహణ లోపం

ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ పర్యవేక్షణలో జలమణి పథకం పనులను గుత్తేదారుకు అప్పగించారు. నిధులు మంజూరైన తర్వాత ఏడాది ఆలస్యంగా 2010లో పనులు పూర్తి చేశారు. రెండు సింథటిక్ ట్యాంకులు, శుద్ధ జల పరికరాలు, విద్యార్థులు నీరు పట్టుకుని తాగేందుకు అవసరమైన నాలుగు కుళాయిలు ఏర్పాటు చేసి పథకాన్ని ప్రారంభించారు. ఒక్కో పాఠశాలలో పథకం ప్రారంభించేందుకు ఏడాదికి పైగా కాలం పట్టింది. కాగా నాసిరకం పనులు, నిర్వహణ లోపం కారణంగా దాదాపు అన్ని పాఠశాలల్లో పథకాలు మూడు నాలుగు నెలలు మాత్రమే పని చేశాయి. ఆ తర్వాత పరికరాలు చెడిపోయాయి. నిర్వహించాల్సిన గుత్తేదారు పట్టించుకోకపోవడంతో సాంకేతిక లోపాలు తలెత్తి విద్యార్థులకు రక్షిత నీరు అందని ద్రాక్షగానే మారింది.

బోరు నీరే దిక్కు

జలమణి అమలును పర్యవేక్షించాల్సిన కాంట్రాక్టరు, అధికారులు పట్టింపు లేకుండా వ్యవహరించడంతో పథకం మూలనపడింది. దీంతో పాఠశాలల్లో విద్యార్థులు బోరు నీటినే తాగుతున్నారు. ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉన్న గ్రామాల్లో అదే నీటిని శుద్ధి చేయకుండానే విద్యార్థులు తాగాల్సి వస్తోంది. చిన్నారుల సంక్షేమానికి రూ.కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ప్రకటించుకునే పాలకులు కనీస అవసరమైన తాగునీటి శుద్ధిపై పట్టించుకోకపోవడం గమనార్హం.

ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు

అంజారెడ్డి, మండల విద్యాధికారి

పెగడపల్లి పాఠశాలలో ఏర్పాటు చేసిన పథకం కేవలం రెండు నెలలు మాత్రమే పనిచేసింది. నిర్వహణ చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఎన్నిమార్లు కోరినా పట్టించుకోలేదు. వేలాది రూపాయలు వెచ్చించినప్పటికీ చిన్నారులకు ఏమాత్రం ప్రయోజనం లేకుండా పోయింది. ఇప్పటికైనా పథకం పని చేసేలా చూస్తే చిన్నారులకు మేలు జరుగుతుంది.

బోరునీటితోనే దాహార్తి తీర్చుకుంటున్నాం

మానస, పెగడపల్లి విద్యార్థిని



పాఠశాల విద్యార్థులకు తాగునీటి వసతి కోసం ఏర్పాటు చేసిన ట్యాంకు నుంచి శుద్ధ జలం అందడం లేదు. కొందరు విద్యార్థులు ఇళ్ల నుంచి సీసాల్లో తీసుకొచ్చి తాగుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శుద్ధ సౌకర్యం కల్పించాలి.

అయిదేళ్లుగా గదిలోనే వృథా

శివసాయి, పెగడపల్లి విద్యార్థి



జలమణి పథకం ట్యాంకు అయిదేళ్లుగా గదిలోనే వృథాగా ఉంటోంది. విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన నీటి పథకం పనిచేసేలా చూడాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. శుద్ధజలం విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలి.

ధర్మారం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి: చీఫ్‌విప్



ధర్మారం బస్టాండును పరిశీలిస్తున్న చీఫ్‌విప్ ఈశ్వర్

ధర్మారం, న్యూస్‌టుడే: ధర్మారం పట్టణ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. శనివారం అపరిశుభ్రంగా ఉన్న బస్టాండు పరిసరాలను ఆయన పరిశీలించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో స్థానిక నాయకులతో సమస్యలపై చర్చించారు. బస్టాండులో మరుగుదొడ్ల మరమ్మతు, ఇతర వసతుల ఏర్పాటుకు ఇప్పటికే రూ.20 లక్షలు కేటాయించగా, మరో రూ.20 లక్షలు కేటాయిస్తామని చీఫ్‌విప్ పేర్కొన్నారు. ప్రయాణ ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మిస్తామని వివరించారు. ఇందుకుగాను వీలైనంత త్వరగా బస్టాండుకు చుట్టూ సరిహద్దులు గుర్తించాలని ఆర్‌ఐ సమ్మయ్యను సూచించారు. ప్రస్తుతం ప్రాంగణం ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు, ముళ్లపొదలను తొలగించాలని, పరిశుభ్రంగా మార్చాలని ఎస్సై కోట బాబూరావుకు సూచించారు. శ్మశానవాటిక, డంపింగ్ యార్డు, స్మశాన వాటిక నిర్మాణాలు చేపట్టాలని ఉపాధిహామీ ఏపీవో రవికి సూచించారు. పంచాయతీ తీర్మానాలు ఇస్తే వెంటనే పనులు ప్రారంభిస్తామని ఏపీవో తెలిపారు. ధర్మారం మండలానికి సాగునీరందించే ఎస్సారెస్పీ డి83బి కాలువకు రావాల్సినంత ప్రవాహాన్ని ఎనిమిది రోజులు నిరంతరంగా వదలాలలని డీఈఈ మధుసూదన్‌రెడ్డికి సూచించారు. ధర్మారంలో ఈఆర్వో కార్యాలయం మంజూరైందని, పంచాయతీరాజ్ అతిథిగృహంలో విద్యుత్తు శాఖ ఈఆర్వో కార్యాలయం, ఏడీఈ కార్యాలయం త్వరలోనే ప్రారంభిస్తామని వివరించారు. వైస్ ఎంపీపీ నార ప్రభాకర్, మాజీ సర్పంచి పుస్కూరి జితేందర్‌రావు, దేవి జనార్ధన్, కాడె సూర్యనారాయణ, ఎండి.రఫీ, ఒడ్నాల శంకరయ్య, మండలతెరాస అధ్యక్షుడు గుర్రం మోహన్‌రెడ్డి, పాక వెంకటేషం, హఫీజ్, నాగరాజు, సలమోద్దీన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ పాఠశాలలో విజిలెన్స్ అధికారుల తనిఖీ

ధర్మపురి గ్రామీణం, న్యూస్‌టుడే: మగ్గిడిలోని మైనార్టీ గురుకుల పాఠశాలను విజిలెన్స్ అధికారులు నసీమ్ హైమద్, మసూద్ అలీ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదిలో ఉన్న సామగ్రి నాణ్యతను పరిశీలించారు. భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తాగునీటి సరఫరా, మరుగుదొడ్లు, మూత్రశాలలను పరిశీలించారు. విద్యార్థులకు తలెత్తుతున్న అనారోగ్య సమస్యలపై ఆరోగ్య పర్యవేక్షకురాలిని ప్రశ్నించారు. పాఠశాల రికార్డులను తనిఖీ సంతృప్తికరంగా ఉన్నట్లు తెలిపారు. అధికారుల వెంట జిల్లా అకాడమిక్ కో ఆర్డినేటర్ రాజు, ప్రిన్సిపల్ మోహన్ తదితరులున్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

అభివృద్ధి పనులను వేగిరం చేయాలి

పెగడపల్లి, న్యూస్‌టుడే: మండలంలో ఉపాధిహామీ పథకం ద్వారా చేపడుతున్న డంపింగ్ యార్డులు, శ్మశానవాటికల నిర్మాణ పనులు వేగిరపరచాలని ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ క్షేత్ర సహాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 26 లోగా 80 శాతం పన్నుల వసూళ్ల లక్ష్యాన్ని పూర్తి చేయాలని, ఉపాధిహామీ పనులను పెంచి ఎక్కువ మంది కూలీలకు ఉపాధి కల్పించాలని పేర్కొన్నారు. చురుగ్గా పనిచేస్తూ, మంచి ఫలితాలు సాధించే ఉద్యోగులను గణతంత్ర దినోత్సవం రోజున సన్మానిస్తామని పేర్కొన్నారు.

ఉత్తేజం కార్యక్రమానికి రూ.60 వేల విరాళం

గొల్లపల్లి, న్యూస్‌టుడే: పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధన కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండగా ఉత్తేజం కార్యక్రమం కింద విద్యార్థులకు అల్పాహారం అందించడానికి మండలంలోని 12 ఉన్నత పాఠశాలలకు ఒక్కో పాఠశాలకు రూ.5 వేల చొప్పున మొత్తం రూ.60 వేలను జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు విరాళంగా అందజేశారు. శనివారం మల్లన్నపేట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఓనమాలు కార్యక్రమానికి హాజరైన ఆయన ఎంఈవోకు అందిచారు.

విద్యార్థుల అల్పాహారానికి విరాళం

గొల్లపల్లి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులలో భాగంగా విద్యార్థులకు అందించే అల్పాహారం కార్యక్రమానికి గొల్లపల్లి ఉపసర్పంచి కనుకుట్ల లింగారెడ్డి శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు రూ.5 వేలు విరాళంగా అందజేశారు. ప్రధానోపాధ్యాయులు గంగాధర్, నాయకులు గురిజెల బుచ్చిరెడ్డి, క్యాస సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సేంద్రీయ వ్యవసాయం గురించి వివరిస్తున్న అధికారులు

ఆదర్శ పాఠశాల విద్యార్థుల క్షేత్ర స్థాయి పర్యటన

దొంతాపూర్(ధర్మపురి గ్రామీణం): మగ్గిడి ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఒకేషనల్ విద్యలో భాగంగా మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం శివ్వారం గ్రామంలో ఓ ఆదర్శ రైతు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. వ్యవసాయ క్షేత్రంలో మామిడి, పూల మొక్కలతో పాటు తదితర పంటలను పరిశీలించారు. పాఠశాల నుంచి వెళ్లిన వంద మంది విద్యార్థులకు సంబంధిత క్షేత్రానికి చెందిన రైతు అక్కడి వ్యవసాయాధికారులు పంటల సాగు విధానంపై వివరించారు. సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే లాభాలు, దిగుబడులు తదితర అంశాల గురించి రైతు వివరించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించాలి

ధర్మారం, న్యూస్‌టుడే: ఈ నెల 20న శ్రీమార్కండేయ స్వామి జయంతిని ఘనంగా నిర్వహించాలని మార్కండేయ మాలధారణ దీక్షల గురుస్వామి చిలుక నర్సప్ప పేర్కొన్నారు. శనివారం పద్మశాలి సంఘం కమిటీ ప్రతినిధులతో కలసి నందిమేడారంలోని మార్కండేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ నెల 9 నుంచి మాలధారణ దీక్షలు ప్రారంభమవుతాయని వివరించారు. జయంతి రోజున ప్రభుత్వం సెలవు ప్రకటించాలని ఆయన డిమాండు చేశారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో గురుస్వామిని సన్మానించారు. ధర్మారం శాఖ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సామల రాజన్న, గౌరవ అధ్యక్షుడు గోనె దేవయ్య, కుంట రాజు, దేవసాని సత్యం, పిట్టల కుమార్, తన్నీరు రమాకాంత్, బుదారపు వేణు, గౌర నంబయ్య, బైరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



గురుస్వామిని సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

గొల్లపల్లి, న్యూస్‌టుడే: గొల్లపల్లి మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన ఎస్‌కే.చాంద్‌బీ అనారోగ్యానికి గురి కాగా వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.17500 మంజూరయ్యాయి. శనివారం ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ కరీంనగర్‌లోని తన నివాసంలో లబ్ధిదారులకు సహాయనిధి చెక్కు అందించారు. కార్యక్రమంలో సర్పంచి ఎరవేని రమేష్, నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ధర్మపురి

7న చాకలి పోరు గర్జన

పెగడపల్లి, న్యూస్‌టుడే: రజకులను ఎస్సీలుగా గుర్తించాలని కోరుతూ ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న చాకలి పోరు గర్జనను విజయవంతం చేయాలని రజక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పోచంపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. చాకలి ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఉంటుందని చెప్పారు.

కాలువలు శిథిలం.. సమస్యలు యథాతథం

ఎస్సారెస్పీ కాలువల ద్వారా ఆయకట్టుకు సాగునీరందేనా? ● ధర్మపురి డివిజన్ పరిధిలో చివరి భూములకు తప్పని కడగండ్లు

న్యూస్‌టుడే, ధర్మపురి: వారబందీ ప్రకారం ఎస్సారెస్పీ కాలువల ద్వారా యాసంగికి సాగునీరందించే పనులకు ప్రభుత్వం ఉపక్రమించింది. కాగా కాలువలన్నీ పూర్తిగా శిథలమైన నేపథ్యంలో చివరి భూములకు సాగునీరందించడం గగనంగా మారింది. దీంతో పాటు చెరువులు, కుంటల్లోకి డి/53 ప్రధాన కాలువల ద్వారా నేరుగా సాగునీరందిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు. ప్రస్తుతం రంగపేట ప్రధాన కాలువ డి/53 కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేస్తున్నారు. ధర్మపురి, సారంగాపూర్, వెల్గటూర్, బుగ్గారం మండలాల పరిధిలోని 10 వేల ఎకరాలకు సాగునీటిని అందించేలా డి/53 ప్రధాన కాలువల ద్వారా నీటిని విడుదల చేశారు. అయితే ప్రధాన కాలువ బాగున్నా, ఉప కాలువలన్నీ పూర్తిగా పిచ్చిమొక్కలు, గండ్లతో పూడుకుపోయాయి. చాలా గ్రామాల్లో పిల్ల కాలువలు నామ రూపాల్లేకుండా పోయాయి. ప్రస్తుతం వరి నార్లు పోస్తుండగా కాలువల ద్వారా పల్లెల్లోని చెరువులు, కుంటల్లోకి నీటిని విడుదల చేస్తే యాసంగి పంటలతో పాటు వేసవిలో పశువుల దాహార్తి తీరుతుందని భావిస్తున్నారు.



బుగ్గారం వద్ద డి/53 ప్రధాన కాలువల నుంచి సాగునీటి సరఫరా

చెరువులు నింపితేనే ఫలితం

ధర్మపురి వ్యవసాయ డివిజన్ పరిధిలో ఈ యాసంగిలో దాదాపు 10,328 హెక్టార్లలో వరి సాగు చేస్తున్నారు. మరో వారం పది రోజుల్లో పూర్తి స్థాయిలో సాగునీటి అవసరాలుంటాయి. డివిజన్‌లోని ఆరు మండలాల్లో డి/53 ప్రధాన కాలువ విస్తరించి ఉంది. 5 రోజులుగా డి/53 ప్రధాన కాలువల ద్వారా నీటిని వదులుతున్నారు. ఈ కాలువల ద్వారా నీరు వెల్గటూర్, స్తంభంపల్లి వరకు చేరాలి. కాగా చాలా చోట్ల కాలువకు గండ్లు పడటంతో పరిస్థితి అధ్వానంగా మారి, నీరంతా వృథాగా పోయే అవకాశముంది. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 350కి పైగానే జలవనరులున్నాయి. వీటిలో 36 వరకు ప్రధాన చెరువులున్నాయి. ఈ చెరువుల్లో కనీసం సగం వరకు ఎస్సారెస్పీ నీటిని నింపినా రైతులకు ఒనగూరే ప్రయోజనం అధికంగా ఉంటుందని భావిస్తున్నారు. అవసరం అంతగా లేని సమయాల్లో నీటిని వదలడం, అవసరమైన సమయాల్లో నీటిని వాడకపోవడం తోనే ఈ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని భావిస్తున్నారు. డివిజన్ ఎస్సారెస్పీ అధికారులు మొదట రైతులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి సాగునీటి అవసరాల దృష్ట్యా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



దొంతాపూర్‌కు నీటిని తరలించే కాలువ దుస్థితి

పూర్తి స్థాయిలో సాగునీటిని అందించాలి



లింగయ్య, రైతు

గత ఖరీఫ్‌లో వరికి దోమపోటు ఇతర తెగుళ్లతో భారీగా రైతులు నష్టపోయారు. యాసంగిలో పెద్ద ఎత్తున వరి నార్లు పోసుకొని దుక్కులు సిద్ధం చేస్తున్నారు. ఎస్సారెస్పీ నీటిని అరకొరగా కాకుండా పూర్తి స్థాయిలో విడుదల చేయాలి. దీంతో రైతుల ఇబ్బందులు తొలగిపోతాయి.

నామమాత్రంగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

వెల్గటూరు, న్యూస్‌టుడే: కోటిలింగాలలో పర్యాటక శాఖ పడవ ప్రయాణం ప్రారంభం నేపథ్యంలో శనివారం జరగాల్సిన వెల్గటూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నామమాత్రంగా ముగిసింది. ఎంపీపీ శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రారంభమైన సమావేశం ఎజెండా అంశాల ప్రకారం చర్చించి ముగించారు. నెల రోజులుగా బోటింగ్ ప్రారంభోత్సవం వాయిదా పడుతుండటంతో మంత్రి ఈటల రాజేందర్ ఇచ్చిన సమయం మేరకు ప్రారంభానికి చర్యలు చేపట్టారు. దీంతో సర్వసభ్య సమావేశం ప్రాధాన్యం కోల్పోయింది. ప్రజాప్రతినిధులు హాజరు రిజిస్టరులో సంతకాలు చేసి పలు అంశాలు చర్చించి సమావేశాన్ని ముగించారు. ఈవోపీఆర్డీ రాజేశ్వరి, తహసీల్దారు రాజేశ్, వివిధ శాఖల అధికారులు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగిన యువకుడు మృతి



మల్లేశ్(పాతచిత్రం)

గొల్లపల్లి, న్యూస్‌టుడే: పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన కాలువ మీనయ్య, చంద్రవ్వ దంపతుల కొడుకు మల్లేశ్(29) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. డిసెంబరు 30న మామ కాలికి గాయం కావడంతో భార్య రజితను పుట్టింటికి పంపించిన మల్లేశ్ రాత్రి 11 గంటల సమయంలో పురుగుల మందు తాగాడు. అనంతరం ఇంటి బయటకు వచ్చి పొరుగు వారిని చెప్పడంతో జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలిచంఆరు. అక్కడి నుంచి ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా కరీంనగర్‌కు తీసుకెళ్లాలని సూచించారు. కరీంనగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో వారం రోజుల పాటు చికిత్స పొందిన అనంతరం పరిస్థితి విషమించడంతో శుక్రవారం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలిచారు. కాగా శనివారం మల్లేశ్ మృతి చెందాడు. మృతుడికి భార్య ఉంది. తనకున్న రెండెకరాల పొలంతో పాటు రెండేళ్లుగా ఇతరుల భూమి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్న మల్లేశ్‌కు ఎవరితోనూ గొడవలు లేవని స్థానికులు తెలిపారు. అతడి మృతికి కారణాలు తెలియరాలేదు.

బాలల హక్కులను హరిస్తే కఠిన చర్యలు

ధర్మపురి, న్యూస్‌టుడే: బాలల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమలను చేపడుతోందని, వారి హక్కులను కాలరాస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బాలల హక్కుల వేదిక ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు వలుస సుభాష్ అన్నారు. ధర్మపురిలో శనివారం బాలల హక్కుల ప్రజావేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలతో ఎవరూ పనులు చేయించవద్దని, నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకునేలా పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వం పిల్లల హక్కుల కోసం టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసిందని, 1098కి సమాచారం అందించాలని కోరారు. బాలల హక్కుల ప్రజావేదిక జిల్లా కమిటీల నిర్మాణం చేస్తున్నట్లు, రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పిడిశెట్టి రాజు, జిల్లా కో కన్వీనర్ మ్యాన సంతోష్‌కుమార్, వేముల నరేష్, చల్ల మనోజ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలుకుతున్న అర్చకులు, ఆలయ వర్గాలు



కోలాట ప్రదర్శనతో స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

కోటిలింగాల ఆలయంలో ప్రత్యేక పూజలు

వెల్గటూరు, న్యూస్‌టుడే: కోటిలింగాలలో బోటింగ్ ప్రారంభం సందర్భంగా శనివారం వచ్చిన మంత్రి ఈటల రాజేందర్, చీఫ్‌విప్ ఈశ్వర్‌కు మండల ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామ శివారు నుంచి డప్పు చప్పుళ్లు, మహిళల బతుకమ్మలు, బోనాలు, విద్యార్థుల కోలాటాలతో పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. నేరుగా ఆలయంలోకి వెళ్లగా ఆలయ వర్గాలు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం కాశీ శివలింగ దర్శనం అనంతరం గర్భగుడిలో మంత్రి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వచనాలు పలికారు. అనంతరం సభా వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన పార్టీ పతాకాన్ని మంత్రి ఆవిష్కరించారు.



బతుకమ్మలు, బోనాలతో జడ్పీటీసీ సభ్యురాలు సహా మహిళా ప్రజాప్రతినిధులు

సంఘాలు-కార్యవర్గాలు

గొల్లపల్లి, న్యూస్‌టుడే: బీసీ విద్యార్థి సంఘం నూతన కార్యవర్గాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల మహిపాల్ ఆధ్వర్యంలో నియమించినట్లు సంఘం సభ్యులు తెలిపారు. అధ్యక్షులుగా గాలి సంతోష్, మండల కన్వీనర్‌గా దాసరి సాయికుమార్, ఉపాధ్యక్షుడిగా మూహసీన్, ప్రధానకార్యదర్శిగా దూడ నరేష్, కార్యదర్శిగా సతాళ్ల మహిఏష, కొండ రామ్‌చరణ్, సలహాదారుగా సందెవేని అనీల్, సభ్యులుగా పోలగాని ఉమేష్, ఇందూరి నీరంతజనచారి, మారుపాక లింగబాబు, అంకం సతీష్‌ను నియమించినట్లు తెలిపారు.

రహదారి నిర్మాణం పనులు ప్రారంభం

పెగడపల్లి : పెగడపల్లి మండలకేంద్రంలో కూడలి నుంచి పాఠశాలకు వెళ్లే దారిలో ఉన్న తాగునీటి ప్లాంటు నుంచి పాతవాడ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు కొత్తగా నిర్మించనున్న మురుగు కాలువ, రహదారి నిర్మాణం పనులు శనివారం ప్రారంభమయ్యాయి. వాగును నీటి కాలువగా మార్చి పక్కనున్న స్థలాన్ని రహదారిగా ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచి తాటిపాముల రాజు, ఉపసర్పంచి బొమ్మెన స్వామి తెలిపారు. రహదారి పనుల కోసం ప్రభుత్వం రూ.15 లక్షలు మంజూరు చేయగా, మురుగు కాలువ కోసం 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.9 లక్షలు కేటాయించారు. పనులు పూర్తయితే రెండు కాలనీల చుట్టూ కి.మీ.కు పైగా దూరం తిరిగి వెళ్లే సమస్య తప్పుతుంది.



దర్శనానికి బారులు తీరిన భక్తులు

ధర్మపురి దేవస్థానంలో భక్తుల రద్దీ

ధర్మపురి, న్యూస్‌టుడే: ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. పుష్యమాసం శనివారం కావడంతో వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం గోదావరిలో పవిత్ర స్నానాలను ఆచరించిన భక్తులు అనంతరం స్వామివారి దర్శనానికి బారులు తీరారు. స్వామివారి నిత్య కళ్యాణోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కాగా శనివారం ఆలయానికి రూ.93,656 ఆదాయం సమకూరిందని ఈవో ఎన్.సుప్రియ తెలిపారు.

గుంతలు పూడ్చారు.. ప్రమాదాలు నివారించారు



బూరుగుపల్లె వద్ద జాతీయ రహదారిపై తారు వేసిన దృశ్యం

న్యూస్‌టుడే, ధర్మపురి గ్రామీణం: 'గుంతల మయం.. ప్రమాదాలే నిత్యం' శీర్షికన ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి జాతీయ రహదారుల శాఖ అధికారులు స్పందించారు. ధర్మపురి మండలంలోని బూరుగుపల్లె, రాయపట్నం వద్ద గల జాతీయ రహదారిపై నుంచి ఎత్తిపోతల పథకాల పైపులైన్ కోసం తవ్వడంతో రహదారిపైన నిలువుగా గుంతలాగా ఏర్పడటంతో గుంతను కంకరతో పూడ్చి తారుతో సరి చేశారు. ఆక్సాయిపల్లె, రాయపట్నం చౌరస్తాతో పాటు పలు ప్రదేశాల్లో గుంతలను పూడ్చి తారు వేశారు. దీంతో గుంతల వల్ల వాహనదారులు పడుతున్న తీవ్ర ఇబ్బందులు తొలినట్టయింది.

బుగ్గారం మండల విద్యాధికారిగా లక్ష్మీనారాయణ



బుగ్గారం, న్యూస్‌టుడే: బుగ్గారం మండల విద్యాధికారిగా బుగ్గారం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడాల లక్ష్మీనారాయణ పూర్తి స్థాయి అదనపు బాధ్యతలను శనివారం చేపట్టారు. ఇప్పటివరకు ధర్మపురి ఎంఈవో రాజమహేందర్ రెడ్డి బుగ్గారం ఇంఛార్జి ఎంఈవోగా పని చేశారు. మండలంలో సీనియార్టీ ప్రకారం లక్ష్మీనారాయణ విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. మండలం ఏర్పడినప్పటి నుంచి మూడో ఎంఈవోగా లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరించారు.